Postel No. MBN/08/2016-2018



పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :24 సంచిక :254 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు మంగళవారం 06 జనవరి 2026 పేజీలు :12 వేల రూ5 /-


## పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను

# అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నాం

### ఏపీ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు.....

**హైదరాబాద్, జనవరి 5 :** ఏపీ ప్రాజెక్టులపై తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. ఇవాళ(సోమవారం) అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్ చాట్ చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని



పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్ష్యంగా హాజరవుతానని స్పష్టం చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ- గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొచ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సీఎంవో లో

# షాడో లేడీ...?

**హైదరాబాద్, జనవరి 5:**సరిగ్గా కొద్ది రోజుల క్రితం ఇండస్ట్రీల భూములకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం హిల్ట్ పేరుతో ఒక పాలసీ తీసుకొచ్చింది. ప్రభుత్వం దీని గురించి ఇంకా అధికారికంగా ప్రకటించక ముందే..ఆ వ్యవహారం మొత్తం గులాబీ పార్టీ చేతుల్లోకి వెళ్లిపోయింది. ఏకంగా గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు.. కేటీఆర్ హైదరాబాద్ నగరంలో ఉన్న పారిశ్రామిక వాడల్లోకి వెళ్లారు. అధికార కాంగ్రెస్ పార్టీ మీద ఎంత విషం చిమ్మాలో.. అంత చిమ్మేశారు.. దీంతో స్వయంగా ఐటీ శాఖ మంత్రి రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఆ పాలసీ గురించి తాము మాట్లాడలేదని.. చర్చల దశలో ఉన్నాయని వ్యాఖ్యానించారు.హిల్ట్ పాలసీకి సంబంధించిన వ్యవహారం గులాబీ పార్టీకి చేరడానికి ప్రధానంగా ఇద్దరు అధికారులు కారణమని ప్రభుత్వం ఆలస్యంగా గుర్తించింది. ఆ తర్వాత వారిపై వేటు వేసింది. ఈ వ్యవహారంతో సెక్రటేరియట్ లో ఏం జరుగుతోంది.. సీఎం ఓలో ఏం జరుగుతోంది అనే చర్చ



మొదలైంది.ప్రభుత్వ విధానాలు రహస్యంగా ఉండాల్సిన చోట ఇలా బహిర్గతం కావడం పట్ల చాలామంది ముక్కున వేలేసుకున్నారు. ఆ ఇద్దరు అధికారుల వ్యవహార శైలి తర్వాత సీఎంఓ లో తీసుకునే నిర్ణయాలు బయటికి వెళ్ళకుండా ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.ఇప్పుడు తెలంగాణ సీఎంఓ గురించి ఓ సంచలన కథనం - మిగతా3లో

## శాసనమండలిలో ఇదే నా

# చివరి ప్రసంగం

**: కవిత**



**హైదరాబాద్, జనవరి 5:** తెలంగాణ శాసనమండలిలో ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కన్నీరు పెట్టుకున్నారు. సోమవారం నాడు శాసనమండలిలో సమక్క - సారలమ్మ జాతరపై జరిగిన చర్చలో ఎమ్మెల్సీ మాట్లాడారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగమంటూ కవిత కన్నీటి పర్యంతమయ్యారు. ఆదివాసీ సాంప్రదాయాన్ని దెబ్బతీసే విధంగా సమ్మక్క, సారక్క వైదిక చిహ్నాలను చెక్కారని.. ఇది కరెక్ట్ కాదని అన్నారు. దీనిపై ఆదివాసీ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయని తెలిపారు. సమ్మక్క - సారక్క జాతరకు దేవాదాయ శాఖ పర్యవేక్షణ కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. దీనిపై గిరిజన సంక్షమ శాఖ పర్యవేక్షణ ఉండాలని అభిప్రాయపడ్డారు. హుండీ వచ్చింది అంటే దేవాదాయ శాఖ పరిధిలోకి వెళు ౖందన్నారు. భవిష్యత్‌లో సమ్మక్క - సారక్క చరిత్ర కాకుండా వైదిక చరిత్రగా మారే అవకాశం ఉందన్నారు. సమ్మక్క,సారక్క జాతరలో అమ్మవార్లు అడవి నుంచి రావడం సాంప్రదాయమని... నిత్య పూజలు చేయడం అనేది ముఖ్యం కాదన్నారు. దీనిపై ఆదివాసీ, గిరిజన సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# కేసీఆర్ సెంట్రిక్ గా స్కెచ్...

**హైదరాబాద్, జనవరి 5:**దమ్ముంటే అసెంబ్లీకి రా. అన్ని అంశాలపై చర్చిద్దాం. ఓడగొడితే ప్రజల ముఖం చూడవా అంటూ..కేసీఆర్ ఇగోను టచ్ చేస్తున్నారు సీఎం రేవంత్. గులాబీ బాస్ మాత్రం రేవంత్ వ్యూహానికి చిక్కకుండా సభకు రాకుండానే తన సెంట్రిక్‌గానే చర్చ జరిగేలా స్కెచ్ వేశారట. దీంతో కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేలా రేవంత్ ఇంకా ప్రెజర్ పెంచుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కవిత కూడా కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే అనడం హాట్ టాపిక్ అవుతోంది. సభకు రాకుండానే సార్ లైమ్‌లైట్‌లో ఉండే ప్లాన్ చేస్తున్నారా? ఏం చేసైనా కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించాలనేది రేవంత్ వ్యూహమా?మొన్నటి వరకు గులాబీ దళపతి మౌనం తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా కొనసాగింది. లేటెస్ట్‌గా సార్ మీడియా ముందుకు వచ్చారు. కృష్ణా జలాలు, పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతలపై స్ట్రాంగ్ వాయిస్ వినిపించి చర్చకు తెరలేపారు. ఆ తర్వాత అసెంబ్లీ సెషన్ స్టార్టింగ్ రోజు సభకు అటెండ్ అయి ఇంకా క్యూరియాసిటీ పెంచేశారు. అసెంబ్లీలో చర్చలో పాల్గొనేందుకు కేసీఆర్ వస్తున్నారంటూ లీకులు వచ్చాయి. కానీ శుక్రవారం జరిగిన సభకు



సార్ రాలేదు. సెంబ్లీకి హాజరైన బీఆర్ఎస్ శాసనసభ్యులు కూడా తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని వాకౌట్ చేశారు.అయితే కేసీఆర్ అసెంబ్లీకి - మిగతా3లో

## ఏసీల్లేకుండా

# ఫ్యూచర్ సిటీ



**హైదరాబాద్, జనవరి 5:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశానికే ఆదర్శంగా నిర్మించాలని సంకల్పించింది. తెలంగాణ విజన్ 2047లో భాగంగా దీనిని నిర్మిస్తోంది. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఫ్యూచర్ సిటీలోనే ఎకనామిక్ సమ్మిట్ నిర్వహించారు. భారీగా పెట్టుబడులు రాబట్టారు. ఈ నేపథ్యంలో సీఎం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏసీలు లేకుండా సిటీ నిర్మిచాలని భావిస్తున్నారు. ఏసీలకు ప్రత్యామ్నాయంగా డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ (డీసీఎస్) ప్రవేశపెడుతోంది.ఫ్యూచర్ సిటీని తెలంగాణ ప్రభుత్వం 30 వేల ఎకరాల్లో నిర్మించనుంది. రంగారెడ్డి జిల్లా మీరాఖాన్‌పేటలో ఈమేరకు పనులు - మిగతా3లో

# కూర్చొని.. మాట్లాడుకోండి

### తెలుగు రాష్ట్రాలకు సుప్రీం హితవు

**న్యూఢిల్లీ, జనవరి 5:** దశాబ్దాలుగా సాగుతున్న తెలుగు రాష్ట్రాల జల జగడం ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం గడప తట్టింది. పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకున్న వివాదం సోమవారం సుప్రీంకోర్టులో విచారణ రసవత్తరంగా సాగింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వం అనే కొత్త మార్గాన్ని సూచించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరు రాష్ట్రాల వాదనలు



విన్న న్యాయస్థానం, కేవలం న్యాయపరమైన పోరాటాల కంటే పరస్పర చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడమే శ్రేయస్కరమని అభిప్రాయపడింది.


**తెలంగాణ వాదన: మా వాటాకు గండి పడుతుంది.**

తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ తన వాదనలను బలంగా వినిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరద జలాల వినియోగం పేరుతో నిబంధనలకు - మిగతా3లో

## కవిత ఆరోపణలు...

# చర్యలు తీసుకోని సీఎం

**టీ బీజేపీ చీఫ్**



**హైదరాబాద్, జనవరి 05:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపించే అంశం ఆమె వ్యక్తిగతమని టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, హరీష్‌రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకు సంబంధించిన ఆధారాలు ఇవ్వడానికి కవిత సిద్ధంగా ఉన్నా.. చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుతోంది.. సీఎం రేవంత్‌రెడ్డేనని బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటే అనడం ఎమ్మెల్సీ కవిత అవగాహనా లోపమని తెలిపారు. సోమవారం నాడు శాసన మండలికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. మండలిలో తనది ఇదే చివరి ప్రసంగమని కన్నీరు పెట్టుకున్నారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా తాను మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తన రాజకీయ భవిష్యత్‌తోపాటు తాను ఎదుర్కొన్న పరిస్థితులు, బీఆర్ఎస్ పార్టీపై కవిత హాట్ కామెంట్స్ చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఈ సందర్భంగా కవిత విజ్ఞప్తి చేశారు.

# స్థానికంగా బలపడుతోన్న కమలం



**న్యూఢిల్లీ జనవరి 5:**భారతీయ జనతాపార్టీ.. ప్రపంచంలో అత్యధిక సభ్యంత్వం కలిగిన పార్టీ. 12 ఏళ్లుగా దేశంలో అధికారంలో ఉంది. ఉత్తరాది పార్టీగా పదేళ్ల క్రితం వరకు బీజేపీకి ముద్ర ఉండేది. కానీ తర్వాత దక్షణాదిన కూడా పాగా వేసింది. మహారాష్ట్ర, కర్ణాటకలో అధికారంలోకి వచ్చింది. కేరళ, తెలంగాణ, తమిళనాడులో పాగా వేయాలని ప్రయత్నిస్తోంది. ఇదిలా ఉంటే.. దక్షణాదిలో బీజేపీ అర్బన్ పార్టీగానే గుర్తింపు ఉంది. కానీ 2025 డిసెంబర్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. ప్రతిపక్ష కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టింది. ప్రాంతీయ పార్టీలను మించి సీట్లు గెలిచింది. దీంతో క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతోందన్న సంకేతాలు వస్తున్నాయి. మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక, గోవా, అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించింది.

మహారాష్ట్రలో.. - మిగతా3లో

వార్తాతరంగాలు

మంగళవారం 06 జనవరి 2026

# సంపాదకీయం

## కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్

అగ్రరాజ్యం అమెరికా విదేశీ ఉద్యోగులను తగ్గిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా వెళ్లాలని భావిస్తున్న ప్రయాణికులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చేలా టూరిస్ట్ వీసా ఫీజులను యూఎస్ భారీగా పెంచింది అన్న వార్తలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి. ఈ నిర్ణయంతో ముఖ్యంగా భారతీయులు, విద్యార్థులు, పర్యాటకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక విదేశీ ఉద్యోగులపై కక్ష గట్టాడు. ముఖ్యంగా భారతీయులను వెళ్లగొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.నూతన సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ మార్పులు అమల్లోకి తీసుకువచ్చినట్లు చెప్తున్నారు. దీని ప్రకారం ఇప్పటివరకు 17 వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లిస్తే, ఇకపై 40వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లించాలి. కానీ ఇందులో కొంత ఉపశమనం ఇచ్చే వార్త కూడా యూఎస్ ప్రభుత్వం చెప్పింది, ఎవరైతే యూఎస్ వెళ్లి తిరిగి చెప్పిన సమయంలోనే తిరిగి వస్తారో వారికి వీసా ఇంటిగ్రిటీ ఫీజుగా వసూలు చేసే 250 డాలర్లు తిరిగి ఇస్తారని చెప్తున్నారు.అయితే యూఎస్ తాజా నిర్ణయం అయిన వీసా ఫీజుల పెంపుతో విదేశీ ప్రయాణ ఖర్చులు మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటికే విమాన టికెట్లు, హోటల్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో తాజా నిర్ణయం ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా అమెరికాకు టూరిజం, బిజినెస్, కుటుంబ సభ్యుల సందర్శన కోసం వెళ్లే వారికి ఈ నిర్ణయం ఇబ్బందికరంగా మారింది. డాలర్ డ్రీమ్స్! అమెరికాలో ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న పరిస్థితులు.. భారతీయ మిడిల్ క్లాస్ ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ విషయం అందరూ పదేపదే చర్చించుకుంటున్నారు. అయితే.. ఎందుకు ఆందోళన చెందాలి? అనేది ముందుగా మనం ఆలోచించాలి. అమెరికాలో ఉద్యోగాలు ఇక తగ్గిపోతాయనే భయం, అమెరికాకు చేసే ఎగుమతులు మందగిస్తాయనే భయం.. మిగిలిన యావత్ ప్రపంచాన్ని కూడా ఆందోళనకు గురిచేస్తుండవచ్చు. కానీ కొంచెం లోతుగా, భిన్నంగా ఆలోచిస్తే ఇవన్నీ కూడా అర్థం లేని భయాలే అనిపిస్తుంది. అధిక సంపాదన, అధిక లాభాలు.. ఇలా 'అధిక' అనే పదాన్ని పట్టించుకోకపోతే గనుక.. ఇక ఎవ్వరికీ ఏ చింతా లేదు. నిజానికి ఈ భయాలు మనం పరాధీనులుగా మారిపోతున్నామా అనే అనుమానాన్ని మనకు కలిగిస్తున్నాయి. అమెరికాలో చదువులకోసం లక్షలు కాదు కదా.. కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టడానికి మిడిల్ క్లాస్ కూడా సిద్ధమవుతున్నారు. అందరిలోనూ ఇప్పుడు ఆందోళనే.అమెరికాలో పై చదువుల కోసం వెళ్లే వారు నిజంగానే చదువు మీద శ్రద్ధతో వెళుతున్నారా? 'భారత దేశంలో దొరకని నాణ్యమైన విద్య నేర్చుకోవచ్చు' అనే నమ్మకంతో వెళుతున్న వారు ఎందరు? కనీసం ఒక్క శాతం అయినా కేవలం ఇక్కడ నేర్చిన విద్యను మరింత మెరుగుపరుచుకోవడానికి మాత్రమే అమెరికాకు వెళ్లి రావాలని అనుకునే వాళ్ళు ఉన్నారా? ఈ ప్రశ్నలకు ఉన్నారని జవాబు చెప్పడం చాలా కష్టం. అమెరికా చదువుల కోసం వెళుతున్న వారిని కదలిస్తే.. అక్కడి డాలర్ల సంపాదన గురించి.. ఇక్కడకు అక్కడకు సంపాదనలో ఉండే తేడా గురించిన ఆశ కనిపిస్తున్నదే తప్ప.. అక్కడి చదువులు తమను ఎంత పదును పెడుతున్నాయనే చర్చ ఎప్పటికీ ఉండదు.అమెరికాలో చదువుకోవడానికి వెళుతున్న విద్యార్థులు కూడా అన్ని రకాల నిబంధనలను అతిక్రమించి.. చిరుద్యోగాలు, కూలిపనులు చేసుకుంటూ డాలర్లు సంపాదించడానికి వెళ్లిన తొలిరోజునుంచి దృష్టి పెడుతుండడాన్ని కూడా మనం గమనినంచాలి. ట్రంప్ సుంకాలు విధించినప్పటినుంచి భారత్ నుంచి ప్రధానంగా ఫార్మా, ఆక్వా తదితర రంగాలు ప్రభావితం అవుతాయని అంతా అంచనా వేస్తూ వచ్చారు. ఈ రంగాలు దెబ్బతింటాయని, ఎగుమతులు తగ్గుతాయని, ఆ పరిశ్రమల మీద ఆధారపడిన వేలమంది జీవితాలు గందరగోళంలో పడతాయని రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తూ వస్తున్నాయి. అయితే ఈ రంగాలతో సంబంధం లేని, అమెరికా పరిణామాలతో సంబంధంలేని సగటు భారతీయుల వాదన మరోరకంగా వినిపిస్తూ ఉంటుంది.ఆక్వారంగమే తీసుకుందాం. అమెరికా ఎగుమతుల పుణ్యమాని.. వేల ఎకరాల సారవంతమైన పంట భూములు చేపల, రొయ్యల చెరువులుగా మారిపోయాయి. దీని వల్ల.. భూసారం దెబ్బతింటోంది. పర్యావరణానికి అనన్యమైన హాని జరుగుతోంది. భూగర్భజలాలు కూడా నాశనం అవుతున్నాయి. రకరకాల కాలుష్యాలు పెరుగుతున్నాయి. ఇదంతా పర్యావరణ వేత్తలు ఆక్వారంగం విశ్వరూపం గురించి వెలిబుచ్చే ఆవేదనలు. అదేసమయంలో సగటు వ్యక్తుల వాదన ఇంకోటి కూడా ఉంది. మన ఆక్వా ఉత్పత్తుల్లో అత్యంత నాణ్యమైన రొయ్యలను భారతీయ మార్కెట్ కు అస్సలు అందుబాటులో ఉంచకుండా పూర్తిగా ఎగుమతులు చేసేస్తున్నారనేది ఒక వాదన. ఇక్కడి నేలలను నిస్సారం చేస్తున్నారు.. ఇక్కడి వనరులను వాడుకుంటున్నారు. ఇక్కడి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. అంతా కలిపి వాటిని తినే భాగ్యం మాత్రం విదేశాలకే ఉండాలన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.. అని వారు వాదిస్తున్నారఇప్పుడు ఈ సుంకాలు ఆక్వా పరిశ్రమ మీద ప్రభావం చూపిస్తే.. ఆ రంగం తక్కువ నష్టాలతో బయటపడడానికి వేరే ప్రత్యామ్నాయమే లేదా? అనేది ప్రధానంగా ఆలోచించాల్సిన సంగతి. ఇతర దేశాలకు ఎగుమతులు చేసుకుంటే మాత్రమే అధిక లాభాలు దక్కుతాయా? భారతీయ మార్కెట్ ఎప్పటికీ.. తమ నాణ్యమైన రొయ్యలను కొనుగోలు చేసే శక్తితో లేదని వారు అనుకుంటున్నారా? అనేవన్నీ కూడా చర్చకు రావాల్సిన అంశాలే. ఏదిఏమైనప్పటికీ మోడీ చెప్పిన మాట నిజం. ఇతరులమీద ఆధారపడడం అనేదే మనకు అసలైన శత్రువు. రొయ్యల పరిశ్రమకు సంబంధించిన వారు కూడా స్వదేశీ మార్కెట్ ద్వారానే గరిష్టమైన లాభాలు సంపాదించుకోవడం ఎలాగో అన్వేషించగలిగిన నాడు.. ట్రంప్ కాదు కదా.. అంతకంటె బలమైన, అంతకంటె క్రూరమైన ప్రపంచ పాలకుడు మరొకడు అవతరించినా కూడా.. మనల్ని ఎలాంటి ఒత్తిడికి గురిచేయలేడు అనేది వాస్తవం.కొంచెం పచ్చిగా చెప్పుకోవాలంటే.. అక్కడ ఎమ్మె?స్ డిగ్రీ చేయడం అనేది.. అక్కడ ఉద్యోగం దొరకబుచ్చుకోవడం కోసం ఒక సాకు మాత్రమే. ప్రధాన లక్ష్యం.. సంపాదనే. ఆ క్లారిటీ అందరికీ ఉన్నది గనుకనే.. తొలినాటినుంచి సంపాదన మీద దృష్టిపెడుతూ వస్తున్నారు.ఈ క్రమంలో హెచ్?1బీ వీసా నిబంధనలు కఠినతరం చేశారు. వీసా ఫీజు రూ.లక్ష డాలర్లకు పెంచారు. తాజాగా వీసా కేటాయింపు ప్రక్రియలో ర్యాండమ్ లాటరీ వ్యవస్థను మార్చి, వేతనం, నైపుణ్యాల ఆధారంగా జారీ చేయాలని నిర్ణయించారు. ఈ మార్పులు ఫెడరల్ రిజిస్టర్‌లో ప్రచురితమయ్యాయి. 2027 ఆర్థిక సంవత్సరం క్యాప్ రిజిస్ట్రేషన్ నుంచి అమలవుతాయి. ఇకపై అధిక వేతనాలు పొందే నిపుణులకు ఎంపిక అవకాశాలు గణనీయంగా పెరుగుతాయిఅమెరికా కార్మిక శాఖ, హెచ్?1బీ ఉద్యోగుల వేతనాలను నాలుగు లెవల్స్‌గా వర్గీకరించింది.ఎంట్రీ?లెవల్ వర్కర్లు ? ర్యాండమ్ లాటరీలో ఒక్కసారి మాత్రమే పాల్గొంటారు (ఛాన్స్ 15% తగ్గుతుంది)మధ్యస్థ నైపుణ్యం ? రెండుసార్లు ఎంపిక అవకాశం (31% ఛాన్స్).అధిక నైపుణ్యం ? మూడుసార్లు ప్రవేశం (46% అవకాశం).అత్యధిక వేతనం ? నలుసార్లు లాటరీలో పాల్గొనవచ్చు ( (61% ఎంపిక ఛాన్స్).హెచ్?1బీ/హెచ్?4 అపాయింట్‌మెంట్ ఆలస్యాలతో భారతీయ వలసదారులు ఇబ్బంది పడుతున్నారు. చట్ట ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు,

# నేడు ఏఆర్ రెహమాన్ జన్మదినం

## ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్



ఏఆర్ రెహమాన్ పేరుతో పేరుగాంచిన అల్లా రఖా రెహమాన్ జనవరి 6.1967లో జన్మించారు. ఆయన ఒక ప్రముఖ భారతీయ సంగీత దర్శకుడు, స్వరకర్త, గాయకుడు, గీత రచయిత, నిర్మాత, సంగీతకారుడు, మరియు దాత. రెహమాన్ జన్మనామం ఎ. ఎస్. దిలీప్ కుమార్. తండ్రి నుంచి సంగీత వారసత్వం పుచ్చుకున్న రెహమాన్ చిన్నతనంలో తండ్రి మరణంతో కుటుంబాన్ని పోషించడానికి పలువురు సంగీత దర్శకుల దగ్గర సహాయకుడిగా పనిచేశాడు. వాణిజ్య ప్రకటనలకు సంగీతం సమకూర్చాడు. తర్వాత మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన రోజా చిత్రానికి కూర్చిన సంగీతంతో మంచి పేరు వచ్చింది. మొదటి సినిమాతోనే ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ పురస్కారం దక్కింది. రెహమాన్ గీతాలు తూర్పుదేశాలకు చెందిన శాస్త్రీయ సంగీతాన్ని (ముఖ్యంగా భారతీయ శాస్త్రీయ సంగీతం) ప్రపంచ సంగీతం, ఎలక్ట్రానిక్ సంగీతం, సంప్రదాయ ఆర్కెస్ట్రా అరేంజ్మెంట్లనూ మేళవించే శైలికి పేరొందాయి. ఆయన పొందిన పురస్కారాల్లో రెండు ఆస్కార్ అవార్డులు, రెండు గ్రామీ పురస్కారాలు, ఒక బిఎఎఫ్‌టిఎ పురస్కారం, ఒక గోల్డెన్ గ్లోబ్ పురస్కారాలు, నాలుగు జాతీయ చలనచిత్ర పురస్కారాలు, పదిహేను ఫిల్మ్ ఫేర్ పురస్కారాలు, పదమూడు ఫిల్మ్ ఫేర్ సౌత్ పురస్కారాలు ఉన్నాయి.

# ఏఐతో పెద్ద ఎత్తున దర్శనాలు

**తిరుమల, జనవరి 5:**తిరుమలలో శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ అధికారులు అన్ని రకాల దర్శనాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. సర్వదర్శనంతో పాటు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి, వీఐపీలకు బ్రేక్ దర్శనాలు కల్పిస్తున్నారు. శనివారం ఒక్కరోజే వైకుంఠ ద్వారం ద్వారా 88,662 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. హుండీ ద్వారా భారీగా ఆదాయం వచ్చిందని, రూ.5.05 కోట్లు సమకూరిందని అధికారులు తెలిపారు. అలాగే, 24,417 మంది భక్తులు తమ మొక్కులను తీర్చుకుంటూ తలనీలాలు సమర్పించారు. ఆదివారం సాయంత్రం నాటికి కూడా 50 వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు.భక్తుల సౌకర్యార్థం, టీటీడీ అధికారులు రద్దీని అంచనా వేస్తూ, అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకుంటున్నారు. సర్వదర్శనం చేసుకునే భక్తులకు కూడా త్వరగా దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి, వీఐపీ దర్శనాలకు పరిమిత సంఖ్యలో భక్తులకు అవకాశం కల్పిస్తున్నారు. ాx సాంకేతికతను ఉపయోగించడం ద్వారా, సర్వదర్శనం చేసుకునే భక్తులకు కూడా దర్శన సమయాన్ని తగ్గించగలిగారు. క్యూలైన్‌లో ప్రవేశించిన 12 గంటల్లోపే దర్శనం కల్పించడం అనేది భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా మారింది. ఈ నెల 8వ తేదీ వరకు ఇదే పద్ధతిలో భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించడానికి అధికారులు సమష్టిగా



కృషి చేస్తున్నారని అడిషనల్ ఈవో వెంకయ్యచౌదరి తెలిపారు.తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం సాయంత్రం ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు పల్లకి ఎక్కి మహాప్రదక్షణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగార్లు పూలచెండ్లను స్వామివారిపై మూడుసార్లు విసిరి వేసారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు.అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీ నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నిందాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.ప్రణయ కలహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. మరోవైపు ఆరో రోజు వైకుంఠ ద్వార దర్శనాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఃముఖ్యంగా ఐదోరోజు శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం కల్పించాము. ఇందులో సర్వ దర్శనానికి విచ్చేసిన సామాన్య భక్తులకు ఏఐ టెక్నాలజీ సాయంతో క్యూలైన్లలోకి ప్రవేశించిన 12 గంటల్లోపే దర్శనం చేయించాము. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు క్యూలైన్ల నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షస్తూ భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. జనవరి 8వ తేది వరకు ఇదేవిధంగా భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులందరూ సమిష్టి కృషి చేస్తున్నాముః అని తెలిపారు.

# యాక్టివ్ పాలిటిక్స్ లోకి భారతి...

**విజయవాడ, జనవరి 5:**రాజకీయ పార్టీల అధినేతలకు సొంత కుటుంబ సభ్యుల అండ ఉండాలి. ఒకరే రాజకీయం చేస్తామంటే కుదరదు. చంద్రబాబు తన కొడుకు లోకేష్ తో పాటు బావమరిది నందమూరి బాలకృష్ణను తెచ్చుకున్నారు. ఆపై బాలకృష్ణ అల్లుడు శ్రీ భరత్ కూడా ఉన్నారు. భార్య భువనేశ్వరి తో పాటు కోడలు బ్రాహ్మణి అవసరమైన పక్షంలో సాయం అందిస్తున్నారు. తమ్ముడు కుమారుడు నారా రోహిత్ కూడా అందుబాటులో ఉంటున్నారు. పవన్ కళ్యాణ్ కు అండగా అవసరమైన ప్రతి చోట మెగా ఫ్యామిలీ ఉంటుంది. ఇప్పటికే నాగబాబు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు. అయితే ఒక ప్రాంతీయ పార్టీ మనుగడ సాధించాలంటే కుటుంబ సభ్యుల అండ అధినేతకు అవసరం. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డికి స్పష్టమైన లోటు కనిపిస్తోంది. మొన్నటి వరకు తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడేవారు. కానీ ఇప్పుడు వారిద్దరూ దూరమయ్యారుజగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేసినప్పుడు రాజశేఖర్ రెడ్డి కుటుంబం అంతా ఆయనకు అండగా నిలుస్తూ వచ్చింది. ఎంతలా అంటే ఆయన జైలుకు వెళ్లిన షర్మిల పాదయాత్ర చేశారు. విజయమ్మ అంతా తానై



చూసుకున్నారు. కుటుంబంలో ప్రతి సభ్యుడు ఒక సైనికుడిలా పని చేశారు. 2019 ఎన్నికల వరకు అదే పరిస్థితి కొనసాగింది. కానీ ఆ కుటుంబంలో వ్యక్తిగత వివాదాలు చెలరేగాయి. విజయమ్మ పూర్తిగా రాజకీయాలకు దూరమయ్యారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. కానీ సొంత పార్టీ ఏర్పాటు చేసే ఆలోచన ఉంది. ఇటువంటి తరుణంలో జగన్మోహన్ రెడ్డికి సొంత కుటుంబ సభ్యుల అండ అంటూ ఏమీ లేకుండా పోతోంది. నిజంగా అది ఆయనకు లోటు.సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు జగన్మోహన్ రెడ్డి. 25 పార్లమెంటరీ స్థానాల పరిధిలో.. వారానికి ఒక పార్లమెంట్ స్థానంలో పర్యటించాలని చూస్తున్నారు. అలా ఒక ఆరు నెలల పాటు పార్టీ శ్రేణులతో గడపాలని భావిస్తున్నారు. తరువాత పార్టీలో సమూల మార్పులు తీసుకొచ్చి.. సమర్థులైన నేతలకు ఇన్చార్జి బాధ్యతలు కట్టబెడతారు. తరువాత ప్లీనరీ ఉంటుంది. పార్టీ మేనిఫెస్టో ప్రకటన కూడా ఉంటుంది. 2027 ద్వితీయార్థంలో పాదయాత్ర మొదలు పెడతారు. అంటే క్షణం తీరికలేని షెడ్యూల్ ఆయనది. ఇటువంటి సమయంలో కుటుంబ సభ్యుల అండ చాలా అవసరం. అందుకే తన భార్య భారతి రెడ్డిని రాజకీయాల్లోకి తెస్తారని ప్రచారం జరుగుతోంది. అవసరం అనుకుంటే కుమార్తెలను సైతం తెరపైకి తెస్తారని టాక్ నడుస్తోంది. 2029 ఎన్నికల్లో సర్వశక్తులు వడ్డాల్సి ఉంటుందని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా తన భార్య భారతీ రెడ్డి సేవలను వినియోగించుకోవాలని చూస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# భగ్గుమన్న బంగారం...

**ముంబై, జనవరి 5:**బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి మరోసారి గట్టి షాక్ తగిలింది. ఉన్నట్టుండి రాత్రికి రాత్రే ఇంటర్నేషనల్ మార్కెట్లో పసిడి, వెండి ధరలు ఊహించని స్థాయిలో పెరిగాయి. ఇతర అంతర్జాతీయ సంకేతాలు బాగానే ఉన్నప్పటికీ.. 2 రోజుల కిందట అమెరికా తీసుకున్న సంచలన చర్యలు రేట్లు మళ్లీ పుంజుకునేందుకు దారి తీశాయి. దీంతో జీవన కాల గరిష్టాల నుంచి కిందటి వారం పసిడి, వెండి రేట్లు భారీగా దిగి రాగా.. ఇప్పుడు మళ్లీ ఒక్కసారిగా ఎగబాకాయి. దీంతో రేట్లు ఇంకా పెరుగుతాయేమోనని ఆందోళన వ్యక్తం అవుతోంది యావత్ ప్రపంచానికి షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. వెనెజువేలాపై దాడులు జరిపి.. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మధురోను బంధించింది. అక్కడి అధ్యక్ష భవనం నుంచి అమెరికాకు తీసుకొచ్చింది. ఇదే సమయంలో అక్కడ అమెరికా కంపెనీలు పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చేస్తాయని ప్రకటించారు. అయితే అకస్మాత్తుగా వెనెజువెలాపై ట్రంప్ సర్కార్ విరుచుకుపడటంతో యావత్ ప్రపంచమే ఆశ్చర్యపోయింది. దీంతో మరోసారి అంతర్జాతీయంగా తీవ్ర అనిశ్చితి నెలకొంది. ఇటీవల రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఒక కొలిక్కి వస్తుందన్న అంచనాలతో గోల్డ్, సిల్వర్ రేట్లు కాస్త దిగి రాగా.. ఇప్పుడు అమెరికా - వెనెజువెలా సంఘర్షణతో మొదటికొచ్చింది.ఇంటర్నేషనల్ మార్కెట్లో 6 గంటల వ్యవధిలో బంగారం, వెండి రేట్లు రికార్డ్ స్థాయిలో ఎగబాకాయి. ఆదివారం రోజు ఈ ధరల్లో మార్పు ఉండదు. ఇక అర్ధరాత్రి 12 దాటిన తర్వాత రేట్లు అదే స్థాయిలో



పెరుగుతూ పోయాయి. కిందటి రోజు అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 4330 డాలర్ల స్థాయిలో ఉండగా.. ఇప్పుడు అది మళ్లీ 4410 డాలర్ మార్కు దాటి దూసుకెళ్తుంది. అంటే 6 గంటల్లోనే ఏకంగా 80 డాలర్లకు పైగా పెరిగింది. స్పాట్ సిల్వర్ రేటు కూడా.. ఔన్సుకు 72 డాలర్ల స్థాయి నుంచి.. 76 డాలర్ల మార్కును తాకింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ధరల పెంపు ప్రభావం దేశీయంగా.. ఉదయం 10 గంటల తర్వాత కనిపిస్తుంది.ప్రస్తుతం మాత్రం దేశీయంగా బంగారం, వెండి రేట్లు స్థిరంగానే ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్స్ గోల్డ్ రేటు తులం రూ.. 1,24,500 వద్ద ఉంది. జనవరి 3న ధర తగ్గగా.. దానికి ముందు 1,2 తేదీల్లో పెరిగింది. ఇక 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో రూ. 1,35,820 వద్ద ఉంది. ఇక వెండి ధర ప్రస్తుతం కిలోకు రూ. 2.57 లక్షల వద్ద ఉంది. దీనికి ముందు జనవరి 3న రూ. 3 వేలు తగ్గగా.. జనవరి 2న రూ. 4 వేలు పెరిగింది.

# కేసీఆర్ సెంట్రిక్ గా స్కెచ్...

- మొదటి పేజీ తరువాయి

రావాలంటూ ఎత్తుకున్న రాగాన్ని ఎంతకు వదిలి పెట్టడం లేదు సీఎం రేవంత్. పదేపదే సవాళ్లు విసురుతున్నారు. పైగా మీరు సభకు రండి..సలహాలు..సూచనలు ఇవ్వండి అంటూ పిలుపిస్తున్నారు. అంతటితో ఆగకుండా కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన గౌరవానికి ఎలాంటి భంగం కలిగించబోమని హామీ ఇస్తున్నారు రేవంత్. గత సర్కార్ హయాంలో జరిగిన తప్పిదాలపై చర్చించేందుకు కేసీఆర్ సభకు రావాలని అంటున్నారు. అంతేకాదు కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేలా తెలంగాణ ఉద్యమకారులు ఒత్తిడి తేవాలని కూడా రేవంత్ చెప్పుకొస్తున్నారు. మంత్రి వివేక్, ప్రభుత్వ సలహాదారు కేకే లాంటి తెలంగాణ ఉద్యమకారులు కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేలా ప్రెస్‌మీట్ పెట్టాలంటూ స్వయంగా రేవంతే సూచించడం ఆసక్తికరంగా మారింది.లేటెస్ట్‌గా సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికీ ఎన్నో సార్లు కేసీఆర్‌కు సవాల్ చేశారు రేవంత్. అయినా కేసీఆర్ మాత్రం రేవంత్ సవాల్‌ను స్వీకరించి అసెంబ్లీకి రావడం లేదు. అసలు రేవంత్ పేరెత్తి మాట్లాడేందుకు సార్ ఇష్టపడట్లేదంటున్నాయి గులాబీ శ్రేణులు. రేవంత్ మాత్రం ఏం చేసైనా కేసీఆర్‌ను



అసెంబ్లీకి రప్పించే స్కెచ్ వేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది.గౌరవానికి భంగం కలగకుండా చూసుకుంటానని చెప్తూనే.. దమ్ముంటే అసెంబ్లీకి రా అని సవాల్ విసరడం వెనక..పెద్ద ఎత్తుగడే ఉందన్న చర్చ జరుగుతోంది. అయితే లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కవిత కూడా సీఎం రేవంత్ లాగే..కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే అంటుండటం చర్చకు దారితీస్తోంది. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానం చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అంటున్నారు కవిత. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవు పలికారు.ఇలా పార్టీ ఏదైనా..లీడర్ ఎవరైనా..అందరినోట సార్ సభకు రావాల్సిందేనన్న మాట వినిపించేలా చేయాలన్నదే రేవంత్ స్కెచ్ అంటున్నారు. ఓవైపు సీఎం రేవంత్.. కేసీఆర్ సభకు రావాలంటూ సవాళ్లతో ఇగోను టచ్ చేసే స్కెచ్ వేస్తున్నారట. ఇప్పటివరకు కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించేందుకు రేవంత్ వేసిన ఎత్తులేవి ఫ్లస్ కాలేదని..అందుకే రేవంత్ కొత్త డ్రామా షురూ చేశారని గులాబీ లీడర్లు మండిపడుతున్నారు.కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ..తెలంగాణ ఉద్యమకారులతో ప్రెస్‌మీట్ పెట్టించి ప్రజల్లో ఓ చర్చకు తెరలేపాలనేది రేవంత్ వ్యూహమట. సరిగ్గా ఇదే టైమ్‌లో కవిత కూడా కేసీఆర్ సభకు రావాల్సిందేనంటూ మాట్లాడటం హాట్ టాపిక్ అవుతోంది. ఇలా అన్ని దిక్కుల ఒత్తిడి తెచ్చి కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించేందుకు రేవంత్ వేస్తున్న ఎత్తులు ఎప్పుడు ఫ్లస్ అవుతాయో చూడాలి.

## రైతు సమస్యలు పరిష్కరించకపోతే

# ప్రాణ త్యాగానికైనా సిద్ధం..

### ఆదిలాబాద్ కలెక్టరేట్ ముందు జోగు రామన్న ధర్నా

కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల గురించి పట్టింపు లేదని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బాటలోనే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా నడుస్తున్నారని అన్నారు. రంగు మారిన సోయాబీన్ కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు సోమవారం నాడు కలెక్టరేట్‌ను ముట్టడించారు. కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి ఆందోళనలు చేపట్టారు. పంట కొనుగోలు చేసేంత వరకు ఆందోళనలు చేస్తామని ప్రకటించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటలు కొనుగోలు చేయడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న తెలిపారు. కలెక్టరైనా పంటలను కొనుగోలు చేయాలని కోరారు. 1300



క్వింటాళ్ల సోయాబీన్ మార్కెట్ యార్డులో ఉందని పేర్కొన్నారు.

ఇప్పటికైనా రైతు సంఘాలతో కలెక్టర్ మాట్లాడాలన్నారు. బేల మార్కెట్‌లో రైతుల పరిస్థితి ఘోరంగా ఉందని అన్నారు. కలెక్టర్‌కు కూడా చీమకుట్టినట్లుగా లేదని మండిపడ్డారు. యూరియా యాప్ పెట్టారు.. కానీ షాపుల్లోనే యూరియా లేదని జోగు రామన్న విమర్శించారు. నాలుగు రోజుల నుంచి యూరియా బుక్ చేసినా దొరడకం లేదని తెలిపారు. రైతు సమస్యలు పరిష్కరించకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. రైతుల సమస్యలపై రేపు ఆదిలాబాద్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చామని తెలిపారు. రేపటి బంద్‌తోనైనా మార్పు రాకపోతే కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు.

# మార్కెట్ ను...
# ముంచెత్తుతున్న నకిలీలలు

**మహబూబ్ నగర్, జనవరి 5:**మార్కెట్లో కల్తీ వంట నూనె విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అత్యుత్తమ బ్రాండ్ల పేరుతో మార్కెట్లోకి వస్తున్న వంట నూనెలను ప్రజలు వినియోగిస్తూ అస్వస్థతను కొనితెచ్చుకుం టున్నారు. సాధారణ పప్పులు, ఇతర పదార్థాలతో పాటు వంట నూనెలను కూడా కల్తీ చేస్తున్నారు. గజ్వేల్ ప్రాంతంలో ఏళ్ల తరబడిగా ప్రముఖ బ్రాండ్లకు చెందిన వంట నూనెలను కల్తీ చేస్తూ వ్యాపారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. అధిక లాభాలను ఆర్జించడానికి నూనెలలో ఇతర నూనెలు పదార్థాలు కలుపుతూ కల్తీ చేయడమే కాకుండా ప్రముఖ కంపెనీల కవర్లను ముద్రించి వాటి ద్వారా కల్తీ వంట నూనెలను విక్రయిస్తున్నారు.ముఖ్యంగా ఓ ప్రముఖ కంపెనీ పేరుతో ప్రచారంలో ఉన్న పొద్దు తిరుగుడు విత్తనాలతో తయారు చేసిన వంట నూనెలను పత్తి గింజల నూనెతో కలిపి విక్రయిస్తున్నారు. ఈ కల్తీ నూనెను సాధారణంగా వంటలకు విక్రయించిన సమయంలో ఎలాంటి తేడా కనిపించడం లేదు. మాంసాహారం కానీ, తిను బండారాలు కానీ ఎక్కువగా



వేయించిన పుడు ఆ పదార్థాలు, నూనె కూడా పత్తి గింజల నూనె మాదిరిగా వాసన వస్తున్నాయి. కొనుగోలుదారులు కిరాణా దుకాణం యజమానులను అడిగిన సందర్భంలో డీలర్ ను సంప్రదించాలని సూచిస్తున్నారు.సంబంధిత డీలర్లు మాకు ఎలాంటి సంబంధం లేదంటూ, నూనె ప్యాట్లపై ఉండే కంపెనీ అడ్రస్ ను సంప్రదించాలని సూచిస్తూ చేతులెత్తేస్తున్నారు. సదరు కంపెనీ వంటనూనె పత్తి గింజల నూనె మాదిరిగా వాసన వస్తుందని డీలర్ ని వివరణ కోరగా పత్తి గింజల నూనె కలపడానికి ప్రభుత్వాలే అనుమతులు ఇస్తున్నట్లు వెల్లడించడం గమనార్హం. వంటనూనె ( పొద్దు తిరుగుడు గింజల నూనె) కల్తీ విషయంలో జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ అధికారులు అందుబాటులో లేకపోవడంతో పూర్వ అధికారులను సంప్రదించగా అసలు విషయం బయట పెట్టారు. వేర్వేరు గింజల నూనెను కలిపి వంట నూనెగా విక్రయించడానికి ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వదని వారు వెల్లడించారు. ప్రతి వంటనూనె ప్యాట్లపై ఏయే పదార్థాలు వంట నూనె తయారీకి వినియోగిస్తారో వివరాలు రాసి ఉంటాయని చెప్పారు.అంటే డీలర్లు కూడా ఈ విషయంలో వాస్తవాలను దాచిపెడుతున్నట్లు అధికారుల మాటల ద్వారా తేటతెల్లం అవుతుంది. గజ్వేల్ ప్రాంత అధికారులతో పాటు, జిల్లా స్థాయి అధికారులు సైతం మామూళ్ల మత్తులో తనిఖీలు చేపట్టకపోవడంతో కల్తీ వంట నూనెను వినియోగిస్తూ ప్రజలు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ప్రముఖ కంపెనీ వంటనూనె కల్తీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# కూర్చొని మాట్లాడుకోండి

- మొదటి పేజీ తరువాయి

విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.విభజన తర్వాత ఏర్పడిన కొత్త రాష్ట్రంగా తెలంగాణకు తన నీటి అవసరాలు ఉన్నాయి. ఏపీ ప్రభుత్వం ఏకపక్షంగా, ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఈ ప్రాజెక్టును చేపడుతోంది. కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు. అంతే కాకుండా ఈ ప్రాజెక్టుపై తక్షణమే స్టే ఇవ్వాలని, లేని పక్షంలో తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆయన మధ్యంతర ఉపశమనాన్ని కోరారు.

**ఆంధ్రప్రదేశ్ కౌంటర్‌బీ మా భూభాగంలో ప్లాన్ చేసుకుంటే తప్పేంటీ?**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి గట్టిగా బదులిచ్చారు. ఈ ప్రాజెక్టు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, కేవలం డీపీఆర్, సర్వేల కోసం మాత్రమే టెండర్లు పిలుస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.నా ఇల్లు నేను కట్టుకుంటే పక్కవారికి అభ్యంతరం ఏంటీ అనే ఆసక్తికరమైన ఉదాహరణతో రోహత్గి తన వాదన వినిపించారు. రాయలసీమ వంటి కరవు ప్రాంతాలకు నీటిని అందించడమే తమ లక్ష్యమని ఇందులో ఎలాంటి ఉల్లంఘనలు లేవని స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథగా పోతున్న జలాలను వాడుకోవడమే తమ ఉద్దేశమని, ఇది జాతీయ ప్రాజెక్టు కాదని, కేవలం రాష్ట్ర అవసరాల కోసం చేస్తున్న ప్లానింగ్ మాత్రమేనని ఏపీ వాదించింది. తెలంగాణ కూడా గోదావరిపై వేర్వేరు ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఏపీ తరఫున మరో న్యాయవాది జగదీప్ గుప్తా కోర్టుకు వివరించారు. ఇరు పక్షల వాదనలు విన్న జస్టిస్ సూర్యాకాంత్ కొన్ని కీలకమైన ప్రశ్నలు అడిగారు. ప్రాజెక్టు ఇంకా ప్లానింగ్ దశలోనే ఉన్నప్పుడు అభ్యంతరాలు ఎందుకు, ఒక వేళ ప్లానింగ్ డాక్యుమెంటేషన్ విఫలమైతే ఏపీ నిధులే వృథ అవుతాయి కదా, అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు నిర్మించే సమయంలో పరివాహక ప్రాంత రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం అవసరమని సీజేఐ సూచించారు. ఈ చిక్కుముడి విప్పడానికి సుప్రీంకోర్టు మూడు ప్రధాన పరిష్కారాలను ఇరు రాష్ట్రాల ముందు ఉంచింది.

సివిల్ సూట్ ఫైల్ : సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ద్వారా రావాలని సూచించింది. కేంద్ర కమిటీకి అధికారాలు : ఇప్పటికే కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీకి తెలంగాణ అభ్యంతరాలను పరిశీలించే అధికారం ఇవ్వడం. అవసరమైతే ప్రాజెక్టును నిలిపి వేసే నిర్ణయాధికారాన్ని కూడా ఆ కమిటీకి అప్పగించడం మధ్యవర్తిత్వం: ఇరు రాష్ట్రాలు కూర్చొని చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడం జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి న్యాయపరిధి ఉంటుందని గుర్తు చేస్తూ, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం వెతకాలని సీజేఐ కోరారు. అయితే సుప్రీంకోర్టు సూచించిన ఈ ప్రతిపాదనలపై తమ నిర్ణయాన్ని తెలియజేయడానికి తెలంగాణ ప్రభుత్వం సమయం కోరింది. దీంతో ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది.

## సీఎంవో లో షాడో లేడీ...?

- మొదటి పేజీ తరువాయి



ప్రసారమైంది. దీనిని రాజ్ న్యూస్ అనే ఛానల్ ప్రసారం చేసింది. తెలంగాణ సీఎం ఓలో మాధవి అనే ఒక మేడం ఉన్నారట. ఆమె ఏం చెబితే సీఎం ఓలో అది జరుగుతుందట. అంతేకాదు తిరుపతిలో ఆమెకు విఐపి ప్రోటోకాల్ కూడా ఇప్పించారట. తెలంగాణ సీఎంఓ మొత్తాన్ని ఆమె శాసిస్తున్నారట. అనుకూలమైన అధికారులకు పోస్టింగులు కూడా ఆమె ఇప్పిస్తున్నారట. దీనికోసం భారీగానే వసూలు చేస్తున్నారట. పైగా ఆమెకు ప్రభుత్వంలో కీలకమైన నాయకుడి అండదండలు ఉన్నాయట.. అందువల్లే ఆమె ఏం చేసినా సరే సీఎం ఓలో చెల్లుబాటు అవుతోందట. వాస్తవానికి ఇలాంటి విషయాలను గులాబీ పార్టీ అనుకూల మీడియా లేదా ఆ పార్టీ మౌత్ పీస్ టెలికాస్ట్ చేయాలి. కానీ ఇంత నిగూఢమైన సమాచారాన్ని గులాబీ పార్టీ అనుకూల మీడియా సంపాదించలేకపోయింది. దాని కంటే ముందుగానే రాజ్ న్యూస్ లో ఈ వార్త ప్రసారమైంది. ఇది నిజమా? అని గ్రూక్ ను అడిగితే నిరాధారం అని చెప్పింది. అయితే ఇదే రాజు న్యూస్ పేరుతో తెలంగాణ భవన్లో గులాబీ పార్టీ అనుకూల ఛానల్ ప్రసారాలు చేసేది. ఆ తర్వాత కొంతకాలానికి టీ న్యూస్ ఏర్పాటయింది. ఇప్పుడు ఇదే గులాబీ పార్టీకి రాజ్ న్యూస్ ప్రసారం చేసే కథనాలు సోషల్ మీడియాలో పోస్టింగులు అయ్యాయి. ఈ ప్రకారం చూసుకుంటే టీ న్యూస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే విధంగా ప్రయత్నించడం లేదని అర్థమవుతోంది.

**మేడమ్ సార్ మేడమ్ అంతే!**

తెలంగాణ సీఎంవోలో మేడమ్ మాధవి గారి హవాసీఎంవోలో ఆమె చెప్పిన పని జరగపోతే అంతే సంగతులు తిరుపతిలో ఆమెకు వీఐపీ ప్రోటోకాల్ ఇప్పించింది ఎవరు? తెలంగాణ సీఎంవో ను శాసిస్తున్న ఆ లేడీ షాడో సీఎం ఎవరు?

## ఏసీల్లేకుండా ఫ్యూచర్ సిటీ

- మొదటి పేజీ తరువాయి

జరుగుతున్నాయి. ఇందులో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ (సీబీడీ)లో ఏఐ సిటీ (300 ఎకరాలు), హెల్త్‌సిటీ (200 ఎకరాలు), ఎడ్యుకేషన్ హబ్ (500 ఎకరాలు), లైఫ్ సైన్సెస్ పార్క్ (3వేల ఎకరాలు) ఏర్పాటు. గుజరాత్ గిఫ్ట్ సిటీ, పోచంపల్లి ఇన్ఫోసిస్, ఐటీ కారిడార్ గేట్‌వేల్లో ఇప్పటికే డీసీఎస్ విజయవంతమైంది.ఏసీల ఏర్పాటుతో వాయు కాలుష్యం పెరుగుతుంది. ఇప్పటికే ప్లాస్టిక్ రహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చడంపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ఫ్యూచర్ సిటీలోనూ కాలుష్యం లేకుండా నిర్మించడంలో భాగంగా ఏసీలు లేకుండా చేయాలని నిర్ణయించింది. ఏసీలు వేడిని పెంచుతాయి. డీసీఎస్ ఒక సెంట్రల్ పాయింట్‌లో నీటిని చల్లబరిచి పైపుల ద్వారా భవనాలకు సరఫరా చేస్తుంది. గదులలోని ఎయిర్ హ్యాండ్లింగ్ యూనిట్లు ఈ చల్లని నీటితో ఉష్ణోగ్రత తగ్గిస్తాయి. వేడెక్కిన నీరు తిరిగి ప్లాంట్‌కు వెళ్తుంది. మళ్లీ చల్లబడి పైపల ద్వారా తిరిగి వస్తుంది.డీసీఎస్‌తో 30 శాతం విద్యుత్ ఆదా అవుతుంది. పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుంది. కార్బన్ ఉద్గారాలు 25ఉ40% వరకు తగ్గుతాయి. ఫ్యూచర్‌సిటీలో మాల్స్, టౌన్‌షిప్‌లకు ఇది అనువైన మోడల్. దీర్ఘకాలంలో నిర్మాణ ఖర్చు తక్కువ, ఆస్తి విలువలు పెరుగుతాయి. తెలంగాణలో మొదటిసారి డీసీఎస్ ఫ్యూచర్ సిటీలో అమలవుతోంది. దీంతో ఈ నగరం గ్లోబల్ స్మార్ట్ సిటీల స్థాయికి ఎదుగుతుంది.

## స్థానికంగా బలపడుతోన్న కమలం..

- మొదటి పేజీ తరువాయి

మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 117 స్థానాలతో ముందంజలో నిలిచింది. మిత్ర పక్షలు ఈక్‌నాథ్ శిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ కలిసి 200o సీట్లు సాధించాయి. మహాఘట్‌బంధన్‌కు 37 మాత్రమే వచ్చాయి. ఈ మైత్రి విజయం బీజేపీ దక్షణ, పశ్చిమ రాష్ట్రాల్లో బలపడుతుందనడానికి నిరద్శనం.

కర్ణాటకలో అధికార పార్టీకి షాక్..

కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో పట్టణ స్థానిక సంస్థల్లో బీజేపీ 40 సీట్లతో ఆధిక్యం చెప్పింది. కాంగ్రెస్ 23, జేడీఎస్ ఒకటి, స్వతంత్రులు 2 మాత్రమే గెలిచారు. అధికార పార్టీని కాదని అక్కడి ఓటర్లు బీజేపీకి స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించారు.

గోవాలో..

ఉత్తరాది రాష్ట్రం గోవాలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఇక్కడ బీజేపీఉమహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ కూటమి 32 సీట్లు సాధించింది. కాంగ్రెస్ 10, ఆప్ 1, స్వతంత్రులు 4. అధికార బీజేపీ స్థానిక స్థాయిలో బలపడినట్టు నిదర్శనం.

అరుణాచల్ ప్రదేశ్..

అరుణాచల్‌లో జిల్లా కౌన్సిల్‌లో బీజేపీ 170 సీట్లు, పంచాయతీల్లో 6,085 సీట్లు గెలిచాయి. పీపీఏ 648, ఎన్‌పీపీ 160, స్వతంత్రులు 627, కాంగ్రెస్ 216 గెలిచాయి. ఈశాన్య రాష్ట్రంలో బీజేపీ ఆధిపత్యం పెరగడం గమనార్హం.

కేరళలో..

కేరళ పంచాయతీల్లో యూడీఎఫ్ 505, ఎల్‌డీఎఫ్ 345, స్వతంత్రులు 64, బీజేపీ 26 సీట్లు గెలిచాయి. తిరువనంతపురం మున్సిపాలిటీలో బీజేపీ గణనీయ పురోగతి చెందింది. గతంతో పోలిస్తే చాలా పంచాయతీల్లో బీజేపీ విజయం షాధించింది.

ఈ ఎన్నికలు బీజేపీ అట్టడుగుస్థాయి బలాన్ని చూపుతున్నాయి. అధికారంలో లేని రాష్ట్రాల్లో కూడా బీజేపీ బలపడింది. 2024 లోక్‌సభ తర్వాత పార్టీ స్థానిక స్థాయిలో దృష్టి పెట్టి, దక్షణఉఈశాన్యంలో పట్టు పెంచుకుంది. తెలంగాణలో కూడా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి....

**- ట్రినిటీ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ లో ఎమ్మెల్యే సత్యనారాయణ రావు..**

**జయశంకర్ భూపాలపల్లి:**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని.. చదువు మనకు జ్ఞానం ఇస్తే, క్రీడలు మనకు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక సెయింట్ పీటర్స్ హైస్కూల్ ప్రాంగాణంలో జరిగిన ట్రినిటీ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో సోమవారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో కేవలం పుస్తక జ్ఞానం సరిపోదని, ఆరోగ్యకరమైన శరీరం,సానుకూల దృక్పథం ఉంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. క్రీడలు మనలో టీమ్ స్పిరిట్‌ను పెంచుతాయని,ఓటమిని ధైర్యంగా స్వీకరించే శక్తిని ఇస్తాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం విద్యతో పాటు క్రీడల అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతోందన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని, ఇట్టి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాన్నారు.చదువులో ప్రతిభ చూపడమే కాదు, క్రీడల్లోనూ ముందుండేలా మార్గనిర్దేశనం చేయాలన్నారు.విద్యతో విజ్ఞానం, క్రీడలతో శక్తి.. ఈ రెండింటిని సమన్వయం చేసుకుంటే మీరు జీవితంలో తప్పకుండా విజయవంతులు అవుతారన్నారు. భూపాలపల్లి జిల్లా నుంచే దేశానికి గర్వకారణమైన విద్యార్థులు, క్రీడాకారులు ఎదగాలని ఎమ్మెల్యే ఆకాక్షంచారు.

వార్తాతరంగాలు



# కవితక్క... ఎంటీ లెక్క



**హైదరాబాద్, జనవరి 5:**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ కు పెద్ద అడ్డుగా మారారు. కల్వకుంట్ల కవిత కారు స్పీడుకు బ్రేకులు వేస్తున్నట్లే కనిపిస్తుంది. ఒకరకంగా రాజకీయంగా కాంగ్రెస్ ను అణగదొక్కి తాము పైకి రావాలని భావిస్తున్న గులాబీ పార్టీకి ముల్లులాగా కల్వకుంట్ల కవిత తయారైందని చెప్పాలి. ఆమె ఆగ్రహం హరీశ్ రావు పైన. ఆమె కోపం సంతోష్ రావు పైన. ఆమె అసంతృప్తి కేటీఆర్ పైన. కానీ ప్రతి రోజూ కల్వకుంట్ల కవిత చేసే వ్యాఖ్యలు ఆ పార్టీని రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నాయి. సొంత పార్టీలోనే కవిత వ్యాఖ్యలను సమర్ధించే వారు అనేక మంది ఉన్నారు. తాజాగా హరీశ్ రావు పై కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు మరోసారి గులాబీ పార్టీలో కలకలం రేపుతున్నాయనే చెప్పాలి.ఒకవైపు కృష్ణా నది జలాల అంశంపైన, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపైన ప్రభుత్వ విమర్శలను తిప్పి కొట్టాలని బీఆర్ఎస్ భావిస్తుంటే దానికి కల్వకుంట్ల కవిత గండి కొడుతున్నట్లే కనపడుతుంది. హరీశ్ రావును ఒక మాట అంటే అసెంబ్లీ ని బాయ్ కాట్ చేశాడన్నారు. మరి కేసీఆర్ ని ఎన్నో మాటలు అన్నప్పుడు ఎందుకు చేయలేదని కవిత ప్రశ్నించారు. గుంట నక్క హరీశ్రావు ధనదాహం తీర్చుకోవడం కోసం పాలమూరు ప్రజల నోట్లో మట్టి కొట్టాడంటూ కల్వకుంట్ల కవిత ఆరోపించార. జూరాల నుంచి నిర్మించాల్సిన పాలమూరుఉరంగారెడ్డి ప్రాజెక్టును శ్రీశైలానికి మార్చింది హరీశ్ రావే నని అన్నారు. కేవలం కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు దండుకోవడానికే ఈ మార్పు చేశాడంటూ కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు.సొంత రాష్ట్రం వస్తే నీళ్లు వస్తాయని, వలసలు ఆగిపోతాయని, తమ బతుకులు బాగుపడతాయని అనుకున్న పాలమూరు ప్రజలు గుంట నక్క హరీశ్ రావు చేతుల్లో బలైపోయారంటూ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. హరీశ్ రావు ధనదాహానికి పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజలు బలైపోయారంటూ కల్వకుంట్ల కవిత అనడంతో ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు ఊతమిచ్చినట్లయింది. అయితే కల్వకుంట్ల కవిత కు కౌంటర్ ఇచ్చే వారు ఇప్పుడు బీఆర్ఎస్ లో కనిపించడం లేదు. అలాగే హరీశ్ రావు కూడా తనపై కవిత చేస్తున్న ఆరోపణలకు కూడా సమాధానం ఇవ్వలేదు. కల్వకుంట్ల కవిత ను కంట్రోల్ కేసీఆర్ పెట్టకుంటే పార్టీ మరింత డ్యామేజ్ అవుతుందని గులాబీ పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తం కల్వకుంట్ల కవిత కారు స్పీడ్ కు బ్రేకులు వేస్తున్నారన్నది సుస్పష్టంగా తెలుస్తోంది.

## నల్లమల సాగర్‌ను అడ్డుకోండి..
# సుప్రీంకోర్టులో టీ సర్కార్ వాదనలు..



**న్యూఢిల్లీ, జనవరి 5:** నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారణ ప్రారంభమైంది. తెలంగాణ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపిస్తున్నారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని.. ఆ మేరకు ఆర్డర్స్ ఇవ్వాలని సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం కోరింది. పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు చేపడుతోందని ఆరోపించింది. ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథరిటీని ఆదేశించాలని సుప్రీం ధర్మాసనాన్ని టి సర్కార్ అభ్యర్థించింది. కేంద్రం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్ట విరుద్ధమని పిటీషఅబశ్రీశ్రీన్‌లో తెలంగాణ సర్కార్ పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని తెలంగాణ వాదించింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జల సంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థించింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని పిటిషన్‌లో కోరింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదించిందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ కూడా రాసింది. అయినప్పటికీ పోలవరం- నల్లమలసాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని సుప్రీంకోర్టును టీ సర్కార్ కోరింది.

## మంత్రి అడ్లూరిని కలిసిన మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని



**పెద్దపల్లి:**ఉమ్మడి రాష్ట్ర మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆయన అధికారిక నివాసంలో మాదిగశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని కలిశారు. ఈ సందర్భంగా మాదిగ ప్రొఫెసర్లు, ఓ.యూ ఉద్యమకారులు , వివిధ సంఘాల ప్రతినిధులు సుమారు 50 మంది మాదిగ ప్రతినిధుల బృందం మంత్రికి శాలువ, పూల బొకేతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో మాదిగల పరిస్థితులపై చర్చించి, అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు పరిచేలా చూడాలని మంత్రి అడ్లూరిని బొంకూరి సన్నీ కోరారు. అసెంబ్లి ఎన్నికల్లో చేవెళ్ల భారీ బహిరంగ సభలో చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు, ఎస్ సీలకు 18 శాతం రిజర్వేషన్లు, ప్రత్యేక కార్పొరేషన్లు, ఇలా దళిత సమాజానికి ఇచ్చిన హామీల ను వెంటనే అమలు పరిచేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి వెంటనే అమలు చేయాలని కోరినట్లు. ఇలా చేస్తే రాష్ట్రంలోని దళిత కుటుంబాలు అభివృద్ధిలోకి వచ్చి ఆర్థికంగా,రాజకీయంగా, సామాజికంగా ఎదుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల సీనియర్ నాయకులు, ప్రొఫెసర్లు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నియోజకవర్గం.... మార్పు కోరుకుంటున్నారా..

**హైదరాబాద్, జనవరి 5:**తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని ్సిఆర్ పరిపాలించారు. రెండు పర్యాయాలు కూడా నాటి ముఖ్యమంత్రి కుమారుడు కేటీఆర్ కీలక శాఖలను పర్యవేక్షంచారు. కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉద్యమం జరిగిన నాటి నుంచి ఇప్పటివరకు సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఆయన కొనసాగుతున్నారు.సిరిసిల్ల ప్రాంతంలో కేటీఆర్ కు బలమైన క్యాడర్ ఉంది. ఇక్కడ చేనేత కార్మికులకు ఆయన అనేక విధాలుగా ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో లేదు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా కేటీఆర్ కొనసాగుతున్నప్పటికీ.. ఫార్ములా ఈ కార్ రేసు లో ఆయన తీవ్రస్థాయిలో అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఆయనను ఏసీబీ విచారించింది.2023 నుంచి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అనుకూల ఫలితాలను సాధించలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 ఫలితాలను సాధించింది. స్థానిక ఎన్నికల్లో చెప్పుకోదగ్గ స్థానాలను కూడా సాధించలేకపోయింది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓడిపోయింది. ఇన్ని ఓటముల సమయంలో భారత రాష్ట్ర సమితికి కార్య నిర్వాహక అధ్యక్షుడిగా కేటీఆర్ కొనసాగారు.కేటీఆర్ భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక



అధ్యక్షుడి హోదాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పర్యాయాలు పర్యటించారు. గతంలో సిరిసిల్ల మీద కేటీఆర్ అంత సీరియస్ గా దృష్టి పెట్టేవారు కాదు. అయితే ఇప్పుడు కేటీఆర్ సిరిసిల్ల మీద ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. పలు కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. వారం వారం నియోజకవర్గానికి వెళ్తున్నారు. గతంలో కేటీఆర్ నెలకు ఒకసారి సిరిసిల్లకు వస్తే గొప్పగానే ఉండేది.అయితే ఇప్పుడు పూర్తిగా మారిపోయింది.గడిచిన 10 సంవత్సరాల కాలంలో కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించానని చెప్పుకుంటారు. కానీ ఇప్పుడు సిరిసిల్లలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇటీవల స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో ఆయన ఒక్కసారిగా ఆత్మ రక్షణలో పడిపోయారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి నల్లేరు మీద నడక మాదిరిగా గెలవలేదు. అధికార పక్షనికి పోటీ మాత్రమే ఇవ్వగలిగింది. అయితే ఈ ఫలితాలు కేటీఆర్ ను ఇబ్బందికి గురి చేశాయని వార్తలు వినిపిస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్ల నియోజకవర్గం లో కేటీఆర్ కు అనుకూలంగా అన్ని జరిగిపోయాయి. ఇప్పుడు పరిస్థితి మాత్రం అలా లేదు. కార్యకర్తలు ఇతర పార్టీలవైపు వెళ్ళడానికి ఆసక్తిగా ఉన్నారు. ఈ వలసలను అడ్డుకోవడానికి.. నాయకత్వంలో భరోసా నింపడానికి కేటీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని.. అందువల్లే ప్రజలలో ఉండాలని ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది.అధికారం ఉన్నప్పుడు కేటీఆర్ అభివృద్ధి పై దృష్టిపెట్టారని.. అప్పట్లో ఆయన నాయకత్వం మధ్య సమన్వయం సాధించడంలో దృష్టి పెట్టలేదని.. అందువల్లే సిరిసిల్లలో గులాబీ పార్టీ నాయకుల మధ్య విభేదాలు పెరిగాయని ప్రచారంలో ఉంది. అందువల్ల కేటీఆర్ ప్రజల్లో ఉంటున్నారు. వారి మధ్య ఉన్న గ్యాప్ ను పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు. రచ్చబండ లాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల ను కలిసే ప్రయత్నం చేస్తున్నారు.సిరిసిల్ల అనేది తెలంగాణ రాష్ట్రంలో ఒక నియోజకవర్గం మాత్రమే కాదు. కేటీఆర్ కు బలమైన రాజకీయ కోట. ఆ కోట ఎప్పటికీ బలంగానే ఉండాలి. అలా కాకుండా పగుళ్లు ఏర్పడితే ఇబ్బందికరమైన వాతావరణం నెలకొంటుంది. భవిష్యత్ కాలంలో కేటీఆర్ నాయకత్వాన్ని ఆ పరిణామం ఇబ్బందికి గురిచేస్తుంది. అందువల్ల ఈ నష్టాన్ని పూడ్చడానికి కేటీఆర్ ఏకంగా నియోజకవర్గంపై దృష్టి పెట్టారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతున్నారు .

# ముందుకు సాగని ఆయిల్ పామ్...

**కరీంనగర్ జనవరి 5:**రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధి కోసం కేటాయించిన ఫ్యాక్టరీ జోన్లలో ఒప్పంద నిబంధనల ప్రకారం పురోగతి సాధించని కంపెనీలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. పురోగతి లేని ఆయిల్ పామ్ కంపెనీల ఫ్యాక్టరీ జోన్లను తగ్గిస్తూ, ఆయా ప్రాంతాలను తెలంగాణ ఆయిల్ ఫెడ్‌కు కేటాయిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఆయిల్ పామ్ (ఉత్పత్తి, ప్రాసెసింగ్‌ని యంత్రణ) చట్టం, 1993, నిబంధనలు-2008 ప్రకారం, ఆయిల్ పామ్ కంపెనీలు రైతు నాట్ల నుంచి 36 నెలల్లోపు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి, ఫ్యాక్టరీ జోన్ పరిధిలో రైతులకు సేవలు అందించాల్సి ఉంటుంది.అయితే పలు కంపెనీలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ, ప్రాసె సింగ్ యూనిట్ల ఏర్పాటు, నాట్ల విస్తరణ, నర్స రీ అభివృద్ధి వంటి అంశాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు సమీక్షలు నిర్వహించినప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడం తో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కరీంనగర్ జిల్లాలో కేటాయించిన 44,527 ఎకరాల కు 6,721 ఎకరా ల్లో మాత్రమే ఆయిల్‌పామ్ సాగులోనికి తెచ్చింది. కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఫ్యాక్టరీ జోన్‌ను రద్దు చేసి తెలంగాణ ఆయిల్ ఫెడ్‌కు కేటాయించారు.మ్యాట్రిక్స్ పామ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో కేటాయించిన 30,552 ఎకరాలకుగాను, కేవలం 1,606 ఎకరాలు, అదేవిధంగా కేఎన్ బయోసైన్సెస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు హనుమకొండలోని 9 మండలాలు, వరంగల్ జిల్లాలలోని 2 మండలాలు కలిపి 14,000 ఎకరాలు లక్ష్యం ఇవ్వగా, కేవలం 2,136 ఎకరాలనే సాగులోనికి తెచ్చారు. ఆ జిల్లాల్లో ఫ్యాక్టరీ జోన్లను పూర్తిగా రద్దు చేస్తూ, వాటిని ఆయిల్ ఫెడ్‌కు కేటాయించారు. ప్రభుత్వం పంటల మార్పిడి అవసరాన్ని తెలియజేసేలా, వంటనూనెల దిగుమతులపై ఆధారాన్ని తగ్గించాలన్న



లక్ష్యంతో ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్, ఆయిల్ పామ్ కింద రాష్ట్రంలో ఈ కార్యక్రమా న్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వ్యవసాయశాఖ సెక్రటరీ తెలిపారు.

# హైదరాబాద్‌లో ట్రౌట్ చేపల సాగు కేంద్రం

**రంగారెడ్డి, జనవరి 5:**హైదరాబాద్ శివారులో రెయిన్‌బో ట్రౌట్ చేపల పెంపకానికి సరికొత్త అధ్యాయం మొదలైంది. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత ఫారమ్‌ను రేపు కేంద్ర మంత్రి ప్రారంభిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికతతో వేడి వాతావరణంలోనూ శీతల నీటి చేపల పెంపకాన్ని ఇది సాధ్యం చేస్తుంది. గ్రామీణ యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.మత్స్య పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి హైదరాబాద్ వేదికవుతోంది. సాధారణంగా హిమాలయాలు, శీతల పర్వత ప్రాంతాలకే పరిమితమైన 'రెయిన్‌బో ట్రౌట్ల చేపలను.. ఇప్పుడు దక్షిణ భారతదేశపు ఉష్ణమండల వాతావరణంలో పెంచబోతున్నారు. దేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత రెయిన్‌బో ట్రౌట్ ఫారమ్‌ను కేంద్ర మత్స్య, పశు సంవర్థక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ రేపు (జనవరి 5) ప్రారంభించనున్నారు.రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ లిమిటెడ్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు చేపల సాగు అనేది ఆయా ప్రాంతాల వాతావరణంపై ఆధారపడి ఉండేది. కానీ ఈ ప్రాజెక్ట్ ఆ అంచనాలను తలకిందులు చేసింది. అత్యాధునిక ప్రెసిషన్ ఇంజనీరింగ్ , నీటిని నిరంతరం శుద్ధి చేసే వాటర్ రీసర్క్యులేషన్ సాంకేతికతతో హైదరాబాద్ వంటి వేడి వాతావరణంలో కూడా ఏడాది పొడవునా శీతల నీటి చేపలను పెంచవచ్చని ఈ సంస్థ నిరూపించింది. వాతావరణం కంటే సాంకేతికతే సాగుకు ప్రాధాన్యతనిస్తుందని ఈ కేంద్రం చాటిచెప్పనుందికేవలం ఉత్పత్తి కేంద్రంగానే కాకుండా పరిశోధనా సంస్థగా కూడా పనిచేయనుంది. గ్రామీణ యువతకు, విద్యార్థులకు ఆటోమేషన్, బయోసెక్యూరిటీ, ఆధునిక ఆక్వాకల్చర్ పద్ధతులపై ఇక్కడ ప్రత్యక్ష శిక్షణ ఇస్తారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే



కాకుండా, నూతన పారిశ్రామికవేత్తలు తయారయ్యే అవకాశం ఉంది. మత్స్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ఇప్పటివరకు సుమారు రూ. 38,572 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా కోల్డ్ వాటర్ ఫిషరీస్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలకే పరిమితమైన ఈ సాగును ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నారు. ప్రస్తుతం ఏటా 14 లక్షల ట్రౌట్ విత్తనాల ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.మత్స్య రంగాన్ని కేవలం జీవనోపాధిగానే కాకుండా, ఒక సాంకేతిక ఆధారిత ఎగుమతి రంగంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఇప్పటికే ఐటీబీపీతో ఒప్పందం చేసుకుని సరిహద్దు గ్రామాల్లో ఈ చేపల సరఫరాను ప్రోత్సహిస్తోంది. అదేవిధంగా జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ఫిషరీస్ క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నారు.హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న ఈ సరికొత్త సాగు కేంద్రం, భవిష్యత్తులో దేశీయంగా చేపల వినియోగాన్ని పెంచడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడంలో కీలక పాత్ర పోషించనుంది.

# ఉపాధి కోర్సులపై అవగాహన సదస్సు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి:**జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు 100% జాబ్ గ్యారెంటీతో అందించే వివిధ ఉపాధి కోర్సుల గురించి ఈ నెల 7న సమీకృత జిల్లా కలెక్టరేట్లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా నైపుణ్య శిక్షణతో పాటు 100% జాబ్ గ్యారంటీతో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం, ఎల్.ఎస్.సి, రెడింగటన్ ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ తో ఉపాధి కోర్సులు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ పాసైన అభ్యర్థులకు రియల్ టైం ఫార్క్ లిఫ్ట్ ఆపరేటర్ 38 రోజుల వ్యవధి గల కోర్సు, ఇంటర్ ఉత్తీర్ణతతో ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులకు 53 రోజుల విభక్తి గల సప్లై అసోసియేట్ కోర్సు ఉచితంగా అందించడం జరుగుతుందని, కోర్స్ తో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం, పరిశ్రమల పరిశీలన, స్కిల్ ఇండియా సర్టిఫైట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## జేఎన్టీయూహెచ్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన

**హైదరాబాద్:**జేఎన్టీయూహెచ్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు జీ.ఓ 11ను ఉద్యోగంలో చేరిన తేదీ నుంచే అమలు చేసి, పెండింగ్ బకాయిలను చెల్లించాలని కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. 2018 నుంచి జీతాలు బకాయిలుగా ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. సోమవారం నుండి యూనివర్సిటీ లో "చాక్ డౌను కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు బి. సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి డా. ఎస్. శివా రెడ్డి తెలిపారు. తమకు న్యాయం చేసే వరకు క్లాసులకు హాజరు కాబోమని తెలిసి చెప్పారు.

## అనుమానస్పద స్థితిలో మహిళ మృతి



**మైలవరం:**రెడ్డిగూడెంలో సంగేపు శ్రావణి(32) అనే మహిళ అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. ఘటన స్థలానికి చేరుకున్న సీఐ చంద్రశేఖర్ ఎస్ఐ శ్రీను దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పరిశీలించి అనుమానాస్పద కేసుగా నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంటికి బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్:**ఎమ్మెల్సీ నవీన్ రావు వెంట బి.ఆర్.ఎస్ పార్టీ ఎప్పుడు ఉంటుందని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి వెల్లడించారు. ఆదివారం ఫోన్ టాపింగ్ కేసు విషయంలో ఎమ్మెల్సీ నవీన్ రావును మూడు గంటల పాటు అధికారులు విచారించిన నేపథ్యంలోసోమవారం ఆయనకి పార్టీ తరపున సంఘీభావం తెలిపేందుకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి సంఘీభావాన్ని తెలిపారు సందర్భాన్ని బట్టి దీనికి ప్రతి చర్య ఉంటుందని మధుసూదనాచారి వెల్లడించారు.

# నాగం చుట్టూ రసవత్తర చర్చ...

**చైర్మన్ అభ్యర్థి అంటూ ప్రచారం.**

**అధికార ఆశావాహుల్లో గందరగోళం.**

**నాగర్ కర్నూల్ జనవరి 5( స్కై న్యూస్):**మరో పది రోజుల్లో మునిసిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతుందని వస్తున్న ఊహాగానాలతో జిల్లా కేంద్రంలో మునిసిపల్ ఎన్నికల రాజకీయ వేడి మొదలైంది . అధికార విపక్ష పార్టీల ఆశావాహుల్లో రిజర్వేషన్ల గుబులు మొదలైంది. ఇప్పటికే అధికారులు ఓటర్ల ముసాయిదాను విడుదల చేసి సవరణలు చేస్తుండడంతో పెద్ద ఎత్తున ఆశావాహులు ఆయా కాలనీలలో ఓటర్ల మనోగతంపై దృష్టి సారిస్తూ అధికారులకు మార్పులు చేర్పులకు దరఖాస్తులు చేస్తున్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి జర్నలిస్టులు మునిసిపల్ చైర్మన్ అభ్యర్థిగా నాగం శశిధర్ రెడ్డి బరిలో ఉంటున్నట్లు జరుగుతున్న ప్రచారం పై అడిగిన ప్రశ్నకు సమాధానం గా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తమ కుమారుడి అభిప్రాయం తెలుసుకొని బరిలో ఉంటారని సమాధానం ఇవ్వడంతో ఒక్కసారిగా జిల్లా కేంద్రంలో రాజకీయ రసవత్తర చర్చ మొదలైంది. విపక్ష బీఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా నాగం శశిధర్ రెడ్డి బరిలో ఉంటే మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి పాచికలు వేస్తారని దీంతో సునాయాసంగా చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుంటారని ప్రజల్లో చర్చ సాగుతుంది. మరోవైపు నాగం శశిధర్ రెడ్డి సుముఖంగా లేరని చర్చ సాగుతుంది ఈ పరిస్థితుల్లో నాగం శశిధర్ రెడ్డి చైర్మన్ అభ్యర్థిగా బరిలో నిలుస్తే కౌన్సిలర్ల విజయ ఓటమి పై చర్చ సాగుతుంది. దీంతో కాంగ్రెస్ ఆశావాహుల్లో కూడా



గందరగోళం ఏర్పడింది ఏది ఏమైనా నాగం శశిధర్ రెడ్డి పేరు చర్చ సాగడంపై అధికార పార్టీలోనూ గుబులు మొదలైంది. రిజర్వేషన్లు ఖరారు కాకపోయినప్పటికీ ప్రతి కాలనీ నుండి అధికార విపక్ష పార్టీల నుండి పోటీ చేసేందుకు ఆశావాహులు ముందుకు వస్తూ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మరియు మాజీ ఎమ్మెల్యే కు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. నేతలు ఇప్పటికే గెలుపు ఓటములపై రహస్య సమావేశాలు నిర్వహిస్తూ ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించి జెండా ఎగురవేయాలని అధికార పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు నాయకులను ఆదేశించగా విపక్ష పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే మరియు యువజన నేత మాజీ మంత్రి అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించారు. బిజెపి సైతం ఎన్నికలపై దృష్టి సారించినట్లు తెలుస్తుంది

# 28న నల్లమల్లలో ఫెడరేషన్ జిల్లా మహాసభలు..



**నాగర్ కర్నూల్ జనవరి 5( స్కై న్యూస్)** ఈనెల 28న జిల్లాలోని అచ్చంపేట నల్లమల్ల ప్రాంతంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడో మహాసభలను నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర కోకన్వీనర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ తెలిపారు సోమవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా హేడ్ హాక్ కమిటీ కన్వీనర్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ధూమర్ల భాస్కర్ అధ్యక్షత వహించగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు లక్ష్యంగా మహాసభలో చర్చించి నూతన కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు వాటి పరిష్కారానికి ప్రత్యేక భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని వివరించారు ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు జిల్లా కోకన్వీనర్ చారగొండ బాలకృష్ణ నాయకులు శివ రవికాంత్ పద్మనాభరావు నాగయ్య శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అధికారులు బాధ్యతతో పనిచేయాలి

**జోగులాంబ గద్వాల ,జనవరి 5 ( స్కై న్యూస్):**జిల్లాలో అధికారులందరూ పూర్తి భాధ్యతతో పని చేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు కోరారు.సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు జోగులాంబ గద్వాల జిల్లాలో రెండేళ్లపాటు సేవలందించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ని జిల్లా అధికారులు, తహసీల్దార్లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా రెండేళ్లపాటు సేవలందించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పని చేయకముందు తాను జీహెచ్ఎంసీ, టీజీపీఎస్సీ వంటి సంస్థల్లో పని చేసిన అనుభవం ఉందని,జిల్లా కలెక్టర్‌గా తన మొదటి పోస్టింగ్ జోగులాంబ గద్వాల జిల్లానే కావడం తనకు ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందన్నారు.జిల్లాలో పని చేస్తూ అనేక విషయాలు నేర్చుకున్నానని, ఈ జిల్లా ఇక్కడి అధికారులు, ప్రజలు తన జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని కలెక్టర్ పేర్కొన్నారు. వచ్చిన మొదటి సంవత్సరంలో కొన్ని



ఇబ్బందులు ఎదురైనప్పటికీ, అధికారుల సహకారం, సమన్వయంతో వాటిని అధిగమించి ముందుకు సాగగలిగామని తెలిపారు.మంచి టీమ్ ఉన్నందునే జిల్లాలో కలెక్టర్‌గా విజయవంతంగా పని చేయడం సాధ్యమైందని స్పష్టం చేశారు. జిల్లాలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు, గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో,పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించమని తెలిపారు.ఈ జిల్లాలో లభించిన అనుభవం తన భవిష్యత్ పరిపాలనా జీవితంలో మరింత మంచి పనులు చేయడానికి ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అధికారులకు కల్పించిన అధికారాలను ప్రజల అభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లా విద్యా పరంగా ఇంకా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, అందరూ కలిసి కృషి చేసి అక్షరాస్యతను పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం తనకు సహకరించిన ప్రతి ఒక్క అధికారి, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, జోగులాంబ గద్వాల జిల్లా తనకు ఎప్పటికీ గుర్తుండిపోయే జిల్లాగా నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు,ఆర్డీఓ అలివేలు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జీవిత బీమా తో అండగా నిలవాలి

**జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**



**నాగర్ కర్నూల్ జనవరి 5 (స్కై న్యూస్)** జిల్లాలోని రక్షణ శాఖలో పనిచేస్తున్న హోంగార్డు అధికారులు విపత్కర పరిస్థితులలో కుటుంబానికి భద్రత కల్పించేందుకు జీవిత బీమా పాలసీలను తీసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ వివరించారు సోమవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి 11,000 ప్రీమియం కట్టినట్లయితే దంపతులతో పాటు ఇద్దరు పిల్లలకు ఈ ప్లాన్ అమలవుతుందని అన్నారు. అనుకోని సంఘటనలు ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భంలో కుటుంబానికి 33 లక్షల బీమా వర్తిస్తుందని కావున ఇలాంటి పాలసీని తీసుకోవడం ద్వారా కుటుంబానికి భరోసా కల్పించిన వారం అవుతామని వివరించారు ఈ సందర్భంగా నలుగురు హోంగార్డులు పాలసీ తీసుకున్నారు వారిని జిల్లా ఎస్పీ అభినందించారు ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ హోంగార్డు ఇన్చార్జ్ రాఘవరావు ఆర్ఎస్ఐ గౌస్ పాషా ఏ ఆర్ హెచ్ పి వెంకటనారాయణ తో పాటు హోంగార్డులు పాల్గొన్నారు

# ప్రజావాణికి 48 ఫిర్యాదులు



**జోగులాంబ గద్వాల, జనవరి 5 (స్కై న్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 48 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ, నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ వచ్చాకే పురోగతి

**యంగ్ ఇండియా పాఠశాలలు దేశానికే ఆదర్శం**

**అసెంబ్లీలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గళం**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 5:-** అసెంబ్లీ సమావేశంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం వచ్చాక ప్రతి ఒక్కరు విద్యాభివృద్ధిని ప్రథమ లక్ష్యంగా భావించి ముందుకు సాగారు పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ మాత్రం అక్షరానికి అధోగతి పట్టించింది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తిరిగి విద్యాలయాలకు పూర్వ వైభవం తెస్తుందన్నారు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ దేశానికే ఆదర్శంగా మారబోతున్నాయని ఆయన పేర్కొన్నారు షాద్ నగర్ నియోజకవర్గానికి అలాంటి పాఠశాలను మంజూరు చేయడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి శంకుస్థాపన చేయడం గర్వకారణం అని అన్నారు ఈ పాఠశాల పనులు ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు గత ప్రభుత్వం విద్యను పూర్తిగా విధ్వంసం చేసిందని ఉపాధ్యాయుల నియామకాలు భవన నిర్మాణాలు లేకుండా ఎన్నో పాఠశాలలను మూసివేసిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల కొరత తీర్చడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో విద్యావ్యవస్థను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల రూపంలో తీర్చిదిద్దుతుందని వెల్లడించారు అత్యద్భుతంగా నిర్మాణం జరుగుతున్న ఇలాంటి పాఠశాలల ద్వారా ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలకు నాణ్యమైన చదువులు అందుతాయని అన్నారు



గతంలో గురుకుల పాఠశాలలు పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం పిట్టగూళ్లల నిర్మాణాలు చేసి విద్యార్థులకు ఇబ్బందికి గురిచేసిందని అన్నారు విద్య ఉంటేనే గ్రామమైన రాష్ట్రమైన దేశమైన అభివృద్ధి చెందుతుందని యంగ్ ఇండియా పాఠశాలల ద్వారా అన్ని వర్గాల విద్యార్థులకు ఒకే చోట చదువు చెప్పి సమసమాజ స్థాపనకు సీఎం కృషి చేస్తున్నారని ప్రశంసించారు ఇక్కడ విద్యార్థులకు అన్ని వసతులు ఉంటాయని స్పష్టం చేశారు ఇంత మంచి పాఠశాలలు నిర్మిస్తున్న సీఎంకు కృతజ్ఞతలు చెప్పడంతో పాటు తనకు మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్ ప్రసాద్ రావుకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి

**వీర్లపల్లి గ్రామస్తులు నందిగామ మండల తహసిల్దార్ కు వినతి**



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 5 :-** రంగారెడ్డి జిల్లాషాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండల పరిధిలోగల వీర్లపల్లి గ్రామ శివారులోని 152, 153 సర్వే నెంబర్లలో మూడు ఎకరాల భూమిని ఇతరులు ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని, ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని వారి నుండి భూమిని విడిపించాలని నందిగామ తహసిల్దార్ కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు గ్రామానికి చెందిన శేఖర్ గౌడ్ తదితర గ్రామస్తులు చేసిన ఫిర్యాదు వివరాల్లోకి వెళితే వీర్లపల్లి గ్రామ శివారులోని 152, 153 సర్వే నెంబర్లలో దాదాపు 150 ఎకరాలు ప్రభుత్వ భూమి గలదని ఇందులో గ్రామస్తులకు గతంలో లావాని పట్టా కింద కేవలం సాగు చేసుకునేటందుకు రైతులకు ప్రభుత్వం అప్పగించింది అయితే 147, 150,151 సర్వే నెంబర్ లలో కావలి లక్ష్మమ్మ మరియు వారి కుటుంబ సభ్యులకు 7.18 ఎకరాల పొలం ఉండగా దీనికి ఆనుకుని ఉన్న ఇతరులకు చెందిన మూడు ఎకరాల భూమిని కబ్జా చేయడమే కాకుండా వారిని పొజిషన్ లోకి రాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు మూడు ఎకరాల భూమిని కూడా దౌర్జన్యంగా కబ్జా చేసిన కావాలి లక్ష్మమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారి కబ్జా నుంచి ప్రభుత్వ భూమి అయినా మూడు ఎకరాలను విడిపించి పేదలకు న్యాయం చేయాలని మనవి చేశారు.

# జిల్లెల రాంరెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 5 :-** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల రాంరెడ్డి మృతి చెందారు ఈ సందర్భంగా జిల్లెల వెంకటరామిరెడ్డి మృతి పట్ల షాద్ గర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందిగామ గ్రామానికి చెందిన జిల్లెల రాంరెడ్డి పార్టీకి ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన లేని లోటు తీర్చలేనిదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు జిల్లెల రాంరెడ్డి మృతి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయన హైదరాబాద్లో ఉండగా ఈ సమాచారం తెలుసుకొని విచారణ వ్యక్తం చేశారు హుందాగా వ్యవహరిస్తూనే అందరితో కలసి మెలసి ఉంటూ కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు జిల్లెల రాంరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

# ఐజ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఐజ ఎస్సీ బీసీ హాస్టల్ సమస్యల పరిష్కారం కొరకు కలెక్టర్ కి వినతిపత్రం అందజేత

**జోగులాంబ గద్వాల, జనవరి 5 (స్కై న్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్సీ బాలుర, బీసీ బాలుర ఈ గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. హాస్టల్ భవనాలు పూర్తిగా కళావిహీనమై ఉన్నాయి. ఇట్టి విషయాన్ని చాలా మంది విద్యార్థి సంఘాల నాయకులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. హాస్టల్ వార్డెన్స్ అధికారులకు ముఖాముఖిగా చాలాసార్లు చెప్పారని. అలాగే వినతి పత్రా లు చేశారని మా దృష్టికి తీసుకువచ్చారు. అయినా కొంతకాలం నుండి ప్రభుత్వ అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదు. విద్యార్థులు చాలీచాలని వసతులతో హాస్టల్ లో కాలం వెళ్లదీస్తున్నారు. కనుక ఇట్టి విషయాలను మీ దృష్టికి తీసుకు వస్తున్నాం. విద్యార్థుల దీనస్థితిని అర్థం చేసుకొని దయచేసి సత్వరమే సమస్యలను పరిష్కరిస్తారని కోరుకుంటున్నాం. ఎస్సీ హాస్టల్ భవనం మైనర్ రిపేర్లతోపాటు పెయింటింగ్ వేయించగలరు. బీసీ హాస్టల్ భవనం మైనర్ రిపేర్లతోపాటు పెయింటింగ్



వేయించగలరు.బిసి హాస్టల్ కు నీటి వసతి కొరకు ఒక బోరు పాయింట్ మంజూరు చేయగలరు.ఈ కార్యక్రమంలో నగరదొడ్డి వెంకట రాములు, దండోరా ఆంజనేయులు, కురవ పల్లయ్య, మాచర్ల ప్రకాష్, ఏ క్లాస్ పురం ప్రసాద్, మార్లబీడు వీరేష్, , ఓబులోనుపల్లి జమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

# జోగుళాంబ గద్వాల్ జిల్లాకు నూతన రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నరేష్



**జోగులాంబ గద్వాల, జనవరి 5 (స్కై న్యూస్):**జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖకు నూతన రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గోరంట్ల నరేష్, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు.రాచకొండ కమిషనరేట్‌లో ఆర్ఎస్ఐగా విధులు నిర్వహించిన నరేష్ ఇటీవల పదోన్నతి పొంది జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన ఆర్.ఐ. నరేష్ జిల్లా ఎస్పీకి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.పదోన్నతి పొందిన నరేష్‌కు ఎస్పీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఉద్యోగ జీవితంలో పదోన్నతి అనేది గౌరవంతో పాటు మరింత బాధ్యతను తీసుకువస్తుందని పేర్కొన్న ఎస్పీ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పోలీస్ శాఖ ప్రతిష్టను నిలబెట్టే విధంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

# సమస్య పరిష్కరిస్తాను...

**జోగులాంబ గద్వాల, జనవరి 5 (స్కై న్యూస్):**గోపల్ దిన్నె గ్రామ పంచాయతీ పరిధిలోని 1 నుండి 20 వరకు వరకు గల భూముల రిజిస్ట్రేషన్ ధరలు చాలా ఎక్కువగా ఉన్నవి ప్లాట్ల ధరల మాదిరిగా ఉండడము వలన స్వంత కుటుంబ సభ్యుల పేర్ల మీద భూములను మార్పు చేసుకోవడం కష్టముగా ఉన్నది జిల్లా కలెక్టర్ కి



ప్రజా వాణి లో గ్రామస్థులు గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందిగా ఉన్న భూముల రిజిస్ట్రేషన్ ధరల సమస్య ను తెలియ చేయడం జరిగింది.కలెక్టర్ ఈ సమస్యను కమిటీ ద్వారా పరిష్కారం చేస్తామని తెలియపరచడము జరిగినది సర్వా రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వార్తాతరంగాలు

మంగళవారం 06 జనవరి 2026

## ఫార్మసీ అధికారుల సేవలు అత్యంత కీలకం

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి రవికుమార్ నాయక్**



**నాగర్ కర్నూల్ జనవరి 5 (స్కై న్యూస్)** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఫార్మసీ అధికారులు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధాల సరఫరా విలువల నిర్వహణ మందుల పంపిణీ వంటి రంగాలలో ఫార్మసీ అధికారులు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ ఔషధీ నమోదులో రాష్ట్రస్థాయిలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలపడంలో ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే ఫార్మసీ అధికారుల బాధ్యతాయుతమైన సేవలు అత్యంత అవసరమని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మలిపెద్ది సురేష్ కుమార్ కార్యదర్శి శ్రీనివాసులు కోశాధికారి దామగట్ల కుమార్ అసోసియేట్ అధ్యక్షులు జీకే వెంకటేష్ నాయకులు బాలరాజు ఫార్మసీ అధికారులు శ్రీకాంత్ సంతోష్ సంపత్ సాయిరాం రఘు వినోద్ తదితరులు పాల్గొన్నారు

## షాద్ నగర్ లో ఓట్ చోరీ

**ఒక్క 14 వ వార్డు లోనే 100 ఓట్ల గల్లంతు**

**మున్సిపల్ కమిషనర్ కు బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు**



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 5 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఓట్ల చోరి పై కమిషనర్ కు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో సొంత ఇల్లు లేదు అక్కడ కిరాయదారులు కూడా కాదు అయినా అక్కడ వంద దాకా దొంగ ఓట్లు జాబితాలో పుట్టుకొచ్చాయి ఇది ఎలా సాధ్యం అని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు పురపాలిక మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, మాజీ కౌన్సిలర్ లు బచ్చలి నరసింహ, జిటి శ్రీనివాస్ తదితరులు ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ సునీతకు ఫిర్యాదు చేశారు వారి ఫిర్యాదు ప్రకారం 14వ వార్డులో 21-81,22-127, 22-127/1, 22-193, 22-95- ఇంటి నెంబర్లలో సుమారు 919 ఓట్లు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓటర్ల పేర్లను వారు ఇక్కడ లేకపోయినా చేర్చారని వెల్లడించారు దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు దొంగ ఓట్లుగా గుర్తించిన ఓట్ల జాబితాను కమిషనర్ ముందు ఉంచారు దీనిపై కమీషనర్ సునిత స్పందిస్తూ ఈ వ్యవహారం పై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకుంటామని దొంగ ఓట్లను జాబితా నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు పురపాలిక అధికారులు సకాలంలో స్పందించకుంటే దీనిపై పోరాటం చేస్తామని నాయకుల హెచ్చరించారు గతంలో ఆర్డీవో అధికారికి ఇచ్చిన ఫిర్యాదు పత్రాన్ని కూడా మీడియాకు విడుదల చేశారు.

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను కలిసిన జాకారం ముదిరాజ్ సంఘం, మత్స్యకారుల సంఘం సభ్యులు



రంగారెడ్డి జిల్లా లోని షాద్నగర్ నియోజకవర్గం లో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ను చౌదరిగుడా మండలం జాకారం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం, మత్స్యకారుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో మత్స్యకారులకు జరిగిన ప్రయోజనాలను గుర్తు చేశారు రానున్న రోజుల్లో_సిఆర్ పాలన వస్తుందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు మత్స్య సహకార సంఘం సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు తాము ఎంచుకున్న రంగంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ తెలిపారు రాజకీయ రంగాలలో కూడా రానుంచి తమ ప్రాంత ప్రజలకు సేవలు అందించాలని కోరారు అంజయ్య యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉగ్గి మల్లేష్,ఉగ్గి రాజు, ఉగ్గి శివకుమార్, ఉగ్గి మైపాల్, ఉగ్గి మహేష్, ఉగ్గి లావణ్, ఉగ్గి నర్సిములు, ఉగ్గి గోపాల్, ఉగ్గి భీమయ్య , ఉగ్గి గోపాల్, ఉగ్గి వెంకటయ్య, ఉగ్గి గోపాల్, ఉగ్గి మల్లేష్, ఉగ్గి అంజయ్య, ఉగ్గి బాలకిష్టయ్య, ఉగ్గియాదయ్య,_. అంజయ్య,_. మాసయ్య, బంటు శేఖర్, గుండు మాసయ్య, గుండు అంజయ్య, గుండు రవి, సంగమేష్, గుండు బాలనర్సిము, గుండు నర్సిములు అదేవిధంగా బీఆర్ఎస్ యువ నేత వై. మురళి కృష్ణ యాదవ్ కూడ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పేట ప్రగతికి పునాది వేసిన బిజెపి

**బిజెపి పట్టణ అధ్యక్షుడు వినోద్**



**నారాయణపేట జనవరి 5: (స్కైన్యూస్)** నారాయణపేట పట్టణ ప్రగతికి 1987 లోనే అప్పటి మున్సిపాలిటీ తొలి మహిళా ,బిజెపి మొదటి చైర్మన్ లలితా నాగురావు పునాది వేశారని పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ అన్నారు.సోమవారం ఆయన పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శులు వడ్డే దత్తు,నక్క సత్యనారాయణతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ పట్టణానికి తొలి మహిళా బిజెపి చైర్మన్ గా లలిత నాగు రావు చేసిన అభివృద్ధి పనులు నేటికీ కనబడుతున్నాయి అని అన్నారు.ఆమె హయాంలో వీధి వీధికి అంతర్గత శాబాధ్ ఫ్లోరింగ్ రోడ్లు,మహిళకు కమ్యూనిటీ హాళ్లు,కుట్టు మిషన్ కేంద్రాలు,కమ్యూనిటీ మరుగు దొడ్లు,అప్పట్లోనే పట్టణంలో విధి విధికి బోర్లు వేసి రోజు రెండు పూటలా తాగు నీరు అందించారని అన్నారు.అలాగే ఆమె హయాం లోనే మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదించారు అని తెలిపారు.అనంతరం స్వర్గీయ మాజీ బిజెపి మున్సిపల్ చైర్మన్ గడ్డం సాయిబన్న హయాంలో మున్సిపల్ కాంప్లెక్స్ ను ప్రారంభించారని అలాగే సత్యసాయి నీటి పథకం ద్వారా తాగు నీరు అందించారని విది వీదిలో సి సి రోడ్లు వేయడం జరిగిందని వివరించారు.ఆయన తరువాత రాంచందర్ సాఖరే అభివృద్ధిని కొనసాగించారని అన్నారు.అలాగే బిజెపి పాలనలోనే బిజెపి ముందిపల్ పాలకవర్గం పట్టణంలో ప్రధాన రహదారి విస్తరణకు ప్రతిపాదించి తీర్మానించడం జరిగిందని అన్నారు.ఇలా పట్టణ అభివృద్ధి కృషి చేస్తు అధికారంలో లేని సమయంలో బిజెపి ఉద్యమాలు చేసి అనేక సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు.పట్టణంలో మరింత అభివృద్ధి కోసం పట్టణ ప్రజలు బిజెపికి అండగా నిలవాలని కోరారు.

# సామ్రాజ్యవాద విస్తరణలో భాగమే వెనిజులాపై దాడి.....

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా...**




**నాగర్ కర్నూల్ జనవరి 5( స్కై న్యూస్):**వెనిజులా దేశ సార్వభూమత్వాన్ని హరించే విధంగా, అలాగే అధ్యక్షుడు నికోలస్ మధురో, ఆయన కుటుంబ భద్రతకు ముప్పుగా మారిన అమెరికా సైనిక చర్యలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ తీవ్రంగా ఖండించారు సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం ఆపాలని కోరారు ట్రంపు ప్రధాన ఉద్దేశం వెనిజులాలో ఉన్న చమరు ఉత్పత్తులను స్వాధీనం చేసుకోవడమే గాని డ్రగ్స్ ఆరోపణలు నిజం కావు ఇలాంటి చర్యలు ప్రతి ఒక్కరు ఖండించాల్సిందేనని ఆయన అన్నారు కానీ కేంద్ర ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాకపోవడం గమనార్హం అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం దేశంలో కొనసాగిస్తున్నటువంటి ఆపరేషన్ కగార్ కూడా రాజ్యాంగానికి విరుద్ధమని మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించిన కూడా చర్చలు చేయకుండా మావోయిస్టులను చంపడం సరైన పద్ధతి కాదని దీని వెనుక అసలు కారణం చత్తీస్గడ్ రాష్ట్రంలోని అడవులలో చాలా విలువైన ఖనిజ సంపద ఉన్నందున ఆ ఖనిజ సంపదను మోడీ మిత్రులైనటువంటి ఆదాని అంబానీలకు కట్టబెట్టడమే కేంద్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం చత్తీస్గడ్ రాష్ట్రంలో 38 శాతం గిరిజనులు ఉండటం వారందరూ కూడా అడవులలోని జీవనం సాగిస్తున్నారు వారు ఈ ఖనిజ సంపదను కార్పొరేట్లకు ఇవ్వకుండా ఆ గిరిజనులకు మావోయిస్టుల మద్దతు ఉండడమే ఆపరేషన్ కగార్ కు కారణమని కావున మావోయిస్టులను అంతమొందిస్తే దేశ సంపదను ఆదాని అంబానీ మిత్రులకు పంచడం ఈజీ అవుతుందని ఆయన పేర్కొన్నారు. నంబాల కేశవరావు చంపిన తర్వాత చత్తీస్గడ్ అడవులలో ఖనిజాలను తోవ్వుకోవడానికి ఆదానికి 20 లక్షల ఎకరాలు అంబానికి 15 లక్షల ఎకరాలు ముట్ట చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపులో భాగంగా 18 న ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభకు జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ సమావేశానికి బొల్లెద్దుల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు ఆనంద్ జి, కే కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టీ నరసింహ, ఈర్ల చంద్రమౌళి, ఆర్ ఇందిరమ్మ, కౌన్సిల్ సభ్యులు తుమ్మల శివుడు, రవీందర్, బండి లక్ష్మపతి, శివశంకర్, మర్యాద వెంకటయ్య, కుతుబుద్దిన్, కిరణ్ కుమార్, పరశురాములు, గోపాల్ ,గడ్డం శ్రీను, మధు గౌడ్, ప్రేమ్ కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట జనవరి 5: (స్కైన్యూస్)** మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వల్ల గానీ, ఇతర ఏవిధమైన వేధింపుల వల్ల గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే భయపడకుండా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు నిరంతరం పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడవద్దని, గృహ హింసకు గురైన వారు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చట్టప్రకారం ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కళాశాలలు, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్లు, గ్రామాలు, కాలనీల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు గురైనప్పుడు, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల్లో వేధింపులకు గురైనప్పుడు, అలాగే బాలికలపై లైంగిక వేధింపులు జరిగినప్పుడు వెంటనే షీ టీమ్ పోలీసులను సంప్రదిస్తే సత్వర న్యాయం అందిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మహిళలు సోషల్ మీడియా అయిన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటివి వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే వేళ వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.నేరుగా ఫిర్యాదు చేయలేని వారు షీ టీమ్ ఫోన్ నెంబర్ 8712670398 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి, నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాల్లో ఏజెన్సీ ప్రాంత ఎస్సీల రిజర్వేషన్ పై ప్రస్తావించాలి

**లేనిపక్షంలో ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నాలు**

**షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్**



**కొత్తగూడెం జనవరి 5( స్కై న్యూస్):**పాలన సౌలభ్యం కోసం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కొత్తగూడెం అంబేద్కర్ భవనంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం పత్రిక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 2025 డిసెంబర్ లో జరిగిన స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వేషన్ తొలగించడమే కాకుండా జడ్పిటిసి,ఎంపీటీసీ,ఏజెన్సీ జిల్లాల్లో ఎమ్మెల్యే స్థానాలు లేకుండా చేసే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్మడి ఖమ్మం, వరంగల్ ,ఆదిలాబాద్,మహబూబ్నగర్ వరకు 18 నియోజకవర్గాల్లో ఎస్సీలకు అన్యాయం,అవమానం,అభివృద్ధి పై వివక్షత జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు శీతాకాల అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున ఎస్సీలకు జరుగుతున్న అన్యాయంపై నియోజకవర్గాల ఎమ్మెల్యేల తోపాటు,ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 18 మంది ఎస్సీ ఎమ్మెల్యేలు ఏజెన్సీ ప్రాంతలో హక్కులు కోల్పోయిన ఎస్సీల పక్షన అసెంబ్లీలో ప్రభుత్వం ముందు ప్రస్తావించాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటివరకు ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు జరుగుతున్న అన్యాయం పై అసెంబ్లీలో ప్రస్తావించిన కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనశీనేని సాంబశివరావు,ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు బొమ్మెర శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల సమస్యను పట్టించుకోని పక్షంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నాలు చేసే కార్యక్రమం పెడతామని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డా తరువాత ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ ఉద్యోగ,ఉపాధి,రాజకీయ రిజర్వేషన్ తో పాటు నివాసముంటున్న ఇంటిపై,సాగు భూములకు హక్కులు లేకుండా అంధకారంలోకి నెట్టివేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెపుతామని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత మంత్రులకు ఇప్పటివరకు ఈ విషయాన్ని ఎన్నో దపాలుగా ముందు ఉంచామని గుర్తు చేశారు.ఇంతకాలం ప్రభుత్వం స్పందిస్తాదని ఎదురు చూస్తున్నాం ఇకముందు జరగబోయే పోరాటంలో పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర నాయకులు సలిగంటి కొమరయ్య,జిల్లా అధ్యక్షులు శిలుముల గోపి కిరణ్, ఇంటికాపల్లి శంకర్,ఆర్ నరసయ్య,ఉండేటి దేవరాజు, తెలంగాణ ఉద్యమ నాయకులు మ్యాచెస్, రాజయ్య,కండె రాములు,చిరంజీవి, ఇనుముల సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం...

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 5 :-** షాద్ నగర్ పట్టణంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ అధ్యక్షతన బిజెపి పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథితులుగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, చెంది మహేందర్ రెడ్డి, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, మోహన్ సింగ్ తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అన్ని పార్టీల కన్న భిన్నమైనదని ప్రపంచం లోనే అతిపెద్ద పార్టీ బిజెపి అని అన్నారు మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రాయాస్ లక్ష్యం తో పనిచేస్తూ ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ అనేక సమస్యలకు పరిష్కారం చేసి చూపించారని అన్నారు ఆటవికముగా ఉన్న త్రిబుల్ తలాక్ ను రద్దు చేసి ముస్లిం మహిళలకు అండగా నిలిచారన్నారు కోట్లది ప్రజల ఆకాంక్ష అయోధ్యలో రామ మందిర నిర్మాణం ఎన్ ఆర్ సి లాంటి చట్టం చేసి దేశ భద్రతకు ఉన్న ముప్పును కాపాడారని అన్నారు ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టిన మోడీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుక వెళ్ళాలని అన్నారు అదేవిదంగా తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ళు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలని పూర్తిగా మోసం చేసిందని ఇటీవల అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజలను మోసం చేసిందని ఆ రెండు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని అన్నారు సంస్థా గతముగా బీజేపీ ని భలోపేతం చేసుకుంటూ రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు ఈ సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అందే బాబయ్య మాట్లాడుతూ దేశంలోని పేద ప్రజల అభివృద్ధి కోసం మోడీ ప్రవేశ పెట్టిన సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీస్కుళ్లాలని కాంగ్రెస్ పార్టీ మోసలని ప్రజల ముందు ఎండగట్టాలని అన్నారు మున్సిపాలిటీ ల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు అదేవిధంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ అనేక సంక్షమ పథకాలు తీసుకొచ్చారని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి ప్రజలను పూర్తిగా మోసం చేసిందని అన్నారు అందువల్ల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించుకోవలని అన్నారు ఈ కార్యక్రమంలో చెట్ల వెంకటేష్, ఋషికేష్, గజ్జల ప్రవీణ్, శ్రీనివాస్ చారి, ఇసునాతి శ్రీను, చామ మహేష్, జెనర్సింహా, గట్టొజీ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలు త్యాగాలతో నిండిన సిపిఐది వందేళ్ల చరిత్ర

**ఖమ్మం నగరంలో ఐదులక్షల గొంతుకలు రణన్నినాదం**

**18న ఖమ్మంలో చారిత్రాత్మక సభ**

**కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్ధేశం వందేళ్ల ముగింపు ఉత్సావాలు**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్_ సాబీర్ పాషా**

**మూడోరోజు లక్ష్మదేవిపల్లి మండలంలో ఉత్సాహంగా ప్రచారజాతా**



**లక్ష్మదేవిపల్లి జనవరి 5( స్కై న్యూస్):** జనవరి 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతాల ముగింపుసభ ఐదు లక్షల గొంతుకలు రణన్నినాదమని, భవిష్యత్తు ప్రజా పోరాటాలకు ఖమ్మం సభ ప్రేరణగా నిలవబోతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్_ సాబీర్ పాషా అన్నారు. ఖమ్మం వహిరంగ సభ విజయంతంకోసం సిపిఐ జిల్లా సమితి చేపట్టిన ప్రచారజా జాతా మూడోరోజైన సోమవారం లక్ష్మదేవిపల్లి మండలంలో జరిగింది. మండలంలోని అనిశెట్టిపల్లి, సీతారాంపురం గ్రామ సెంటర్లలో జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడారు. వందేళ్ల కమ్యూనిస్టు చరిత్రను కేవలం జ్ఞాపకంగా కాకుండా భవిష్యత్ పోరాటాలకు పునాది చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ శతాబ్ద కాల చరిత్ర ప్రజల కోసం చేసిన త్యాగాలు, పోరాటాలతో నిండి ఉందని ఆయన అన్నారు. కార్మికులు,



రైతులు, పేదల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న అసమానతలు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు. జనవరి 18న జరిగే బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రజలు దండుగా కదలిరావాలని ఆయన కోరారు. ఈ సభ కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక సభగా నిలవబోతోందని అన్నారు. ప్రచారజాతలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, చంద్రగిరి శ్రీనివాసరావు, ఫహీయం, దీటి లక్ష్మపతి, అజిత్, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, బిబి, సపావట్ రవి, జలీల్ పాషా, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మండల సర్పంచ్ ల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎర్రోళ్ల జగన్



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 5 :-** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల కేంద్రంలో సర్పంచ్ ల సర్వసభ్య సమావేశం జరిగింది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా వై ఎం తాండాకు చెందిన పాత్లావత్ గోవింద్ కార్యదర్శిగా మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు ఉప కార్యదర్శిగా కొడిచర్ల తండా సర్పంచ్ కొర్ర శాంతి కోశాధికారిగా సిద్దాపూర్ సర్పంచ్ విస్లావత్ బాసు ఎన్నికయ్యారు గౌరవ సభ్యులుగా ఎస్ బి పల్లి సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి ఇనుమునర్వ సర్పంచ్ లలితా గోపాల్, కొడిచర్ల సర్పంచ్ నరసమ్మ మల్లాపూర్ సర్పంచ్ నరసింహ రెడ్డి మల్లాపూర్ తాండ సర్పంచ్ మీనాక్ష దశరథ్ గూడూరు సర్పంచ్ దయానంద్ తీగాపూర్ సర్పంచ్ జయప్రద రెడ్డి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా కొత్తూరు మండల సర్పంచ్ ల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ మండల సర్పంచులకు అన్ని విషయాలలో అండగా ఉండి గ్రామాల ప్రగతికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మె సత్తయ్య ప్రవీణ్ రెడ్డి పాండు ఎర్రోళ్ల యాదయ్య విష్ణు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నంది అవార్డు అందుకున్న మాదా శ్రీరాములు...



**కొత్తగూడెం జనవరి 5 (స్కై న్యూస్ ):**స్వర్ణ అంది ఎక్సలెన్స్ అవార్డ్స్ విశ్వజనని స్వర్ణ నంది అవార్డు హైదరాబాద్ వారి సన్మాన కార్యక్రమంలో కొత్తగూడెం నివాసి మాజీ కౌన్సిలర్ నంది అవార్డు గ్రహీత మాధ శ్రీరాములు సోషల్ ఆర్గనైజేషన్ సర్వీస్ చేసినందున స్వర్ణ నంది అవార్డును ప్రధానం చేసినారు. స్వర్ణ నంది అవార్డు ఫౌండర్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం ఆలపాటి రామారావు అనుముల లక్ష్మణరావు ఏసి ఫంక్షన్ హాల్ నందు గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక హనుమాన్ పేట్ విజయవాడ నందు స్వర్ణ నంది అవార్డు అందుకున్న మాధ శ్రీరాములు. ఈ కార్యక్రమంలో హై కోర్ట్ అడ్వకేట్_ ఎల్ యన్ ప్రసాద్ సినీ యాక్టర్ బాలాజీ శ్రీశ్రీశ్రీ త్రిదండి భక్తి సుందర్ మంగల్ మహారాజ స్వామీజీ గౌడియామటం మంగళగిరి వారు పాల్గొన్నారు

## కొత్తగూడెం ఏరియాను సందర్శించిన రాష్ట్ర స్థాయి నిపుణుల అప్రైజల్ కమిటీ సభ్యులు

**సింగరేణి జనవరి 5 (స్కై న్యూస్ ):**సోమవారంన కొత్తగూడెం ఏరియా నందు రాష్ట్ర స్థాయి నిపుణుల అప్రైజల్ కమిటీ సభ్యులు డాక్టర్ . ఎ. వెంకట రాజశేఖర్, డాక్టర్ . సరిత సజ్జ, దినేష్ కుమార్ భరద్రాజ్ అండర్గ్రౌండ్ (యూజీ ) బొగ్గు గనికి మంజూరైన పర్యావరణ అనుమతుల (ఈసీ కండీషన్స్ ) అమలును పరిశీలించుటకు కమిటీ సందర్శనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఎస్ఈఎసి బృందం వారికీ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం వారు పద్మావతి ఖని మేనేజర్ కార్యాలయంలో బొగ్గు ఉత్పత్తి రవాణాకు సంబంధించిన మ్యాప్లను పరిశీలించారు, పద్మావతి ఖని మేనేజర్ బొగ్గు ఉత్పత్తి రవాణాను వివరాలను వివరించడం జరిగింది. అనంతరం వారు అండర్ గ్రౌండ్ నందు బొగ్గు ఉత్పత్తి చేయు పని ప్రదేశాలను సందర్శించడం జరిగింది ఆ తర్వాత పద్మావతి ఖని నందు ప్లాంటేషన్



కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజుతో పాటు జనరల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్),బి. సైదులు, రాష్ట్ర స్థాయి నిపుణుల అప్రైజల్ కమిటీ సభ్యులు డాక్టర్ . ఎ. వెంకట రాజశేఖర్,డాక్టర్ . సరిత సజ్జ, దినేష్ కుమార్



భరద్రాజ్ లు ఎస్ఓటు జిఎం జీ.వి. కోటిరెడ్డి, సిహెచ్. అజాయే, పీసీబీ (స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు), పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, మేనేజర్డాక్టర్ ఎం.వి.ఎన్ శ్యామ్ ప్రసాద్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణికి 22 ఫిర్యాదులు**

**నారాయణపేట జనవరి 5: (స్కైన్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను అధికారులకు సూచిం చారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదు లు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యా దులను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమ స్యలను సత్వరమే పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## సరిపడ యూరియా అందుబాటులో ఉంది..

**షాద్ నగర్ ఏడిఏ రమాదేవి**





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 5 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని షాద్ గర్ సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో ఏ డి ఏ రమాదేవి, ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో డీలర్లకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రైతులు అధైర్య చెందవద్దు యాసంగికి సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు నిబంధనలు అతిక్రమిస్తే వ్యాపారులపై చర్యలు తప్పవు షాద్ నగర్ ఏ డి ఏ రమాదేవి రైతుల అవసరం మేరకు యూరియా అందించాలని షాద్ నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి సూచించారు రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ జిరాక్సను తీసుకొని యూరియాను నిబంధనల మేరకు విక్రయించాలని సూచించారు ఇప్పటివరకు యాసంగిలో ఫరూఖ్ నగర్ మండలంలో 200 మెట్రిక్ టన్నుల (4450 బ్యాగులు) యూరియా సరఫరా అయింది అని అదే విధంగా ఈ సీజన్ గాను ఇంకా 1800 మెట్రిక్ టన్నులు (40000 బ్యాగుల) యూరియా రానుందని తెలిపారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

**పొట్టకూటి కోసం వెళ్లిన వారికి చేదు అనుభవం**



**అశ్వరావుపేట జనవరి 5( స్కై న్యూస్ ):**పొట్ట కుట్టి కోసం వలస వెళ్లిన ఆ కుటుంబానికి చేదు అనుభవం ఎదురయింది. ఉన్న ఊరిలో ఉపాధి అవకాశాలు దొరక ఇల్లు కట్టడమే కష్టంగా మారిన ఆ కుటుంబం పని వెతుక్కుని వేరే ప్రాంతానికి వెళ్తే అక్కడ అనుకోని సంఘటన జరిగి ఇప్పుడు నాన్న ఇబ్బందులు పడుతున్నారు. పూట గడవడమే కష్టంగా మారిన ఆ కుటుంబం పై తమ కుమార్తె ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు లేక సతమతమవుతున్నారు దాతలు ఎవరైనా ముందుకొచ్చి సాయం చేస్తారేమో అనుకొని ఎదురుచూస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ,మండలం,నందిపాడు గ్రామం ఉపాధి పనుల కోసం దేరంగుల ప్రసాద్ తన కుటుంబంతో కలిసి చీపురుగూడెంకు వ్యవసాయ పనుల నిమిత్తం శుక్రవారం సాయంత్రం వెళ్లారు. తమ ఐదేళ్ల పాప జాను పొరపాటున వేడివేడి నీళ్లలో పడటంతో శరీరంపై బాగా గాయాలయ్యాయి. వెంటనే పాపను కొత్తగూడెంలో చేర్పించగా అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు పంపించారు. ఇల్లు గడవక నానా యాతన పడుతున్న ఆ కుటుంబంపై మోయరాన్ని భారం పడింది. తమ పాప చికిత్స కోసం దాతలు దయార్థ హృదయం కలవరు ఆపదలో ఆదుకునే పెద్ద మనసు కలిగిన వారు ఎవరైనా తమకు సాయం చేయకపోతారా అంటూ నిరీక్షస్తున్నారు. దాతలు ఎవరైనా ఉంటే గొంది అలివేణి -9398227663 నంబర్ కు ఆర్థిక సాయం పంపించాలని వేడుకుంటున్న బాధితులు.

## పద్మారం శివారులో నెలకొల్పుతున్న క్రషర్ మిషన్ అడ్డుకొని తీరుతాం







**సర్పంచ్ మోనాచారి**

రంగారెడ్డి జిల్లా కొందుర్గు చౌదరిగుడా ఉమ్మడి మండలం లో పద్మారం శివారులో నెలకొల్పుతున్న క్రషర్ మిషన్ అడ్డుకొని తీరుతామని పద్మారం సర్పంచ్ మోనాచారి హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మీడియాకు ఓ ప్రకటన విడుదల చేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అధికారులు కాపాడాలి ప్రైవేటు వ్యక్తులకు భూములు కట్ట పెట్టి ఏదేచ్ఛగా వ్యాపారాలు చేసుకోమని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు ఈ మిషనరీ వలన వందల ఎకరాల భూములు పాడవుతున్నాయి భూమిలో పరస్కుపోయిన రాయిని వెలికితీయడం కోసము ఇక్కడ ఏర్పాటు చేయడం మంచి పద్ధతి కాదు 20 నుండి 30 ఫీట్ల లోతుకు మిషనరీల ద్వారా రాయిని తీసి అమ్ముకొని వ్యాపారాలు చేస్తామంటే ఊరుకునేది లేదు క్రషర్ మిషన్ ఇక్కడ ఏర్పడితే రైతులు రాబోయే తరాల్లో నీటి వసతి లేక ఇబ్బంది పాలవుతారు పూర్తిగా భూగర్భ జలాలు అడుగంటుకపోయి మూగజీవులకు నీళ్లు దొరకని పరిస్థితి ఎదురవుతుంది దయచేసి ఇక్కడి నుంచి క్రషర్ మిషన్ తొలగించాలని సర్పంచ్ పేర్కొంటున్నారు ఉమ్మడి



మండలంలో తుంపల్లి శివారులోనెలకొల్పిన నెలకొల్పిన క్రషర్ మిషన్ బాగోతం చూస్తూనే ఉన్నాం దాదాపుగా 80 నుండి 90 మీటర్ల లోతుకు మిషనరీలను రాయి వెలికి తీసి కంకర, డస్ట్ రూపంలో వ్యాపారం జరుగుతుంది అక్కడ నీటి వసతి లేక, పేల్చిన శబ్దాలకు మూగజీవాలు ఎంత ఇబ్బంది ఎదుర్కొంటున్నాయో చూస్తే అర్థమవుతుంది ఇలాంటి కంపెనీల వల్ల భారీ శబ్దాలతో ప్రజలకు హాని కలిగిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## మునిసిపల్ ఎన్నికలలో సిపిఎం విజయానికి కృషి చేయాలి

**జిల్లా నాయకులు**

**మాజీ ఎంపీటీసీ ఏటిగడ్డ యాదయ్య**

**నాగర్ కర్నూల్ జనవరి 5( స్కై న్యూస్)** త్వరలో జరగబోయే మునిసిపాలిటీ ఎన్నికలలో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో సిపిఎం పార్టీ ఐదు స్థానాలలో పోటీ చేస్తుందని అభ్యర్థులను గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ ఏటిగడ్డ యాదయ్య కోరారు సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ పేదలందరికీ ఇళ్లస్థలాలు ఇండ్ల మంజూరులో క్రియాశీలక




పాత్ర పోషించిన సంగతి గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా పాలకులపై సమరశీల పోరాటాలు నిర్వహించే సిపిఎం అభ్యర్థుల విజయంతోనే పేదల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు బీసీ కాలనీలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కై పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టి పాలకుల మెడలు ఉంచి కొన్ని సమస్యలు పరిష్కరించడం జరిగిందని త్వరలోనే మరిన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సిపిఎం అభ్యర్థుల విజయంతోనే పట్టణ ప్రజల సమస్యలు పరిష్కారంతోపాటు అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ కందికొండ గీత జిల్లా నాయకులు రామయ్య శ్రీకాంత్ రాఘవేందర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

వార్తాతరంగాలు
మంగళవారం 06 జనవరి 2026

# నారాయణపేట జిల్లాలో 30 వేల యూరియా బస్తాల నిల్వ

**జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్**

**నారాయణపేట జనవరి 5: (స్కైన్యూస్)** నారాయణపేట జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన యూరియా బస్తాల నిల్వ ఉందని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ తెలిపారు.మండలం వారీగా జిల్లాలో ఉన్న యూరీ యా నిల్వలుదామరగిద్ద మండలంలో 1199 బస్తాలు,ధన్వాడ మండలంలో 1582 బస్తాలు,కోస్గి మండలంలో 2731బస్తాలు,కృష్ణ మండలంలో 1714బస్తాలు,మద్దూరు మండలంలో 178 0 బస్తాలు,మాగనూర్ మండలంలో 4149బస్తాలు,మక్తల్ మండలంలో బస్తాలు మరికల్ మండలంలో 2219బస్తాలు,నారాయణపేట మండలంలో 3376 బ స్తాలు,నర్వా మండలంలో 2691బస్తాలు,ఉట్కూర్ మండలంలో 1089బస్తాలు మొత్తం 29943 యూరియా బస్తాలు నిల్వ ఉన్నాయని తెలిపారు.అలాగేమార్క్ఫెడ్ లో మరో 38045 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయనీ తెలిపారు.వచ్చే మూడు నెలలకు జిల్లాకు అవ సరమైన యూరియా కొరకు పై అధికారులకు నివేదిక పంపడమైనది ప్రతి వారం జిల్లాకు అవసరమైన మేర యూరియా కేటాయించ బడుతుందన్నారు. మండలాల్లో వేసిన పంటల ఆధారంగా యూరియా పంపి ణీ చేయడం జరుగుతుం దన్నారు.రైతులు యూరియా గురించి ఆందోళన చెందకుం డా, వారి అవసరం మేరకు యూరియా కొనుగోలు చేయాలనీ అధికారులకు సూచించారు. డీలర్లు అధికా రుల ఆదేశాలు పాటిస్తూ రైతులకు యూరియా పంపిణీ చేయాలని,అధికారులు సరైన ప్రణాళికలు వేస్తూ అర్హులైన రైతులకు సరిపడా యూరి యా అందేలా చర్యలు తీసు కోవాలనీ సూచించారు.

## 10న బిసి,ఎస్,సి, ఎస్.టి ప్రజా ప్రతినిధులకు సన్మానం



**నాగర్ కర్నూల్ జనవరి 5( స్కై న్యూస్):**ఇటీవల జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలలో బిజినపల్లి మండలంలో గెలుపొందిన బి.సి,ఎస్.సి,ఎస్.టి, ప్రజా ప్రతినిధులు సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులకు బిసి సంఘం ఆధ్వర్యంలో ఈనెల10న శనివారం నాడు ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని ఏం.జె.ఆర్ పంక్షన్ హాల్ లో ఆత్మీయ అభినందన సన్మాన సభ నిర్వహించడం జరుగుతుందని బిసి సంఘం అధ్యకులు వేముల సత్యశిల సాగర్, మండల గౌరవ అధ్యక్షులు డి.వెంకటస్వామి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా టి. చిరంజీవులు,డాక్టర్ విశారదన్ మహారాజ్ ,చెన్న శ్రీకాంత్, డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ కలిసి ఆత్మీయ అభినందన సన్మాన సభకు ఆహ్వాంచడం జరిగినది అన్నారు.ఈ యొక్క కార్యక్రమం లో పెబ్బేటి నిరంజన్ ముదిరాజ్, సుబ్బయ్య,సాయి మహారాజ్, రాజేందర్ గౌడ్, శివ,ఆంజనేయులు, సంతోష్ సాగర్,రామన్ గౌడ్ లు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ హాకా రైతు సేవ కేంద్రం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్




**చిన్న చిన్న కుంట జనవరి 5 (స్కై న్యూస్):** చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామంలో హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ (హాకా,) రైతు సేవ కేంద్రం ప్రారంభోత్సవం లో పాల్గొని, యూరియా యాప్ ఎలా ఉంది ఇబ్బంది ఏం లేదు కదా అని రైతులను అడగగా,ఎలాంటి ఇబ్బంది లేదు, లైన్ లో నిలబడే అవసరం లేకుండా బుక్ చేసుకున్న మరుసటి రోజే యూరియా అందిస్తున్నారు సార్ అని అనందం వ్యక్తం చేసిన రైతన్నలులి

## నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కాలెండర్ ఆవిష్కరణ...




**నారాయణపేట జనవరి 5: (స్కైన్యూస్)**తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ను నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. సంపత్ కుమార్ సింగ్, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్, సోమ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చి పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న నర్సింగ్ సిబ్బంది అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మంచి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ బాలాజీ, డా. రాఘవేందర్, మెడిసిన్ హెచ్ ఓ డి నజ్మ, పాథలజీ ఎచ్ ఓ డి సుందరీ దేవీ, నర్సింగ్ సూపరినింటెండేట్ కల్పన, యూనియన్ ప్రెసిడెంట్ కవిత, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి షబ్బీర్, జనరల్ సెక్రటరీ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ హనుమంతు, విజయ్ కుమార్, ఈసీ మెంబర్స్ అనసూయమ్మ, నారాయణమ్మ, అచ్యుత్ రెడ్డి, పల్లవి, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ముస్తఫా, దీక్షత్ , ఆంజనేయులు, వినోద్, పర్వీన్ ,జమున తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడిన వయకుడు తీవ్రగాయాల పాలై చికిత్స పొందుతూ మృతి



తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన మహేష్ ఓ కాంట్రాక్టర్ దగ్గర విద్యుత్ పనులు చేస్తున్నాడు సోమవారం ఉదయం వికారాబాద్ నుంచి తాండూరు వైపు రైల్లో వస్తున్నాడు ధారూరు సమీపంలోకి రాగానే మహేష్ రైల్లో నుంచి అదుపుతప్పి కింద పడిపోయాడు రైలు చక్రాలు రెండు కాళ్లపై నుంచి వెళ్లడంతో నుజ్జు నుజ్జు అఅయి తీవ్ర గాయాలయ్యాయి గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం మహేష్ ను ఆసుపత్రికి తరలించారు ప్రమాదంలో గాయపడిన మహేష్ రెండు కాళ్ళను తొలగించారు పరిస్థితి విషమంగా మారడంతో మహేష్ ను హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు పరిశీలించిన వైద్యులు మహేష్ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు మహేష్ మృతితో అంతారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# " వెడేక్కిన నీళ్ల రాజకీయం

తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు తీవ్ర చలి గాలులు వీస్తు ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కు పడిపోతుంటే మరోవైపు నీళ్ల రాజకీయాలు మాత్రం గరం గరంగా మారాయి. అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రతి పక్షపార్టీ సెషన్ లో పాల్గొనకుండ బైకాట్ చేయడమే చర్చకు దారీతీసింది. చేసిన పాపం గోసిల పెట్టుకొని కాశీకి పోయిన చందంగా తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపక్షపార్టీ మాట్లాడుతున్న తీరు కనిపిస్తుంది. గత దశాబ్దకాలం తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ పార్టీ తమ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు ఎక్కడ అసెంబ్లీలో బయటపడతాయనో స్పికర్ మైక్ ఇవ్వడంలేదనే సాకుతో అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తున్నామని చెప్పడం చూస్తుంటే "ఆడరాక పాత గజ్జెలు అన్న సామెత గుర్తొస్తుంది.కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటినుండి టిఆర్ఎస్ పార్టీ విషం చిమ్ముతుంది. ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు చేస్తుంది. అధికారం కోల్పోయి ప్రజలు చీకొట్టిన ఇంకా ఆ నాయకుల అహంకారం మాత్రం తగ్గలేదు. అసెంబ్లీ శీతాకాల సమావేశాల ప్రారంభం రోజున ప్రతిపక్ష పార్టీ నేత సిఆర్ ను అధికారపక్ష నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి నమస్కారం పెట్టి పలకరిస్తే ఆ సమయంలో హాల్లో ఉన్న వారందరూ లేచి నిలబడితే కేటీఆర్ లాంటి వాళ్లు కనీసం లేవకుండా సభా నాయకునికి గౌరవం ఇవ్వకపోవడం చూస్తుంటే వారి అహంకారానికి నిదర్శనం.ఇదిలా ఉంటే అధికారం కోల్పోయిన రెండు సంవత్సరాల తర్వాత ప్రతిపక్ష నేత సిఆర్ తాను పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని విమర్శలు చేయడం విడ్డూరం. ఇదే విషయం మాట్లాడుతూ "తోలు తీస్తంఅంటూ మాట్లాడారు. కృష్ణా గోదావరి జలాలపై బయట ఎందుకు అసెంబ్లీలో చర్చిద్దామని ఆహ్వానించారు. ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి రాకుండా ప్రజా సమస్యలు లేవనెత్తకుండా, పాలిస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేసే అర్హత ఎక్కడిది?హరీష్ రావు శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఉన్నకాలంలో ఆనాడు ప్రతిపక్షన్ని ఎలా చూసారన్నది ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.ప్రతిపక్షనేత విమర్శలపై అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సైతం విమర్శలను ఘాటుగా తిప్పికొట్టారు. అదేవిధంగా బిజెపి నాయకులతో పాటు పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డి.కే.అరుణ కూడ స్పందించారు. బీఆర్ ఎస్ పై విమర్శలు గుప్పించారు.తెలంగాణలో ప్రస్తుతం విమర్శలు, ప్రతి విమర్శలు జరుగుతున్న నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు 2025 డిసెంబర్ 29 నుండి ప్రారంభమయ్యాయి.మొదటిరోజు సంతాప తీర్మానంతో సభ వాయిదా పడి జనవరి రెండున తిరిగి సమావేశాలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాభవన్ లో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై పూర్తిగా వాస్తవాలు వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో లెక్కలతో సహా కాగితాలలో చూపించి టిఆర్ఎస్ పార్టీ చేసిన ద్రోహాన్ని ఎండగట్టారు.దీంతో తమ బండారం పూర్తిగా కాంగ్రెస్ బయట వేసిందని గమనించిన బిఆర్ఎస్ అసెంబ్లీలో మొత్తం బండారం బయట పడుతుందని టిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ స్పీకర్ మైక్ ఇవ్వడం లేదని, ప్రతిపక్షల గొంతు నొక్కుతున్నాడని ఆరోపిస్తూ మరోవైపు మండలి లో యూరియా పై మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదని బైకాట్ చేస్తున్నామని తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం పడుతున్న పాట్లు ప్రజలందరూ గమనిస్తున్నారు.ఇది చాలదంటూ మళ్లీ ఏదో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఒరగబెట్టామని ఈనెల 3న టిఆర్ఎస్ భవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు సిద్ధం కావడం సిగ్గుచేటు.ప్రతిపక్షనేతనే అసెంబ్లీకొచ్చి సంతకం పెట్టి వెళ్ళిపోతున్నాడే తప్ప సమస్యల కోసం మాట్లాడకుండా. పార్టీ తరపున ఇటీవల అసెంబ్లీ , మండలిలో ఫ్లోర్ లీడర్లను నియమించడంతో ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రారా? అనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది.సిఆర్ పార్టీ ఫ్లోర్ లీడర్లను నియమించిన విషయంపై తన సొంత కూతురు కవిత స్పందించారు. తప్పులు చేసిన హరీష్ రావు అసెంబ్లీలో ఏం మాట్లాడతారని సెటైర్లువేశారు.ప్యాకేజీలు అమ్ముకున్న ట్రబుల్, బబుల్ షూటర్ ఏం చెబుతారు? మోసం చేసే వ్యక్తికి ఫ్లోర్ లీడర్ పదవి ఇస్తే ఎలా? టిఆర్ఎస్ ప్రత్యామ్నాయంగా జాగృతి నిలుస్తుందని మరోవైపు బబుల్ షూటర్ పై విమర్శలు గుప్పించారు., పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై సిట్ విచారణ జరిపితే అన్ని విషయాలు చెప్తానని మాట్లాడడం చర్చనీయాంశం.ఒకవైపు టిఆర్ఎస్ కుటుంబంలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.తెలంగాణలో దశాబ్ద కాలంగా వెనుకకు నెట్టివేయబడిన పాలమూరు జిల్లా పట్ల గత పాలకుల నిర్లక్ష్యం కళ్ళకు కట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. కృష్ణాజలాలతోపాటు పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు దశాబ్దకాలంలో కేవలం తాగునీటి ప్రాజెక్టు పేరుతో అసంపూర్తి రిజర్వాయర్ల నిర్మాణాలే చేశారు తప్ప చుక్కనీరు ఇవ్వలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ముందర పెట్టుకొని రాజకీయాలు చేయడం చూస్తుంటే విచిత్రంగా ఉంది.పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రాజకీయాలు చేయడం మానుకొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు పాలమూరు జిల్లాకు నీళ్లు ఇవ్వాలి ఇంకా ఎంతకాలం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లతో కాలయాపన చేస్తారు? టిఆర్ఎస్ పార్టీ మాటలు చెప్పి మసిపూసి మారెడుకాయ చేయడంలో దిట్ట అన్న సంగతి జగమంత తెలిసిందే.ఉర్దూలో "సౌభక్నా ఏక్ లిఖ్ నాc అన్న సామెత గుర్తు చేస్తుంది. వంద మాటలు మాట్లాడే కంటే అక్షరాలు రాసింది కాగితాలలో కనిపిస్తుంది. అది మర్చిపోయి ఇంకా ఎంతకాలం మాటలు చెప్పి కాలం గడుపుతారు. అసెంబ్లీలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిపక్ష పార్టీ నిర్మాణాత్మకపాత్ర పోషించాల్సి వుండగా బాయ్ కాట్ చేయడం అంటే తెలంగాణ ప్రజలను అవమానించినట్లే .

**ముచ్చర్ల దినకర్ రచయిత**
**9440704635**

# మరో కొత్త జిల్లా కేంద్రం ఏర్పాటుకు రేవంత్ రెడ్డి పరిశీలన

**ఇప్పటికే హద్దులు మారుస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు**
**ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా కొత్త జిల్లా కేంద్రం**






**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 5 :-**మేజర్ గ్రామపంచాయతీగా పురపాలిక గా ఒక్కో మెట్టు ఎదుగుతూ వచ్చిన షాద్ నగర్ జిల్లా కేంద్రంగా మారనుందా ఫ్యూచర్ సిటీలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న జిల్లాలో ముఖ్య పట్టణంగా ఎదగబోతుందా ఈ ప్రాంతాన్ని డిసిపి పరిధిలోకి చేర్చింది ఇందుకేనా అంటే అవుననే అనిపిస్తుంది ఇందుకు తగ్గ ప్రయత్నాలు ఇప్పటికే అధికారులు పూర్తి చేసి ఫైల్ ను సీఎం రేవంత్ రెడ్డి టేబుల్ మీద వచ్చినట్లు తెలుస్తుంది. పాలనలో తనదైన ముద్ర వేసేలా రంగారెడ్డి జిల్లాలో రెండు భాగాలు చేసి ఓ పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిసింది. అయితే అది ఫ్యూచర్ సిటీ పరిధిలో అంతర్భాగమైన షాద్ నగర్ కేంద్రం కావచ్చును అనే ప్రచారం కూడా జరుగుతుంది. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో మొత్తం నియోజకవర్గాల విస్తరణ అదే విధంగా జిల్లా విస్తరణ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరగబోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన సీఎం రేవంత్ రెడ్డి తన ప్రాంత అభివృద్ధి కోసం ఈ కీలక నిర్ణయం తీసుకోవచ్చని చెబుతున్నారు. ఫ్యూచర్ సిటీలో ఎక్కువ అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా షాద్ నగర్ కు పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. సహజ వనరులు ఇతర వనరులు ఇక్కడ పుష్కలంగా ఉన్నాయి. శంషాబాద్ హైదరాబాద్ కు కూత పెట్టు దూరంలో ఉండడంతో అక్కడ జిల్లా కేంద్రం కావలసిన పరిస్థితులు లేవు. ఇక జిల్లా ఏర్పాటు చేస్తే హైదరాబాద్ స్టేట్ తొలి ముఖ్యమంత్రిగా పేరు ప్రఖ్యాతులు గడించిన స్వర్గీయ బూర్గుల రామకృష్ణారావు షాద్ నగర్ నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే కావడం విశేషం. ఆయన తర్వాతి తరంలోనే ఉమ్మడి జిల్లాలో రాజకీయంగా సూదిని జైపాల్ రెడ్డి వచ్చారు. ఈ లెక్కన చూసిన ఎక్కువ అవకాశాలు బూర్ల రామకృష్ణారావు పేరిట జిల్లాలు ఏర్పాటుచేసి ఈ ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి ఒక్కసారి వివరాల్లోకి వెళితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫీచర్ సిటీ నిర్మాణంలో భాగంగా హైదరాబాద్ నగరంలో కొత్త జిల్లా ను ఏర్పాటు చేయాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన. ఫ్యూచర్ సిటీని కలుపుకొని షాద్ నగర్, ఆమనగల్, మహేశ్వరం, మాడుగుల లాంటి మండలాలను కలిపి ఒక జిల్లా ఏర్పాటు చేయాలని ఆలోచన. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులు జిల్లాలకు హద్దులు మారుస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి అసెంబ్లీ శీతాకాల సమావేశంలో భాగంగా దీనిని ప్రకటించే అవకాశం ఉంది. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా మార్చేందుకు అవకాశం కనిపిస్తుంది. ఈ హద్దులు శంషాబాద్, రాజేంద్రనగర్ వరకు విస్తరించే అవకాశం కనిపిస్తుంది పాలనపరమైన సౌలభ్యాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది కొత్తగా ఏర్పడబోయే జిల్లాకు ఎవరి పేరు పెట్టాలన్న దానిపై సమాలోచనలు నడుస్తున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి, షాద్ నగర్ ప్రాంతవాసి బూర్గుల రామకృష్ణారావు, లేదా మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి పేర్లలో ఏదో ఒక పేరును ఈ జిల్లాకు పెట్టే అవకాశం కనిపిస్తుంది. స్వతంత్ర సమరయోధులుగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, తెలుగు రాష్ట్ర అవతరణ కోసం తన పదవిని త్యాగం చేసిన ముఖ్యమంత్రిగా ఎంతో గుర్తింపు ఉన్న బూర్గుల రామకృష్ణారావు పేరు పెట్టాలని ఆలోచన ఉంది. ఎందుకంటే షాద్ నగర్ ప్రాంతానికి చెందిన మహా నాయకుడు కాబట్టి ఈ మేరకు నిర్ణయం తీసుకోవాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా రేవంత్ రెడ్డికి స్వయంగా మామగారు అయిన జైపాల్ రెడ్డి కూడా రాజకీయాల్లో ఎంతో గొప్ప పేరు ప్రతిష్టలు సాధించారు. కాంగ్రెస్ రాజకీయాల్లో అత్యంత కీలకపాత్ర పోషించారు. కాబట్టి ఆయన పేరు కూడా పెట్టే ఆలోచన ఉంది. పేరు ఏదైనా షాద్ నగర్ జిల్లా కేంద్రంగా ఉండాలని ఆలోచన ఎక్కువగా ఉంది. ఎందుకంటే రాజధానికి దగ్గరగా, ఫ్యూచర్ సిటీకి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి పారిశ్రామిక ప్రాంతంగా, వ్యాపార కేంద్రంగా షాద్ నగర్ ఎంతో అభివృద్ధి చెందింది. పైగా 44వ నెంబర్ జాతీయ రహదారిపై ఉంది. స్థిరాస్తి వ్యాపారాలకు అనుకూల వాతావరణం ఇక్కడ నెలకొని ఉంది. ఈ కారణంగా నూటికి నూరుపాళ్ళు షాద్ నగర్ జిల్లా కేంద్రంగా మారడానికి అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టేషనరీ పంపిణీ



**దేవరకద్ర అమరచింత జనవరి 5 (స్కై న్యూస్):** అమరచింత పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్ ఛ్లాట్లు అందజేస్తూ వారికి కావాల్సిన నోట్ పుస్తకాలు ఎగ్జామ్ ప్యాడ్స్ పలకలు కంపాస్ బాక్సును స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు క్రీడలను నిర్వహిస్తూ క్రీడల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ విద్యార్థులకు వారికి కావాల్సిన సామాగ్రిని అందజేయడం జరుగుతుంది. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే విధంగా పాఠాలను నేర్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యతోనే ప్రపంచాన్ని జయించవచ్చు అని విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని, క్రమశిక్షణగా ప్రతి ఒక్కరు మంచిగా విద్యాబుద్ధులు నేర్చుకొని ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని మీ తల్లిదండ్రులు కంటున్న కలలు సహకారం చేయాలని మీరు డాక్టర్లుగా ఇంజనీర్లుగా సైంటిస్టులుగా ఎదిగి దేశంకు సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయురాలు జోష్ణ సి ఆర్ పి స్వామి గోపాల్ కురుమన్న మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి...

**సన్నిధానం అభివృద్ధకి రూ. 51వేలు విరాళం అందజేత**



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరేళ్ల వార్డులో జరిగిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి హాజరై సన్నిధానం అభివృద్ధకి రూ. 51వేలు విరాళం అందజేశారు కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, నాయకులు ఊరెళ్ళ వార్డు ప్రజలు, ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బ్యాగరి వెంకటేష్, కార్యక్రమంలో నాయకులు నరేందర్ గౌడ్, పొట్ట దయాకర్, సిద్ది బాలు, సిద్ది రాజు చిగురి ప్రవీణ్ నాని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలు అతిగా ఫోన్ చూస్తున్నారా?

పిల్లల్లో అధిక మొబైల్ వాడకం వ్యసనంగా మారి, వారి శారీరక, మానసిక ఆరోగ్యం, చదువులు, దినచర్యలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. 'టెక్స్ట్ నెక్', కళ్ల అలసట, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుత కాలంలో చాలా మంది ఫోన్ చేతికి ఆరో వేలిగా మారిపోయింది. పెద్దలతో పాటు చిన్న పిల్లలు కూడా ఫోన్‌ను విపరీతంగా వాడుతున్నారు. ఈ అతి వాడకం పెద్దల కంటే పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శారీరకంగా మానసికంగా వారిని ఇబ్బందికి గురి చేస్తుంది. మీ పిల్లలు కూడా అతిగా ఫోన్ చూస్తుంటే వారిని వెంటనే ఆ అలవాటు నుంచి దూరం చేయడం ఎలాగో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. పిల్లలో ఫోన్ చూసే అలవాటు క్రమంగా ఒక వ్యసనంగా మారుతుంది. పిల్లల దినచర్య, చదువు, ఆటలు, సామాజిక కార్యకలాపాలపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. మొబైల్ ఫోన్‌లను అధికంగా ఉపయోగించడం వల్ల పిల్లల శ్రద్ధ, నిద్ర, మానసిక ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. అటువంటి పరిస్థితిలో ఈ అలవాటును ఎలా నియంత్రించాలో, పిల్లలను సమతుల్య, ఆరోగ్యకరమైన దినచర్య వైపు ఎలా ప్రేరేపించాలో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మొబైల్ ఫోన్‌లను అధికంగా వాడటం వల్ల శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మొబైల్ స్క్రీన్‌పై నిరంతరం వేలాడుతూ ఉండటం వల్ల 'టెక్స్ట్ నెక్' వంటి సమస్యలు వస్తాయి, ఇది మెడ, భుజాలు, వెన్నెముకపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. మొబైల్ ఫోన్‌ల నుండి వెలువడే నీలి కాంతి కళ్ళను అలసటకు గురి చేస్తుంది, వాటిని పొడిగా చేస్తుంది, దృష్టిని బలహీనపరుస్తుంది. రాత్రి ఆలస్యంగా మొబైల్ ఫోన్‌లను వాడటం వల్ల నిద్రలేమి, అలసట మరియు చిరాకు పెరిగే నిద్ర హార్మోన్ 'మెలటోనిన్' ఉత్పత్తి తగ్గుతుంది. గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం వల్ల శారీరక శ్రమ తగ్గుతుంది, ఇది ఊబకాయం మధుమేహం వంటి జీవనశైలి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. మొబైల్ వ్యసనాన్ని అధిగమించాలంటే తల్లిదండ్రులు ముందుగా తమ పిల్లలతో మాట్లాడటం ఉత్తమ మార్గం అని నిపుణులు అంటున్నారు. మొబైల్ ఫోన్‌లను అధికంగా వాడటం వల్ల వారి ఆరోగ్యం, చదువులు, మానసిక అభివృద్ధిపై చెడు ప్రభావం చూపుతుందని పిల్లలకు వివరించడం అవసరం. సమయ పరిమితులను నిర్ణయించడం, మొబైల్ ఫోన్‌ల కోసం ప్రత్యేక సమయాన్ని నిర్ణయించడం, పిల్లలను ఇతర ఆసక్తికరమైన కార్యకలాపాల వైపు ఆకర్షించడం ఉపయోగకరంగా ఉంటుంది. ఆటలు, విహారయాత్రలు, చదువులు, కుటుంబంతో కలిసి చేసే అభిరుచులు మొబైల్ ఫోన్‌ల నుండి దృష్టి మరల్చడానికి సహాయపడతాయి. పిల్లలు మంచి ఉదాహరణను చూడగలిగేలా తల్లిదండ్రులు కూడా మొబైల్ ఫోన్‌ల వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమంగా పిల్లలను కొద్దిసేపు మొబైల్ ఫోన్‌లను ఉపయోగించడం అలవాటు చేసుకోండి.

# వీరికి ద్రాక్ష విషంతో సమానం..



ఉతీజీజూవబ రాతిటవ ఇటటవఞబిబ: ఏదైనా పండు లేదా ఆహారం, రోజూ మితంగా తింటే మంచిది.. అలాంటి దినచర్య అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది.. అయితే.. అవకాశం దొరికినప్పుడల్లా దానిని ఎక్కువగా తింటే, మీరు దానిని అనుభవించాల్సిందే అంటున్నారు ఆరోగ్య నిపుణులు.. ఈ వ్యాధులు, సమస్యలు ఉన్నవారు ద్రాక్షకు దూరంగా ఉండాలని.. లేకపోతే సమస్యలు తప్పవని సూచిస్తున్నారు. ద్రాక్ష అనేది అందరూ ఇష్టపడే పండు.. తీపి, పులుపు కలగలిపి జ్యూసీగా ఈ చిన్న పండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. బ్లాక్, గ్రీన్ ద్రాక్షాలు ఏవైనా.. తినడం ఆరోగ్యానికి చాలా మంచిది.. ఇందులో విటమిన్లు, బీటా కెరోటిన్, యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.. ఇది గుండె ఆరోగ్యానికి సహాయపడుతుందని.. అందుకే ప్రతి ఒక్కరూ తినాలని డైటీషియన్లు సూచిస్తున్నారు. సాధారణంగా.. మార్కెట్లో ద్రాక్షను చూసినప్పుడల్లా, ఎంత ఖర్చవుతుందని మనం వెంటనే అడుగుతాము. ద్రాక్షకు అంత ఆహ్లాదకరమైన రుచి ఉంటుంది. ద్రాక్ష ఆరోగ్యానికి ఎంత ప్రయోజనకరంగా ఉంటుందో.. అంతే ప్రమాదకరమైనది కూడా కావచ్చు. ఈ వ్యాధులు సమస్యలతో బాధపడేవారు ద్రాక్ష తినకూడదని పేర్కొంటున్నారు. ద్రాక్షలో అధిక స్థాయిలో చక్కెర ఉంటుంది.. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు హానికరం. అందువల్ల, వారు ద్రాక్షను పెద్ద పరిమాణంలో తినకూడదు. మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులు, మీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకుంటే, ద్రాక్షను నివారించడం మంచిది.ద్రాక్షలో కరగని ఫైబర్ ఉంటుంది. వీటిని ఎక్కువగా తినడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వస్తాయి. వాటిలోని చక్కెర కంటెంట్ విరేచనాలకు కారణమవుతుంది. వాటిలోని ఫైబర్ కడుపులో కరగదు కాబట్టి, జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ద్రాక్షకు దూరంగా ఉండాలి. నల్ల ద్రాక్ష రసం తాగడం వల్ల శరీరంలో పొటాషియం శాతం పెరుగుతుంది. ఇది మూత్రపిండాల సమస్యలు లేదా హైపర్‌కలేమియా ఉన్నవారికి హానికరం. ద్రాక్షలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి.. కాబట్టి ఎక్కువగా తినడం వల్ల బరువు పెరుగుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు, బరువు తగ్గాలనుకునేవారు, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు ద్రాక్షకు దూరంగా ఉండాలి. మీరు వాటిని తినాలని భావిస్తే, మీరు వైద్యుడి సలహా తీసుకోవచ్చు. వాటిని ఎక్కువగా తినడం కంటే మితంగా తినడం మీ ఆరోగ్యానికి మంచిది.

# జీడిపప్పు ఎక్కువ తింటే ప్రమాదమా?



ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన జీడిపప్పును మన ఆహారంలో తరచూ తీసుకుంటూ ఉంటాం. అయితే, జీడిపప్పును ఎక్కువగా తీసుకోవడం పలు సమస్యలకు దారితీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు జీడిపప్పును ఎక్కువగా తీసుకోకపోవడం మంచిందని అంటున్నారు. జీడిపప్పును మితంగా తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదంటున్నారు. జీడిపప్పు, బాదం, పిస్తా, కిస్మిస్ లాంటి డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్యులు చెబుతుంటారు. డ్రైఫ్రూట్స్ రుచికరంగా ఉండటంతోపాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ కారణంగానే వీటి ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ సంపన్నుల నుంచి సామాన్య ప్రజల వరకు వీటిని తమ ఆహారంలో తీసుకుంటున్నారు. అయితే, వీటిని అతిగా తీసుకోవడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీడిపప్పును చాలా మంది తమ వంటకాల్లో వినియోగిస్తుంటారు. పాయసం తోపాటు వెజ్, నాన్ వెజ్ పులావ్, బిర్యానీ, స్వీట్లు, బిస్కెట్లు, కేకులు, టాపింగ్ ఐస్‌క్రీమ్స్ లాంటి ఆహార పదార్థాల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. కొందరు జీడిపప్పును మాసాల పొడి లేదా కారం లేదా మిరియాల పొడితో నెయ్యిలో వేయించి సేవిస్తారు. ఇలా చాలా రకాలుగా జీడిపప్పును తమ ఆహార పదార్థాల్లో తీసుకుంటూ వాటి ప్రయోజనాన్ని శరీరానికి అందిస్తుంటారు. జీడిపప్పు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్య నిపుణులు చెబుతారు. అంతేగాక, శరీర జీవక్రియను పెంచుతాయి. జీడిపప్పులో మోనోఅన్శాచురేటెడ్, పాలీఅన్శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. వీటితో గుండె ఆరోగ్యానికి ప్రయోజనమే ఉన్నప్పటికీ.. హృదయ సంబంధిత వ్యాధులు ఉన్నవారు మాత్రం జీడిపప్పును ఎక్కువగా తీసుకోకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పలు ఆరోగ్య సమస్యలు కారణమవుతుందని చెబుతున్నారు. జీడిపప్పు ఆరోగ్యకరమైనది అయినప్పటికీ మితంగా తింటేనే మంచిదని అంటున్నారు. జీడిపప్పును తక్కువ మొత్తంలో తరచూ తీసుకోవడం వల్ల మీ ఆరోగ్యానికి ఎంతో మేలు అని చెబుతున్నారు. కాగా, ప్రతీ సంవత్సరం నవంబర్ 23న జీడిపప్పు దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ ఆచారం మొదట అమెరికాలో ప్రారంభమైంది. జీడిపప్పు చెట్టు ఈశాన్య బ్రెజిల్‌లో పుట్టిందని చెబుతుంటారు. జీడి పప్పు రైతులను గౌరవించేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుతారు. సాధారణంగా జీడిపప్పు చెట్టు జీవితకాలం 60 ఏళ్లు. జీడిపప్పు నాటిన మూడేళ్లలోపు దిగుబడిని ఇవ్వడం ప్రారంభిస్తుంది. గరిష్ట పంటకు ఎనిమిదేళ్లు పట్టవచ్చు.

# అల్లంతో ఆరోగ్య ప్రయోజనాలు



శీతాకాలంలో చాలా మంది అనేక అనారోగ్య సమస్యలకు గురవుతుంటారు. ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు తొందరగా జబ్బుల బారినపడుతుంటారు. శీతాకాలంలో రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల జీర్ణ సమస్యలు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల శీతాకాలంలో రోగనిరోధక శక్తి పెంచే ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. వాటిలో ముఖ్యంగా అల్లం తీసుకుంటే ఎంతో మంచిది. శీతాకాలంలో చాలా మంది అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు తొందరగా జబ్బుల బారినపడుతుంటారు. శీతాకాలంలో రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల జీర్ణ సమస్యలు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల శీతాకాలంలో రోగనిరోధక శక్తి పెంచే ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. వాటిలో ముఖ్యంగా అల్లం తీసుకుంటే మంచిది. అల్లంను టీలో మాత్రమే కాకుండా ఇతర ఆహార పదార్థాలకు కూడా జోడించి ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. అల్లం శీతాకాలంలో వచ్చే జీర్ణ సమస్యల నుంచి మనల్ని కాపాడుతుంది. వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది. అంతేగాక, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అందుకే మధుమేహ వ్యాధి బాధితులకు ఇదొక వరమనే చెప్పాలి. అయితే, డయాబెటిస్ ఉన్న వ్యక్తులు అల్లంను మితంగా తీసుకోవాలి. రోజుకు 5 గ్రాములు తీసుకుంటే చాలు. రక్తంలో చక్కరను నియంత్రిస్తుంది. ఇన్సులిన్ ఉత్పత్తిని నియంత్రిస్తుంది. ఇక అల్లంలో ఉండే యాంటీఅక్సిడెంట్స్ లక్షణాలు పుష్కలంగా ఉండటంతో మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శీతాకాలంలో వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. వృద్ధులు తగినంత అల్లం తీసుకోవడం వారి ఆరోగ్యానికి మంచిది. శరీర నొప్పులు, కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు వంటి సమస్యల నుంచి వృద్ధులకు ఉపశమనం కలిగిస్తుంది. అల్లం కలిపిన మిశ్రమాలు తీసుకోవడం వల్ల శరీరం శక్తివంతం అవుతుంది. వ్యాధులు రాకుండా అడ్డుకుంటుంది.

# రైస్ ఇలా వండితే.. అన్నం తిన్నా షుగర్ కంట్రోల్!



డయాబెటీస్ ఉన్న వారు, అధిక బరువు ఉన్నవారు అన్నం తినాలంటేనే భయపడిపోతుంటారు. ఎందుకంటే అన్నంలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనిని తినడం వల్ల బాడీలో కార్బోహైడ్రేట్స్ పెరిగి బరువుతో పాటు షుగర్ లెవల్స్ కూడా పెరుగుతాయని వాళ్ల టెన్షన్.. అయితే అలాంటి వారికే ఈ గుడ్‌న్యూస్.. అన్నం తిన్నా మీ బాడిలో షుగర్‌ను కంట్రోల్ ఉంచుకోవచ్చు. అన్నం తినడం వల్ల శరీరంలో కార్బోహైడ్రెడ్స్ పెరుగుతాయన్న మాట వాస్తవమే.. కానీ కొన్ని చిట్కాలను పాటించడం వల్ల వాటి పెరుగుదలను నెమ్మది చేయవచ్చు. దానితో పాటు మీ బాడిలో షుగర్‌తో పాటు బరువు పెరగడాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ఇందుకు మీరు పెద్దగా కష్టపడాల్సి అవసరం కూడా లేదు. కేవలం అన్నం వండేటప్పుడు అందులో కొన్ని బెండకాయలు, లేదా బంగాళాదుంపలు వేసుకుంటే సరిపోతుంది. దీని వల్ల అన్నం త్వరగా అవ్వడమే కాకుండా ఔషధంలా మారుతుంది. ఇది మేము చెబుతున్న విషయం కాదు.. వైద్య నిపుణులు డాక్టర్ సంతోష్ జాకోబ్ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఇలా అన్నంలో బెండకాయలు కలిపి వండుకొని తినడం ద్వారా మన బాడిలో షుగర్ లెవల్స్ పెరగకుండా కంట్రోల్‌లోనే ఉంటాయట.

# బిజినెస్

## పెట్రోల్ కన్నా విమాన ఇంధనమే చౌక

కొత్త ఏడాది ప్రారంభం రోజే విమానయాన కంపెనీలకు కేంద్రం బంఫర్ ఆఫర్ ప్రకటించింది. విమానాలకు ఉపయోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధరలను భారీగా తగ్గించింది. సాధారణ ప్రజలు ఉపయోగించే పెట్రోల్, వాహనాలు ఉపయోగించే డీజిల్ కంటే జెట్ ఇంధనాన్ని మరింత చౌకగా మార్చడం గమనార్హం. మరోవైపు వాణిజ్య వంట గ్యాస్ ధరను పెంచింది. ఢిల్లీలో ఎటిఎఫ్ ధర కిలోలీటర్‌పై (1000 లీటర్లు) రూ.7,353.75 తగ్గించి రూ.92,323.02కి కోత పెట్టింది. దీంతో లీటర్‌పై రూ.7.35 తగ్గించి రూ.92.32గా ప్రకటించినట్లయ్యింది. ఇది విమాన యాన సంస్థలకు భారీ లాభాలను చేకూర్చనుంది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.107.41గా ఉండగా.. విజయవాడలో రూ.109.63గా ఉంది. పెట్రోలుతో పోల్చితే విమానాలకు ఉపయోగించే ఎటిఎఫ్ కారుచౌకగా ఉండటం విశేషం. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రో ధరలు తక్కువగా ఉన్నప్పటికీ, సర్ ఛార్జీలతో సామాన్యులపై కేంద్రప్రభుత్వం భారం మోపుతోంది. పెట్రోల్ వ్యయం పెరగడంతో మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజల నెలవారీ ఖర్చులు పెరుగుతున్నాయి. ఇతర విద్యా, ఆరోగ్యం, ఆహారానికి కేటాయించే ఖర్చులను తగ్గించుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఐదు కిలోల ఫ్రీ ట్రేడ్ ఎల్‌పిజి (ఎఫ్‌టిఎల్) సిలిండర్లపై కూడా ధరలను కేంద్రం రూ.27 పెంచింది. కొత్త ఏడాదిలో హోటల్ యజమానులకు మోదీ సర్కార్ భారీ షాక్ ఇచ్చింది. 19 కిలోల వాణిజ్య సిలిండర్ గ్యాస్‌పై ధరను రూ.111 పెంచింది. దీంతో ఢిల్లీలో ఈ సిలిండర్ ధర




రూ.1,681.50కి చేరింది. హైదరాబాద్‌లో దీని ధర రూ.1,912.50 ఉంది. విజయవాడలో గతంలో రూ.1750గా ఉన్న ధర ఇప్పుడు రూ.1862కి, విశాఖలో రూ.1650గా ఉన్న ధర రూ.1751కి పెరిగింది. కర్నూలులో రూ.1775గా ఉన్న ధర రూ.1885.50కి చేరుకుంది. వాణిజ్య ఎల్‌పిజి ధరల్లో చేసిన సవరణల కారణంగా వాటిపై ఆధారపడుతూ వ్యాపారాలు చేసుకునే వారిపై ఆర్థిక భారం పడనుంది. ఆ భారాన్ని యాజమాన్యాలు అంతిమంగా వినియోగదారులపైనే నెట్టుతాయి. హడావిడిగా పనుల కోసం, ఉద్యోగాల కోసం వెళ్లి, బయట ఆహారం కొనుగోలు చేసే సామాన్యులు గ్యాస్ ధరల పెంపుతో మరింత అధికంగా చెలించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

### 2025లో రూపాయి 4.7 శాతం పతనం



అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ వరుసగా రెండో నెలలోనూ పతనమయ్యింది. డిసెంబరులోనూ నష్టంతో ఈ ఏడాదిని ముగించింది. చివరి నెలలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ భారత దేశ చరిత్రలోనే 91 స్థాయిని దాటి ఆల్‌టైం కనిష్ట స్థాయిని చవి చూసింది. బుధవారం నాటి ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి 89.87 వద్ద ముగిసింది. ఈ నెలలో స్థూలంగా 0.5 శాతం విలువ కోల్పోయింది. 2025 ఏడాదిలో మొత్తంగా రూపాయి విలువ 4.7 శాతం క్షీణించింది. ఇది గత మూడేళ్లలో నమోదైన అతిపెద్ద వార్షిక పతనం కావడం ఆందోళనకరం. ఈ ఏడాది పొడవునా రూపాయిపై ప్రభావం చూపిన అంశాలే డిసెంబరులోనూ కొనసాగాయి. భారతీయ ఈక్విటీల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులను ఉపసంహరించుకోవడం, దిగుమతిదారులు హెడ్జింగ్‌ను పెంచడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరకపోవడం వంటివి రూపాయి పతనానికి కారణమయ్యాయి. "విదేశీ ఇన్వెస్టర్ల నిరంతర నిధుల ఉపసంహరణ, రక్షణ, చమురు, బంగారం రంగాల నుండి డాలర్ డిమాండ్ అన్నీ రూపాయిపై ప్రభావాన్ని చూపుతున్నాయి," అని ఫిన్‌రెక్స్ ట్రెజరీ అడ్వైజర్స్‌కు చెందిన ట్రెజరీ హెడ్ అనిల్ భన్సాలీ తెలిపారు.

### వెనక్కి తగ్గిన లోక్‌పాల్



బీఎండబ్ల్యు కార్ల టెండర్ విషయంలో లోక్‌పాల్ వెనక్కి తగ్గింది. ఒక్కొక్కటి రూ.70 లక్షల విలువైన ఏడు బీఎండబ్ల్యు కార్ల కొనుగోలుకు టెండర్ ఆహ్వానించడంపై విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లోక్‌పాల్ ఆ కార్ల టెండర్‌ను రద్దు చేసింది. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలను వెల్లడించాయి. లోక్‌పాల్ చైర్మెన్, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఖాన్విల్కర్ సహా ఏడుగురు జ్యుడీషియల్, నాన్-జ్యుడీషియల్ సభ్యుల కోసం కొన్ని నెలల క్రితం లోక్‌పాల్ బీఎండబ్ల్యు కార్ల టెండర్‌ను ఆహ్వానించింది. అయితే ఎంపికైన విక్రయదారు బీఎండబ్ల్యు కార్లను నడిపే విధానంపై ఏడు రోజులు తమ డ్రైవర్లకు శిక్షణ ఇవ్వాలని, ఈ ఖర్చును కూడా వారే భరించాలని షరతు విధించింది. దీంతో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే మోదీ ప్రభుత్వంలో లోక్‌పాల్ పనితీరెంటో తేలిపోయిందని, అవినీతిపై పోరాడాల్సింది పోయి విలాసవంతమైన కార్ల కొనుగోలుకు లోక్‌పాల్ సిద్ధమైందని విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

### కొత్త సంవత్సరంలో బిగ్ షాక్.. రూ. 111 పెరిగిన సిలిండర్ ధర



గత కొద్ది నెలలుగా స్థిరంగా ఉంటున్న గ్యాస్ సిలిండర్ ధరలను (ఉజీబ ఇఎశ్రీతినిటవతీ జూతీతిఇవబ) ఆయిల్ కంపెనీలు భారీగా పెంచాయి. నూతన సంవత్సర వేళ వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ చమురు మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. నేటి నుంచి (జనవరి 1) అమల్లోకి వచ్చేలా 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ (ఒఖఉ) సిలిండర్ ధరను రూ. 111 పెంచాయి. ఈ పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 1691.50 కి చేరుకుంది. అలాగే రాష్ట్ర రాజధాన హైదరాబాద్ నిన్నటి వరకు 1595.50కి లభించగ.. పెరిగిన ధరతో నేటి నుంచి రూ. 1706. 50 లకు ధరకు అందుబాటులో ఉంది. కేవలం కమర్షియల్ సిలిండర్లనే కాకుండా, 5 కిలోల ఎఫ్‌టిఎల్ (ఈఖఉ) సిలిండర్ల ధరను కూడా రూ. 27 పెంచుతున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. ఇదిలా ఉంటే కొత్త సంవత్సరం వేల దేశంలోని సామాన్య ప్రజలకు ఊరటనిస్తూ 14.2 కిలోల గృహ వినియోగ (ఆనీఎవబబితిఇ) ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో మాత్రం ఆయిల్ కంపెనీలు ఎటువంటి మార్పు చేయలేదు. కాగా నూతన సంవత్సర ప్రారంభంలోనే వాణిజ్య సిలిండర్ ధరలు పెరగడం హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులపై అదనపు భారం పడింది.

### పెరుగనున్న సిగరెట్లు, బీడీ, పాన్ మసాలా ధరలు..



సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు పెరుగనున్నాయి. వాటిపై జీఎస్టీతోపాటు అదనపు సెస్ విధించనున్నారు. ఫిబ్రవరి 1 నుంచి పెరిగిన ధరలు అమలులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం, పాన్ మసాలాపై కొత్త సెస్సు విధించనున్నట్లు పేర్కొంది. కాగా, ఫిబ్రవరి 1 నుంచి పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ విధిస్తారు. బీడీలపై 18 శాతం జీఎస్టీ ఉంటుంది. అలాగే పొగాకు, సంబంధిత ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం కూడా విధిస్తారు. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్సు ఉంటుంది. గతంలో ఉన్న కంపన్‌సేషన్ సెస్సు స్థానంలో ఈ కొత్త సెస్సు అమలు చేస్తారు. మరోవైపు చూయింగ్ టొబాకో, జర్దా సెంటెడ్ టొబాకో, గుట్కా ప్యాకింగ్ యంత్రాలు (సామర్థ్య నిర్ధారణ, సుంకం వసూలు) నియమాలను కూడా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడిచింది. దీంతో వాటి తయారీ మెషిన్స్‌పై కూడా అదనపు పన్నులు ఉంటాయి. అయితే పాన్ మసాలా తయారీపై కొత్తగా ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్, పొగాకుపై ఎక్సైజ్ సుంకాన్ని విధించడానికి అనుమతించే రెండు బిల్లులను డిసెంబర్‌లో పార్లమెంట్ ఆమోదించింది.

# స్పోర్ట్స్

## బంగ్లాదేశ్ పర్యటనకు టీమిండియా.. వన్డే, టీ20 సిరీస్ తేదీలు ఇవే..!



భారత్, బంగ్లాదేశ్ వైట్‌బాల్ సిరీస్ కొత్త తేదీలు వచ్చేశాయి. పొరుగుదేశంలో నిరుడు ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వాయిదా పడిన సిరీస్ సెప్టెంబర్ నెలలో జరునుంది. ఈ విషయాన్ని శుక్రవారం బంగ్లాదేశ్ బోర్డు అధికారికంగా వెల్లడించింది. గతేడాది ఆగస్టులో వాయిదా పడిన బంగ్లాదేశ్, టీమిండియా వైట్‌బాల్ సిరీస్ తేదీలను రీషెడ్యూల్ చేశాం. సెప్టెంబర్‌లో బంగ్లా పర్యటనకు భారత జట్టు రానుంది అని బీసీబీ క్రికెట్ ఆపరేషన్స్ చీఫ్ షహరీర్ నఫీజ్ తెలిపాడు. కొత్త ఏడాదిని పురస్కరించుకొని శుక్రవారం బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు 2026లో అంతర్జాతీయ మ్యాచ్‌ల షెడ్యూల్ విడుదల చేసింది. ఈ సందర్భంగా పాకిస్థాన్, న్యూజిలాండ్, భారత్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌తో ద్వైపాక్షిక సిరీస్ తేదీలను బీసీబీ ప్రకటించింది. కొత్త షెడ్యూల్ ప్రకారం భారత జట్టు సెప్టెంబర్‌లో బంగ్లాలో వైట్‌బాల్ సిరీస్ ఆడనుంది. మూడు వన్డేలు, మూడు టీ20ల కోసం భారత బృందం ఆగస్టు 28న బంగ్లాకు వెళ్లనుంది. అనంతరం సెప్టెంబర్ 1న తొలి వన్డేతో సిరీస్ ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 3న రెండో వన్డే, సెప్టెంబర్ 6న మూడో మ్యాచ్‌లో ఆతిథ్య జట్టును టీమిండియా ఢీకొడుతుంది. అనంతరం సెప్టెంబర్ 9 నుంచి ఇరుజట్ల మధ్య టీ20 సిరీస్ షురూ అవుతుంది. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో సిరీస్ ముగుస్తుంది.

**అల్లర్ల నేపథ్యంలో..**

నిరుడు ఆగస్టులోనే టీమిండియా వైట్‌బాల్ సిరీస్ కోసం బంగ్లాదేశ్ వెళ్లాల్సింది. షెడ్యూల్ ప్రకారం.. ఆగస్టు 17 నుంచి బంగ్లాదేశ్‌లో భారత్ మూడు వన్డేలు, టీ20 సిరీస్‌లో ఆడాల్సి ఉంది. కానీ, మాజీ ప్రధాని షేక్ హసీనా(రాష్ట్రవఅఎష్ట ఝంఅఖ)కు వ్యతిరేకంగా చెలరేగిన అల్లర్లతో పర్యటనను బీసీసీఐ వాయిదా వేసింది. సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాక సిరీస్‌ను నిర్వహించాలని ఇరుదేశాల బోర్డులు భావించాయి. బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడడం.. ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో అక్కడ సాధారణ పరిస్థితులు ఏర్పడే అవకాశముంది. అందుకనే కొత్త ఏడాది రెండో రోజునే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు వైట్‌బాల్ సిరీస్ తేదీలను ప్రకటించింది.

### డ్రాగన్ వేషంలో యూనివర్సల్ బాస్.. కొత్త ఏడాదికి స్వాగతం అదిరింది..!



వెస్టిండీస్ మాజీ ఓపెనర్ క్రిస్ గేల్ ఒకప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో ఓ సంచలనం. అతడు క్రీజులోకి వచ్చాడంటే బౌలర్లు వణికిపోయేవాళ్లు. దంచడమే డ్యూటీగా భావించే ఈ డాషింగ్ బ్యాటర్ నెలకొల్పిన రికార్డులు కోకొల్లలు. క్రికెటర్‌గా తన విధ్వంసక ఆటతో అభిమానులను అలరించిన గేల్.. ఈమధ్య తన ప్రత్యేక వేషధారణతో వైరలవుతున్నాడు. కొత్త సంవత్సరం సందర్భంగా ఈ కరీబియన్ వీరుడు డ్రాగన్ వేషంలో.. కార్నివాల్ డాన్స్ వీడియోతో మరోసారి నెట్టింటిని షేక్ చేస్తున్నాడు. ఆల్‌టైమ్ దిగ్గజ ఓపెనర్లలో ఒకడైన క్రిస్ గేల్ కొత్త ఏడాది సందర్భంగా తమ ప్రాంత విశిష్టతను ప్రపంచానికి చాటాడు. డ్రాగన్ వేషధారణతో హుషారుగా డాన్స్ చేస్తూ మురిసిపోయాడీ యూనివర్సల్ బాస్. ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఫ్రక్రి గ్యాన్ 2026' పేరుతో షేర్ చేసిన వీడియోలో కరీబియన్ మూలాలతో గిల్ కనిపించాడు. ఈ పదానికి 'ఏం జరుగుతోంది?' అని అర్థం. పక్షి రెక్కలను పోలిన డ్రాగన్ బొమ్మలను ధరించిన గిల్.. చేతిలో పొడవాటి కర్రతో చిందులు వేశాడు. మైదానంలో తన డేరింగ్ ఆటకు కేరాఫ్ అయిన ఈ మాజీ ఓపెనర్.. ఇప్పుడు సంప్రదాయ లుక్‌లో దర్శనమిచ్చి ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించాడు.

**వరల్డ్‌కప్ హీరో..**

జమైకాకు చెందిన గేల్ 1999లో క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. విధ్వంసక ఇన్నింగ్స్‌లతో అనతికాలంలోనే డేంజరస్ బ్యాటర్‌గా గుర్తింపు పొందాడు. టెస్టులు, వన్డేలు, టీ20లు.. ఫార్మాట్‌తో సంబంధం లేకుండా పరుగుల వరద పారించాడు.


### ఇంగ్లండ్ స్క్వాడ్‌లో స్పిన్ సంచలనం.. యువ పేసర్‌కు పిలుపు..!




లయాషెస్ సిరీస్‌లో ఎట్టకేలకు బోణీ కొట్టిన ఇంగ్లండ్ విజయంతో సిరీస్‌ను ముగించాలనుకుంటోంది. బాక్సింగ్ డే టెస్టులో ఆస్ట్రేలియాకు షాకిచ్చిన బెన్ స్టోక్స్ సేన.. సిడ్నీలోనూ దూకుడే మంత్రగా ఆడనుంది. జనవరి 4న సిడ్నీలో జరగనున్న చివరి టెస్టు కోసం ఇంగ్లండ్ కీలక మార్పులు చేసింది. ఆ దేశ క్రికెట్ బోర్డు శుక్రవారం 12 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించింది. కొత్త ఏడాదిని విజయంతో ఆరంభించాలనుకుంటున్న బౌలింగ్ యూనిట్‌ను పటిష్ఠం చేసుకుంటూ యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ మాథ్యూ పాట్స్ (మీఫ్ష్రవష్రాశీం)లకు చోటు కల్పించింది. పెర్త్, బ్రిస్బేన్, అడిలైడ్‌లో ఓటమితో యాషెస్ సిరీస్ సమర్పించుకున్న ఇంగ్లండ్ మెల్‌బోర్న్‌లో పంజా విసిరింది. కుర్ర పేసర్ జోష్ టంగ్ విజృంభణతో ఆతిథ్య జట్టును మట్టికరిపించిన బెన్ స్టోక్స్ బృందం.. సిడ్నీ టెస్టుకు పక్కాగా సిద్ధమవుతోంది. అయితే.. తొడకండరాల గాయంతో బాధపడుతున్న పేసర్ గస్ అట్కిన్సన్ ఐదో టెస్టుకు దూరమయ్యాడు. అతడి స్థానంలో మాథ్యూ పాట్స్ ఎంపికయ్యాడు. మెల్‌బోర్న్ ఓటమి నుంచి తేరుకొని విజయ గర్జన చేయాలనుకుంటున్న ఆసీస్ స్టీవ్ స్మిత్ సారథిగా బరిలోకి దిగనుంది. అయితే.. నాలుగో టెస్టు స్క్వాడ్‌లో ఆ దేశ బోర్డు ఏ మార్పులు చేయలేదు.

**ఇంగ్లండ్ తుది జట్టు :** జాక్ క్రాలే, బెన్ డకెట్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జో రూట్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్(వికెట్ కీపర్), షోయబ్ బషీర్,బ్రైడన్ కార్సే, విల్ జాక్స్, మాథ్యూ పాట్స్, జోష్ టంగ్.

# సంక్రాంతి బరిలో మాస్ మహారాజా.. హుషారెత్తిస్తున్న 'వామ్మో.. వాయ్యో..' సాంగ్




మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. క్లాస్ చిత్రాల దర్శకుడు కిషోర్ తిరుమల దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మేకర్స్ తాజాగా ఈ సినిమాలోని 'వామ్మో.. వాయ్యో..' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియా తనదైన మాస్ బీట్స్‌తో స్వరపరిచిన ఈ పాటకు దేవ్ పవార్ సాహిత్యం అందించగా, స్వాతిరెడ్డి తన గాత్రంతో పాటకు మరింత హుషారుని తీసుకువచ్చారు. రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రం కిషోర్ తిరుమల మార్కు ఎమోషన్స్‌తో పాటు, రవితేజ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా సాగే పక్కా కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.



# 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ డేట్ ఫిక్స్..

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12, 2026న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# ఆది సాయికుమార్‌కు పెద్ద హిట్.. వారం రోజుల్లోనే..

హిట్టు కోసం ఏళ్లతరబడి ఎదురుచూస్తున్నాడు హీరో ఆది సాయికుమార్. తన కంటే ఎక్కువగా అతడి తండ్రి, నటుడు సాయికుమార్ నిరీక్షిస్తున్నాడు. వీరి ఎదురుచూపులకు తెరదించుతూ 2025 ముగింపులో భారీ విజయం సొంతమైంది. శంబాల సినిమాతో ఆది హిట్టు కొట్టాడు. తండ్రి సినీ జర్నీ మొదలై 50 ఏళ్లు పూర్తయిన సమయంలో ఈ సక్సెస్ రావడం మరింత విశేషం!

**వారం రోజుల్లోనే అన్ని కోట్లా?**

శంబాల విషయానికి వస్తే ఆది హీరోగా, అర్చన్ అయ్యర్ హీరోయిన్‌గా నటించారు. యుగంధర్ ముని దర్శకత్వం వహించగా మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మించారు. ఈ మైథలాజికల్ థ్రిల్లర్ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఈ మూవీ క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కేవలం వారం రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.16.20 కోట్లు రాబట్టింది. ఇప్పటికీ థియేటర్లలో విజయవంతంగా ఆడుతోంది. శంబాల సక్సెస్‌తో ఆదికి మంచి బూస్ట్ దొరికినట్లయింది!




# దళపతి క్రేజ్.. అడ్వాన్స్ బుకింగ్స్‌లో 'జన నాయగన్' రికార్డులు



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తన సినీ ప్రస్థానానికి వీడ్కోలు పలుకుతూ నటిస్తున్న చివరి చిత్రం 'జన నాయగన్'. ఈ సినిమా ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. సంక్రాంతి కానుకగా జనవరి 9, 2026న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ ఓవర్సీస్ మార్కెట్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ సునామీ సృష్టిస్తున్నాయి. కేవలం విదేశీ బుకింగ్స్ ద్వారానే ఈ చిత్రం ఇప్పటివరకు రూ.15 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఇది విజయ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్‌గా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొంతకాలంగా ఈ సినిమా నందమూరి బాలకృష్ణ సూపర్ హిట్ చిత్రం 'భగవంత్ కేసరి'కి రీమేక్ అనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ విషయంపై స్పందించిన దర్శకుడు హెచ్.వినోద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "నేను ఈ వార్తలను ధ్రువీకరించను.. అలాగని కొట్టిపారేయను. ఇది కేవలం ఒక రీమేకా లేదా ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తి పొందిందా అనేది పక్కన పెట్టండి. ఇది పక్కా 'దళపతి' మూవీ. ప్రేక్షకులు ఆందోళన చెందకుండా థియేటర్లకు వచ్చి సినిమాను ఆస్వాదించండి" అని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చుట్టూ ఉన్న సస్పెన్స్‌కు తెరదించుతూ చిత్ర బృందం రేపు (జనవరి 3) అధికారిక ట్రైలర్‌ను విడుదల చేయబోతోంది. ఈ ట్రైలర్ ద్వారా కథపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.




# గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో తీసిన ప్రేమకథ.. టీజర్ రిలీజ్

ఆల్బమ్ సాంగ్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్.. 'మేమ్ ఫేమస్' సినిమాతో హీరో, దర్శకుడిగా హిట్ అందుకున్నాడు. దాదాపు రెండేళ్ల తర్వాత ఇప్పుడు 'గోదారి గట్టుపైన' అనే మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రిలీజ్ ఎప్పుడనేది ఇప్పుడు వెల్లడించలేదు కానీ తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. గోదావరి బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఓ క్యూట్ ప్రేమకథ ఇదని తెలుస్తోంది. దీనికి తోడు ఫ్రెండ్స్ గ్యాంగ్‌తో చేసే కామెడీ ఉండనే ఉందని టీజర్‌తో క్లారిటీ ఇచ్చారు. సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్ హీరోహీరోయిన్లు కాగా సుదర్శన్, రాజ్ కసిరెడ్డి లాంటి కమెడియన్స్ ఉన్నారు. బహుశా వేసవిలో థియేటర్లలో రిలీజ్ చేస్తారేమో? అప్పట్లో షార్ట్ ఫిల్మ్స్ తీసి పేరు తెచ్చుకున్న సుభాష్ చంద్ర.. ఈ చిత్రంతో సినిమా దర్శకుడిగా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.

# టాలీవుడ్ సైకలాజికల్ థ్రిల్లర్.. రిలీజ్ ఎప్పుడంటే?

వెంకటేశ్ పట్నాలా స్వీయ దర్శకత్వంలో వస్తోన్న చిత్రం ఆల్ఫా రిడంప్షన్. తానే హీరోగా నటిస్తూ పట్నాలా ఫిల్మ్స్ బ్యానర్‌లో ఈ మూవీని నిర్మించారు. విభిన్న కథా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామాగా వస్తోన్న ఈ సినిమా అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని జనవరి 3న థియేటర్లలో విడుదల కానుంది.



ఈ చిత్రాన్ని సైకలాజికల్ యాక్షన్ డ్రామాగా రూపొందించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ మూవీ కథేంటో అర్థమవుతోంది. రెగ్యులర్ యాక్షన్ సినిమాలకు భిన్నంగా తెరకెక్కించారు. మనిషిలోని భావోద్వేగాలను, ప్రాయశ్చిత్తాన్ని చూపే సరికొత్త కథాంశంతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమాకు భువన్, మార్టిన్ సంగీతమందించారు.

# వ్యక్తిగా వెళ్తున్నా... శక్తిగా వస్తా..

**హైదరాబాద్, జనవరి 5:**రాజకీయ పార్టీగా అవతరిస్తుందని, అందరూ తనను ఆశీర్వదించాలని కవిత విజ్ఞప్తి చేశారు. శాసనమండలిలో ఆమె మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారబోతోందని, రాబోయే ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తామని ప్రకటించారు.కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ౯వ్యక్తిగా సభ నుంచి వెళుతున్నా.. రాజకీయ శక్తిగా తిరిగి వస్తా౯ అని కవిత ప్రతిజ్ఞ చేశారు. ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ వేదిక రాబోతుందని, విద్యార్థులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల కోసం తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. ౯అవమాన భారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారుతుంది౯ అని ఆమె పేర్కొన్నారు.సభ నుంచి బయటకు వచ్చాక కవిత మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారుల కోసం, వారి ఆశయాల కోసం తెలంగాణ జాగృతి పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానిస్తున్నానని ఆమె అన్నారు. అవినీతి, రైతుల మీద కేసులు, బీఆర్ఎస్ సొంత నాయకులపై కేసులు, ఇంకా మరెన్నో బీఆర్ఎస్‌లో జరిగిన అక్రమాల గురించి తాను అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. కుట్రదారులు, తెలంగాణ ద్రోహులు గెలిచారని మండిపడ్డారు. కానీ బీఆర్ఎస్ కోసం కడుపు కట్టుకుని పని చేసిన ఏ నాయకుడు ఉండలేకపోయారని అన్నారు. తాను ఊరుకునే వ్యక్తిని కాదని, కొట్లాడే ఆడబిడ్డనని అన్నారు. నాడు బీఆర్ఎస్ పార్టీ చేసిన అన్యాయాన్ని నేడు కాంగ్రెస్ కూడా కొనసాగిస్తోందని ఆరోపించారు. అందుకే తెలంగాణలో ఒక రాజకీయ వేదిక అవసరమని, తెలంగాణ జాగృతి ఆ ఖాళీని పూర్తి చేస్తుందని అన్నారుఒక ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న తనను ఆదరించమని ఆమె కోరారు. ఎప్పుడైనా కొత్త రాజకీయ శక్తి వస్తున్నప్పుడు ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సహజమే అన్నారు. తాను బీఆర్ఎస్‌లో వాటాలు కుదరక బయటకు వచ్చానని కాంగ్రెస్ అంటోందని, తనతో కాంగ్రెస్ మాట్లాడుతోందని బీఆర్ఎస్ చెబుతోందని, కానీ ఆ వాదనల్లో వాస్తవం లేదని అన్నారు.తనకు దైవభీతి ఎక్కువ అని, లక్ష్మనరసింహస్వామి మీద ప్రమాణం చేసి చెబుతున్నానని, తనది ఆస్తుల పంచాయితీ కాదని, రాజకీయ పంచాయితీ అని అన్నారు. తాను బీసీల గురించి, అవినీతి గురించి మాట్లాడానని గుర్తు చేశారు. మండలి ఛైర్మన్ తన రాజీనామాను ఆమోదిస్తే ప్రజల కోసం పూర్తిగా పోరాడతానని అన్నారు.బతుకమ్మ వేడుకలను అడ్డుకునే ప్రయత్నంతో నన్ను కట్టడి చేయాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారంటూ ఒక్కసారిగా బోరున ఏడ్చేశారు కవిత. ఉబికి వస్తున్న కన్నీళ్లు ఆపుకోలేక ప్రసంగం కొనసాగించారు. నేను ఎక్కడా తెలంగాణ బిడ్డలను, ప్రజలను బాధపెట్టకుండా నవ్వుతూ పనిశాను. నా వద్దకు కాంట్రాక్టర్లు , పెట్టుబడిదారులు లేదు. నిరుపేదలు,ఆశావర్కర్లు, బీడీ కార్మికులు ఇలా అనేక మంది నిరుపేదలు వారి సమస్యల పరిష్కారం కోసం మాత్రమే నా వద్దకు వచ్చారు. జీహెచ్ ఎంసీ కార్మికుల, సింగరేణి ఉద్యోగులు, విద్యుత్ ఉద్యోగులు ఇలా ఎవరు వచ్చినా పనిచేసిపెట్టాను. పార్టీ ఛానెల్లు , పేపర్లు ఎవరూ నాకు ఎటువంటి మద్దతు ఇవ్వలేదు. తెలంగాణ వచ్చిన 10ఏళ్లలో కాంట్రాక్టు వ్యవస్దను రద్దు చేసుకోలేకపోయాము. నేను పార్టీని ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే తట్టుకోలేకపోయారు. కొందరు నన్ను టార్గెట్ చేశారు. పార్టీలోని కొందరు కక్షగట్టి బయటకు పంపారు.రాష్ట్ర స్దాయి నిర్ణయాల్లో మొదటి నుండి ఎక్కడా నా పాత్ర లేకుండా చేశారు. ధర్నా చౌక్ ను రద్దు చేయడం కూడా దారుణం. రైతులను కూడా అప్పట్లో అక్రమ అరెస్ట్ లు చేశారు. ప్రభుత్వంలో అవినీతిని ఎప్పటికప్పుడు పార్టీ దృష్టికి తీస్తుళ్తే పట్టించుకోలేదు. అమరజ్యోతి నుండి మొదలు సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం..అవినీతి జరిగిన మాట ముమ్మాటికి వాస్తవం. కలెక్టర్టేట్లు సైతం అవినీతితో మునిగిపోయాయి.ఉద్యమకారులను సైతం నిర్లక్ష్యం చేసారు. మనిషికి 10లక్షలు ఇద్దామని చెప్పినా పట్టించుకోలేదు. పెన్షన్ ఇద్దామని చెప్పినా వినలేదు. నీళ్లు,నిధులు,నియామకాలు .. ఇలా అన్ని విషయాల్లోనూ గత ప్రభుత్వంలో అన్యాయం జరిగింది. ఇసుక దందాలు జరిగాయి. దళిత బిడ్డలు బలైపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోకపోవడం దారుణం. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరుచుకోకపోవడం దారుణం.కేసీఆర్ దగ్గర మాట్లడే ధైర్యం నాకు మాత్రమే ఉంది. ఆయన క్రింద ఉన్న అనేక మంది వ్యక్తులు తప్పుదోవపట్టిస్తున్నారు.టీఆర్ ఎస్ ను బీఆర్ ఎస్ గా మార్చే నిర్ణయాన్ని సైతం నేను తీవ్రంగా వ్యతిరేకించాను. ఆరోజు జరిగిన మీటింగ్ కు సైతం నేను వెళ్లలేదు. పేరు మార్పుకు ఒప్పుకోలేదు. తెలంగాణలో ఏం పీకామని ,జాతీయ స్దాయిలోకి వెళతాము. అనేక సమస్యలు ఇంకా ఉన్నాయి. లక్ష 89 కోట్లు ఖర్చుపెట్టినా సాగునీటి ప్రాజక్టులు సరిగా పూర్తి చేయలేకప్షోయాము. ఈ నిర్ణయాల వల్ల కాంట్రాక్టర్లు బాగుపడ్డారు. ఒకే కంపెనీకి లక్షల కోట్ల ప్రాజెక్టు అప్పగించడం దారుణం. బీజేపి సైతం తెలంగాణను పదేపదే మోసం చేస్తూ వస్తోంది. ఐఐటీ వంటి సంస్దలు తెలంగాణకు ఇవ్వలేదు. ఇక్కడి యువకులకు తీవ్ర అన్యాయం చేశాను. నేను బీజేపీపై పోరాటం చేస్తూనే ఉన్నాను. కేసీఆర్ పై కోపంతో నన్ను జైల్లో పెట్టారు. నన్ను జైల్లో పెట్టినప్పుడు పార్టీ ఎక్కడా అండగా నిలబడలేదు. నేను వారి భావజాలంతో లేనప్పుడు నన్ను తీసేయాలి.కానీ పార్టీలో ఉంచుతూ నన్ను ఒంటరిని చేశారు. కేసీఆర్ ను ఎవరు విమర్శించినా పట్టిచుకోరు, అదే హరీష్ రావు అంటే నిరసనలు చేస్తారు. ఇదే విషయాలు నేను ప్రెస్ మీట్ పెట్టి చెప్పాను. హరీష్ రావు అవినీతిపై బయటపెట్టానని నాపై పార్టీలో చర్యలు తీసుకున్నాను. బీఆర్ ఎస్ పార్టీ నిబంధనులు పెద్ద జోక్. షోకాజ్ నోటీసు ఇవ్వకుండానే సస్పెండ్ చేయడం దారుణం. కనీసం వివరణ కూడా ఇవ్వలేదు. ఒక పార్టీ నడిపే పద్దతి ఇది కాదు. బీఆర్ ఎస్ పార్టీ నుండి దూరమవుతున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. నా కుటుంబం, నా రక్తం,నా శ్రమ.. నేను 20 ఏళ్లు పార్టీ గుంచి పడ్డ శ్రమ గుర్తించకుండా, కనీసం ఉరితీసేవాడ్నైనా అడుగుతారు. నన్నుమాత్రం అడగలేదు. కాంగ్రెస్ నా సస్పెన్షన్ వాడుకోవాలని చూస్తున్నారు. నాది ఆస్తి పంచాయితీ కాదు, ఆత్మగౌరవ పంచాయితీ.



నా ఇద్దరు బిడ్డలమీద ప్రమాణం..

నాది ఆస్తుల పంచాయితీ కాదు, ఆత్మగౌరవ పంచాయితీ, నా ఇద్దరు బిడ్డలమీద ప్రమాణం చేసి చెబుతున్నాను. రాజకీయ నాయకులకు,పార్టీలకు మహిళనేతలపై కనీస గౌరవం లేదు. ఆడవాళ్ల కష్టాలు ఎవరికి చెప్పాలి. మహిళల కోసం పార్టీలు రాజ్యాంగాలు మార్చాలి. పార్టీలు అవకాశం ఇవ్వకపోతే ఎవరు మహిళలను పట్టించుకుంటారు. కేసీఆర్ గారంటే మాకు అపార గౌరవం ఉంది. ఉద్యమకారులకు , కష్టకాలంలో అండగా ఉన్నవారిని అందరినీ ఇలా ఆగం చేస్తారని అనుకోలేదు. ఉద్యమ ద్రోహులకు , రాజకీయ పునరావాస కేంద్రంగా బీఆర్ ఎస్ పార్టీ మారింది. నైతికత లేని పార్టీలో నేను ఉండలేను. ఆ పార్టీ పదవిలో కూడా ఉండలేను. నా రాజీనామా ఆమోదించాలని కోరుతున్నాను. కవిత భావోద్యేగ ప్రసంగం ఆద్యాంతం విన్న మండలి ఛైర్మెన్ మాట్లడుతూ .. మరోసారి ఎమ్మెల్సీ పదవికి రాజీనామాపై ఆలోచన చేయాలని కోరారు. మీ ఆవేదన అర్దం చేసుకున్నాం. భావోద్వేగంతో నిర్ణయాలు సరికాదు. మరోసారి రాజీనామాపై ఆలోచన చేయాలని కోరుతున్నానని అన్నారు. వెంటనే స్పందించిన కవిత ఇప్పటికే నాలుగు నెలలు అయ్యింది. ఇప్పటికే సుధీర్గంగా ఆలోచన చేశాను. దయచేసి నా ఎమ్మెల్సీ రాజీనామా ఆమోదించాలని కోరుతున్నట్లు కవిత అన్నారు.

రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి

కల్వకుంట్ల కవిత తన సొంత సంస్థ అయిన ః తెలంగాణ జాగృతిఃని రాజకీయ పార్టీగా మారుస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. శాసనమండలికి రాజీనామా చేసిన అనంతరం, అమరవీరుల స్తూపం సాక్షగా ఆమె ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు, ప్రజల గొంతుకగా నిలిచేందుకు ఒక కొత్త రాజకీయ శక్తి అవసరం ఉందని, ఆ బాధ్యతను తెలంగాణ జాగృతి తీసుకుంటుంది అని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన కవిత, ఆ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే కక్షగట్టే ధోరణి పెరిగిపోయిందని, తనను ఘోరంగా అవమానించి బయటకు పంపారని ఆరోపించారు. ఈడీ, సీబీఐ కేసుల సమయంలో పార్టీ తనకు అండగా నిలవలేదని, తన సొంత పుట్టిన ఇల్లే తనను చిన్నచూపు చూసిందని వాపోయారు. అందుకే ఆత్మగౌరవం కోసం, ప్రజల పక్షన నిలబడటం కోసం బంధాలన్నీ తెంచుకుని బయటకు వచ్చినట్లు వివరించారు. కొత్త పార్టీ విధివిధానాల గురించి మాట్లాడుతూ.. సెక్యులర్లు, మావోయిస్టు సానుభూతిపరులు, యువత, నిరుద్యోగులు తనతో కలిసి నడవాలని కవిత పిలుపునిచ్చారు. సామాజిక తెలంగాణే తన లక్ష్యమని, 2029 ఎన్నికల్లో తమ పార్టీ నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న జాగృతి జనం బాట యాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని, త్వరలోనే పార్టీ పేరు, జెండా మరియు అజెండాను అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ మహిళలను, నిరుద్యోగులను మోసం చేశాయని కవిత విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం ఏర్పడిన రాజకీయ శూన్యతను పూరించేందుకే తాను ఈ అడుగు వేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, దేవుడి దయతో గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతాం. చట్టసభల్లో తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడుతాం అని ధీమా వ్యక్తం చేశారు.

## 'ఒలింపిక్స్-2036' క్రీడల నిర్వహణకు సన్నద్ధమవుతున్నాం



'ఒలింపిక్స్-2036 క్రీడల నిర్వహణకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందని చెప్పారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లో 20కిపైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని ప్రధాని గుర్తుచేశారు. అండర్-17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ లాంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ ఆతిథ్యం ఇచ్చిందన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని చెప్పారు. భారత్ అభివృద్ధి వృత్తాంతాన్ని ప్రధాని మోదీ వాలీబాల్ క్రీడతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరితో సాధ్యం కాదనే విషయాన్ని ఈ వాలీబాల్ క్రీడ తెలియజేస్తుందని, మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని, వాటిని నెరవేర్చినప్పుడే మనం విజయం సాధిస్తామని చెప్పారు. కాగా జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యి మందికిపైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో వారణాసి నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని వాలీబాల్ ఛాంపియన్‌షిప్ నిర్వాహకులు చెబుతున్నారు.

## మోదీజీ.. ట్రంప్ చేసినప్పుడు మీరెందుకు చేయలేరు.. వెనెజువెలా ఘటనపై ఒవైసీ రియాక్షన్!



వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించిన ఘటనపై ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. వెనెజువెలాలో సైనిక చర్యలు చేపట్టి అక్కడి అధ్యక్షుడినే బంధించినప్పుడు.. మీరు పాకిస్థాన్‌కు వెళ్లి 26/11 ఉగ్రదాడికి పాల్పడిన మాస్టర్‌మైండ్స్‌ను పట్టుకురావచ్చు కదా అని ప్రధాని మోదీని ఉద్దేశించి అన్నారు. ట్రంప్ చేసినప్పుడు మీరెందుకు చేయలేరని ప్రశ్నించారు. మోదీజీ.. ముంబై దాడులకు కుట్రలు పన్నిన క్రూరులు.. అది మసూద్ అజర్ అయినా సరే.. లష్కరే తోయిబా ఉగ్రవాదులైనా సరే పాకిస్థాన్ నుంచి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వ్యూహాత్మక నియంత్రణతో కూడిన విధానాన్ని అనుసరిస్తుందని బీజేపీ ఎంపీ గులాం అలీ ఖటానా తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ఉగ్రవాదులనే లక్ష్యంగా చేసుకుంటాం తప్ప.. దేశాలను కాదని స్పష్టం చేశారు. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని.. మనం పొరుగు దేశాలు చిన్నవైనా, పెద్దవైనా వాటితో స్నేహపూర్వకంగానే ఉండటం మన బాధ్యత అని పేర్కొన్నారు. అందుకే ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కావడం లేదని చెప్పారు. బిహార్ మంత్రి దిలీప్ జైస్వాల్ కూడా ఒవైసీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఒవైసీ ఎప్పుడూ హెడ్‌లైన్లలో రావాలనే ఉద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారని మండిపడ్డారు. ఇప్పుడు ఒవైసీ ట్రంప్‌నకు కూడా సలహాలు ఇస్తున్నారని.. ఆయన సలహాలను ట్రంప్ కూడా పరిగణనలోకి తీసుకుంటాడేమో అని సెటైర్లు వేశారు.

## మునిసిపల్ ఎన్నికల సమీక్ష



**మహబూబ్ నగర్, జనవరి 5(స్రైన్యూస్):**రాబోయే రెండవ సాధారణ మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయెంద్ర బోయి మున్సిపల్ అధికారులతో సమీక్షంచారు.మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాల వారీగా జనవరి 1 న ఓటర్ ముసాయిదా జాబితా ప్రచురించడం జరిగింది. అనంతరం పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా ఓటరు జాబితాలో జనవరి 9 వరకు అభ్యంతరాలు స్వీకరించి,అభ్యంతరాలు పరిష్కరించి 10 న తుది జాబితా ప్రచురించనున్నారు ఓటర్లు,ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు,ఫిర్యాదులపై కలెక్టర్ సమీక్షంచారు.ఈ రోజు వరకు 135 ఫిర్యాదులు,అభ్యంతరాలు అందాయని అధికారులు తెలిపారు వాటన్నింటిని అధికారులు పరిశీలించాలని,తుది జాబితా తప్పులకు ఆస్కారం లేకుండా రూపొందించాలని అన్నారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సహాయ మున్సిపల్ కమిషనర్ రాజన్న, సహాయ సిటీ ప్లానర్ కర్నాకర్ గౌడ్, జోష్నా దేవి, రెవెన్యూ అధికారి ఖాజా, యాదయ్య, మేనేజర్ వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు పరిష్కారం చూపిస్తున్న విద్యార్థులందరూ విన్నర్సే: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్నగర్, జనవరి 5(స్రైన్యూస్):**నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలకు తమ మేధస్సుతో పరిష్కార మార్గాలు చూపుతున్న విద్యార్థులందరూ విజేతలేనని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రశంసించారు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా పాఠశాలలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శన (సాఎఅవఅఎవ ఖీఘఅతీ) ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతి ప్రాజెక్టు ఎంతో అద్భుతంగా ఉందని, వాటిని ః బెస్ట్ ప్రాజెక్టులుఃగా ఆమె అభివర్ణించారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజంలోని అవసరాలను గుర్తించి వినూత్న ఆలోచనలతో మోడల్స్ తయారు చేయడం అభినందనీయమన్నారు.

**వార్తలోని ముఖ్యాంశాలు:**

సామాజిక స్పృహ: రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వయస్సు పైబడిన వారి సమస్యలు, వర్షాకాలంలో మ్యాన్ హోల్స్ వల్ల కలిగే ప్రమాదాల నివారణకు విద్యార్థులు రూపొందించిన రక్షణ వ్యవస్థలు ఎంతో ఆదర్శంగా ఉన్నాయని కలెక్టర్ కొనియాడారు.ప్రభుత్వ శాఖల పరిశీలన: విద్యార్థుల మేధస్సు నుంచి పుట్టిన ఈ అద్భుతమైన ఆలోచనలను వివిధ ప్రభుత్వ విభాగాలు పరిశీలించి, వాటిని క్షత్రస్థాయిలో అమలు చేసే దిశగా చూడాలని ఆమె సూచించారు.?ఉపాధ్యాయుల కృషి:లి విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీస్తున్న సైన్స్ ఉపాధ్యాయుల కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.చివరగా, విద్యార్థులు ఇదే స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగించాలని, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చాటి విజేతలుగా నిలవాలని కలెక్టర్ విజయేంద్రి బోయి ఆకాంక్షంచారు.ముగింపు వేడుకల్లో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ మనక్ మరియు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థుల్లోని సృజనాత్మకతకు నిలువుటద్దంలా నిలిచాయని జిల్లా విద్యాశాఖ అధికారి



ప్రవీణ్ కుమార్ అన్నారు. స్థానిక విజ్ఞాన ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.244 ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు.జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు వినూత్న ఆలోచనలతో అద్భుతమైన ప్రయోగాలను ప్రదర్శించారని, వారి ప్రతిభ అభినందనీయమని కొనియాడారు. సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని, ప్రతి ఏటా ఇవి మరింత ఉత్సాహంగా జరగాలని ఆయన ఆకాంక్షంచారు.2000 మందికి పైగా హాజరు: ఈ ప్రదర్శనను తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి సుమారు 2,000 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు తరలివచ్చారు. ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల మోడల్స్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఏఎంఓ (సామీా) దుంకడు శ్రీనివాస్, సీఎంఓ (జమీా) సుధాకర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఎండీ శంషీర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137